ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
గురువారం 24 ఆగస్టు 2017 | 16

నేడు మంత్రి లోకేష్ రాక



ఐటీ కంపెనీలు ప్రారంభం

ఆ రంగంలో మౌలిక సదుపాయాలపై కలెక్టర్‌తో సమీక్ష

రియల్ ఎస్టేట్ డెవలపర్స్, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం విశాఖ రానున్నారు. ఆయన నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 6.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి 7.15 గంటలకు విశాఖ చేరుకుంటారు. 7.25 గంటలకు ..మిగతా 14లో

జాడ లేని బడా కంపెనీలు!

నగరంలో ఐటీ రంగం అభివృద్ధిపై నీలినీడలు • ప్రభుత్వం ఆ దిశగా యత్నిస్తున్నా కనిపించని ఫలితాలు



ప్రారంభానికి సిద్ధమైన టెక్ హబ్..

ఏళ్లు గడుస్తున్నా కార్యకలాపాలు ప్రారంభించని దేశీయ కంపెనీలు

నేడు మంత్రి లోకేశ్ చేతులమీదుగా టెక్ మహీంద్రా ప్రాంగణంలో టెక్ హబ్ ప్రారంభం

కేటాయించిన సీట్లు 771...కల్పించిన ఉద్యోగాలు 790

ఏడాది చివరిలోగా మరో 700 మందికి ఉపాధి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఐటీ హబ్‌గా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నిస్తున్నా పెద్దగా ఫలితాలు కనిపించడం లేదు. జెయింట్ కంపెనీలు వస్తే...పరిశ్రమ మొత్తం ఇక్కడికే వస్తుందనేది స్థానిక పారిశ్రామికవేత్తల ఆశ. ప్రభుత్వం ఆ దిశగా ఎన్ని యత్నాలు చేసినా పెద్ద కంపెనీలు విశాఖ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక దేశీయ కంపెనీలు ...మిగతా 14వ పేజీలో

రెవెన్యూలో సిట్ గుబులు

14 మంది తహసీల్దార్లతో సహా మరో 8 మందికి నోటీసులు

మరికొందరికి త్వరలో జారీ

-వార్త 6వ పేజీలో..

ప్రగతిపథంలో ఆర్టీసీ పార్శిల్ సర్వీస్



-వార్త 16వ పేజీలో..

స్మార్ట్ లుక్



స్మార్ట్ సిటీ మిషన్‌తో మారనున్న నగర రూపురేఖలు

ఐదేళ్లలో రూ.1600 కోట్లతో 27 ప్రాజెక్టులు

రూ.179.9 కోట్లతో కమాండ్ అండ్ కంట్రోల్ సెంట్రల్ ప్రాజెక్టు



ఈ-గవర్నెన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు, వీధిదీపాల పనితీరు పర్యవేక్షణ

వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి

ఆరు ఉన్నత పాఠశాలల్లో రూ.1.1 కోట్లతో డిజిటల్ క్లాస్ రూమ్‌లు

జీవీఎంసీ భవనాలపై సోలార్ రూఫ్‌టాప్‌లు

పది మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

25 ఉన్నత పాఠశాలల్లో స్మార్ట్ క్యాంపస్‌లు

రూ.25.27 కోట్లతో స్మార్ట్ బస్టాప్‌లు

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

-వార్త 6వ పేజీలో..

'అవినీతి అంతస్థులు'పై ఏసీబీ దృష్టి

అక్రమ నిర్మాణాలను పరిశీలించిన డీఎస్పీ

భవన యజమానులు, కాంట్రాక్టర్లు, సిబ్బంది వాంగ్మూలాలు నమోదు

అధికారుల పాత్రపై విచారణ

ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్టు వెల్లడి

గాజువాకలో కలకలం రేపిన 'ఆంధ్రజ్యోతి' కథనాలు



నిర్మాణాలను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

మహా విశాఖ నగర పాలక సంస్థ ఐదో జోన్ పరిధి గాజువాకలో అక్రమ నిర్మాణాల వెనుక వున్న అధికారుల జాతకాలు వెలికి తీసేందుకు అవినీతి నిరోధక శాఖ రంగంలోకి దిగింది. బుధవారం పలు అక్రమ నిర్మాణాలను ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్ ...మిగతా 10వ పేజీలో

ఐదో జోన్‌పై కన్ను

అన్ని విభాగాల ఉద్యోగుల్లో మొదలైన అలజడి

-వార్త 10వ పేజీలో..



'ఆంధ్రజ్యోతి' కథనాలు



సంస్కరణలతోనే 'రెవెన్యూ'లో మార్పు

అడిషనల్ డైరెక్టర్ జనరల్ చక్రపాణి



మాట్లాడుతున్న చక్రపాణి

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ వ్యవస్థను, చట్టాలను నేటి పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేయాల్సిన అవసరం ఉందని, ఈ మార్పులు సంస్కరణల ద్వారా మాత్రమే సాధ్యమని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ, అడిషనల్ డైరెక్టర్ జనరల్ చక్రపాణి అభిప్రాయపడ్డారు. విశాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం రెవెన్యూ వ్యవస్థ, సంస్కరణలు అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో చక్రపాణి ప్రసంగించారు. సంస్కరణలు తేవాలంటే ఎంతో మేధోమథనం అవసరమన్నారు. సర్వే రికార్డులు ఎంత పక్కాగా ఉంటే రెవెన్యూ అంత పక్కాగా ఉంటుందన్నారు. జేసీ జి.సృజన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణల ద్వారా వచ్చే మార్పు ఎక్కువమంది ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు మాట్లాడుతూ రెవెన్యూ మంత్రిగా ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం ఎన్నో సంస్కరణలు అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా వివిధ రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించారు. వర్క్‌షాప్‌లో జిల్లాకు చెందిన డిప్యూటీ కలెక్టర్లు, సర్వేశాఖ ఏడీ మనిషా త్రిపాఠి, కలెక్టరేట్ కార్యాలయాల సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

రెండురోజులు జిల్లాలో భారీ వర్షాలు

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రెండురోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. అధికారులు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. అన్ని తహసీల్దారు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లతో పాటు చేశామని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేసేలా చర్యలు చేపట్టామన్నారు.

ఫోన్‌చేసి సహాయం పొందండి..

లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 180042 500002 / 9849913705/ 2735606 / 2735665కు ఫోన్‌చేసి సహాయం పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.

యువ

మెలోడీ బాణీలతో..

సినీ సంగీతంలో రాణిస్తున్న ఈశ్వర్ పెరవళి

రెహమాన్ ఇనిస్టిట్యూట్‌లో మెలకువలు..

అనూప్ దగ్గర శిష్యరికం

'జనసేన' పాటకు స్వరాలు ఈయనవే..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

అవకాశాల కోసం వేచి చూడకుండా అవకాశాలను సృష్టించుకునే వారినే విజయాలు వరిస్తుంటాయి. సినీరంగం కూడా ఇందుకు మినహాయింపు కాదు. చిన్న వయసు నుంచి సంగీతంపై మక్కువ పెంచుకున్న ఓ యువకుడు ఆ సంగీతాన్నే భవిష్యత్తుగా మార్చుకున్నాడు. పట్టుదలతో ప్రయత్నిస్తూ సినీ అవకాశాలను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాడు. డిగ్రీ చదువుకునే సమయంలోనే అనూప్ రూబెన్స్ వద్ద సహాయకుడిగా పనిచేసి.. ఆ తర్వాత ఏఆర్ రెహమాన్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన ఆ యువకుడే ఈశ్వర్ పెరవళి. సినీ రంగంలోని అడుగిడడానికి గల కారణాలు, సంగీతంపై ఆసక్తిని రేకెత్తించిన అంశాలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించాడు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..



చిన్నప్పటి నుంచి..

చిన్నప్పటి నుంచి సంగీతమంటే ఇష్టం. నాలుగో తరగతి చదువుతున్నప్పటి నుంచి పాటలు రాయడం అలవాటైంది. అలా రాసిన పాటలకు నేను బాణీలు కట్టేవాడిని. తోటి విద్యార్థులకు పాడి వినిపించేవాడిని. అందరూ అభినంది ంచడంతో సంగీతంపై ఆసక్తి రెట్టింపయింది.

రెహమాన్ ప్రభావంతో..

ప్రస్తుతం నా వయసు 22 ఏళ్లు. చిన్నప్పటి నుంచి ఏఆర్ రెహమాన్ ప్రభావం నాపైన ఎక్కువగా ఉండేది. ఆయన బాణీలను వినూత్నంగా హమ్ చేసేవాడిని. డిగ్రీ ఫస్టియర్‌లో ఉండగా సినీ ప్రయత్నాల కోసం హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు వెళ్లడం ప్రారంభించాను. ఓ సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. సంగీతంలో కొన్ని కోర్సులు కూడా చేశాను.

జనసేన అఫీషియల్ సాంగ్‌కు..

జనసేన అఫీషియల్ సాంగ్‌కు ప్రస్తుతం బాణీలు కడుతున్నాను. 'జనసేన.. ఇది మన సేన..' అంటూ పాట మొదలవుతుంది. సాంగ్ డెమో, ప్రొగ్రామింగ్ వర్క్ కూడా పూర్తయింది.

భరోసా కల్పించాలి..

మనలో ప్రతిభ ఉంటే తల్లిదండ్రులు కూడా మనల్ని నమ్ముతారు. మనం ఎంచుకున్న రంగంలో ప్రోత్సహిస్తారు. మనం విజయం సాధిస్తాం అనే భరోసా కల్పించాలి. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే కచ్చితంగా విజయం సాధిస్తాం.

అనూప్ రూబెన్స్ వద్ద..

నాలుగేళ్ల క్రితం అనూప్ రూబెన్స్ వద్ద కొన్ని రోజులు పనిచేశాను. ఆ తర్వాత చెన్నైలోని ఏఆర్ రెహమాన్ కేఎం ఇనిస్టిట్యూట్‌లో చేరి సంగీతంలో మెలకువలు నేర్చుకున్నాను. మ్యూజిక్ టెక్నిక్స్, టెక్నాలజీ నేర్చుకున్నాను. ఆడియో ఇంజనీరింగ్‌కు సంబంధించి ముఖ్యమైన విషయాలు తెలుసుకున్నాను.

'రాణి గారి బంగ్లా'కు..

రెహమాన్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నాక హైదరాబాద్ వచ్చి అవకాశాల కోసం ప్రయత్నించాను. తొలిసారి 'రాణి గారి బంగ్లా'కు పనిచేసే అవకాశం వచ్చింది. ఈ సినిమాలో ఐదు పాటలకు వినూత్నంగా బాణీలు సమకూర్చాను. సంగీతం పరంగా ఆ సినిమా మంచి పేరు తీసుకువచ్చింది. ఈ సినిమాలో ఐదు పాటలను కూడా నేనే రాశాను.

కొత్త ప్రాజెక్టులు..

'రాణి గారి బంగ్లా' తరువాత మంచి అవకాశాలు వచ్చాయి. తెలుగులో 'ట్రాప్'తోపాటు కన్నడం, తమిళంలో కొన్ని సినిమాలు చేశాను. ప్రస్తుతం 'ఆటో జానీ' సినిమాకు స్వరాలు సమకూరుస్తున్నాను. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేసేందుకు ఓ ఆల్బమ్ రూపొందిస్తున్నాను.



గాయకుడు విజయ్‌ప్రకాశ్‌తో ఈశ్వర్

ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా..

ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా స్వరాలు సమకూరుస్తున్నాను. దర్శకుడినే మొదటి శ్రోతగా భావించి అతని అభిరుచికి అనుగుణంగా సంగీతం అందిస్తున్నాను. మెలోడీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాను. ఫోక్ సాంగ్స్ ద్వారా మాస్ ప్రేక్షకులకు దగ్గరవ్వచ్చు. ప్రస్తుతం నా దగ్గర ఎటువంటి బృందం లేదు. నిర్మాత బడ్జెట్ ప్రకారం టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నాను.

కౌమార దశ చాలా కీలకం

సీనియర్ జర్నలిస్టు షీలా బర్సే

పిల్లల్ని స్వతంత్రంగా ఎదగనివ్వాలి

మీడియా ప్రతినిధులు కళ్లతో చూసిందే రాయాలి



కౌమార దశలో ఆరోగ్యంపై పుస్తకాన్ని విడుదల చేస్తున్న షీలా బర్సే. పక్కన పుస్తక రచయిత ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి, యునిసెఫ్ ప్రతినిధి ప్రొసూన్ సేన్

విశాఖఫట్నం, (ఆంధ్రజ్యోతి): మానవ జీవితంలో కౌమార దశ (9 నుంచి 19 ఏళ్లు) చాలా కీలకమైనదని, ఆ దశలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా సహృదయంతో అర్థం చేసుకొని వెలుగులోకి తేవాలని సీనియర్ జర్నలిస్టు షీలా బర్సే సూచించారు. కౌమార దశలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై మీడియాలో వస్తున్న కథనాలు, పాలకులు దృష్టి సారించాల్సిన అంశాలపై యునిసెఫ్‌తో కలిసి ఏయూ జర్నలిజం విభాగం చేపట్టిన రీసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన షీలా బర్సే మాట్లాడుతూ, పిల్లలను వారికి నచ్చినట్టు స్వతంత్రంగా ఎదగనివ్వాలని, ఆంక్షలు పెట్టకూడదని, బందీలను చేయకూడదని, పెద్దల అభిప్రాయాలు వారిపై రుద్దకూడదని సూచించారు. పిల్లలు వారికి నచ్చినట్టు తల దువ్వుకునే స్వేచ్ఛ కూడా చాలామంది తల్లిదండ్రులు ఇవ్వడం లేదని, ఇది చాలా దారుణమని ఆరోపించారు. విద్యాలయంలో ఉపాధ్యాయులు కొడితే...అది తప్పు అని ప్రశ్నించగలిగే పిల్లలే స్వేచ్ఛగా ఎదుగుతున్నట్టు అర్థం చేసుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులు బాధితులతో మాట్లాడి, కళ్లతో చూసినదే పత్రికల్లో రాయాలని, అప్పుడే వాస్తవాలు ప్రపంచానికి తెలుస్తాయన్నారు. కౌమార దశలో పిల్లలపై అనేక ప్రభావాలు వుంటున్నాయని, వాటి వెనుక నేపథ్యాలు కూడా వెలుగులోకి తేవాలన్నారు. లైంగిక దాడులు, బానిసత్వం, చిన్నతనంలోనే వివాహాలు, నేరాలకు అలవాటు చేయడం, మత్తుమందులకు బానిసలుగా మార్చడం, వ్యభిచారంలోకి దింపడం వంటి అంశాలపై లోతైన పరిశోధనాత్మక, మానవీయ కథనాలు ప్రచురిస్తే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కౌమారం చాలా కీలకమైన దశ అని, దాన్ని పిల్లలు ఆస్వాదించే విధంగా సమాజం దోహదపడాలన్నారు. నిర్భయ అని పిలవవద్దని, తన బిడ్డ పేరు జ్యోతి సింగ్ అని ఆమె తల్లి గొంతెత్తి చెబుతున్నా...మీడియా, పాలకులు నిర్భయగానే వ్యవహరించడం తగదని షీలా బర్సే అభిప్రాయపడ్డారు.

తొమ్మిది నెలలు అధ్యయనం

ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి

కౌమార దశ పిల్లలపై ఇంగ్లీష్, తెలుగు పత్రికల్లో వస్తున్న వార్తలను అంశాల వారీగా విభజించి, వాటిపై అధ్యయనం చేస్తున్నామని ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్, ప్రాజెక్ట్ భాగస్వామి ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి వివరించారు. మూడు నెలలకు ఒక నివేదిక చొప్పున తొమ్మిది నెలల్లో పూర్తి వివరాలు సేకరించనున్నామని పేర్కొన్నారు. కౌమార దశపై మీడియా ప్రతినిధులు రాయాల్సిన అంశాలపై గురు, శుక్రవారాల్లో రెండు రోజులు అవగాహన సదస్సు కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వారికి ఉపయోగపడే విధంగా 'కౌమార దశలో ఆరోగ్యం, పౌష్టికాహారం...మీడియాకు సూచనలు" అనే పేరుతో పుస్తకం కూడా రూపొందించామన్నారు.

విశాఖపట్నంలో పైలట్ ప్రాజెక్టు

ప్రొసూన్ సేన్, యునిసెఫ్ ప్రతినిధి

కౌమార దశ, సమస్యలపై యునిసెఫ్ భారతదేశం, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో అధ్యయనం చేస్తోందని యునిసెఫ్ ప్రతినిధి ప్రొసూన్ సేన్ వివరించారు. భారతదేశంలో నాలుగు రాష్ట్రాల్లో, రాష్ట్రానికి ఒక జిల్లాకు చొప్పున పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అందులో ఏపీలో విశాఖపట్నం తీసుకున్నామని పేర్కొన్నారు. 2015 నుంచి 2019 వరకు ఈ ప్రాజెక్టు వుంటుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, ఆత్మహత్యలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. భారతదేశంలో సైబర్ క్రైమ్ బాగా పెరుగుతోందని, అందులో పిల్లలు ఎక్కువగా వుంటున్నారని, అయితే చట్టాలు మాత్రం చాలా బలహీనంగా వున్నాయన్నారు.

ఆంధ్రకేసరికి ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ మూర్తి



నివాళులర్పిస్తున్న సీఎండీ నాయక్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు విశేషమైనవని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టంగుటూరి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం గర్వించదగ్గ వ్యక్తి ప్రకాశం పంతులు అని అన్నారు. అనంతరం కలెక్టర్, జేసీ సృజన టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌వో సత్తిబాబు, ఏవో సూర్యప్రకాశరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులుకు ఎమ్మెల్సీ నివాళులు

సాగర్‌నగర్: బీచ్‌రోడ్డులోని టంగుటూరి ప్రకాశం విగ్రహానికి ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి టంగుటూరి చేసిన కృషిని తెలుగు వారెవరూ మరిచిపోలేరని డాక్టర్ మూర్తి పేర్కొన్నారు.

ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో..

సీతమ్మధార: టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నాయక్ అన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో టంగుటూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ టంగుటూరి స్వాతంత్ర్య సమరంలో సైమన్ కమిషన్‌ను ఎదిరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి.శేషుకుమార్, టీవీఎస్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్‌ప్రసాద్, సీజీఎంలు కెఎస్ఎన్ మూర్తి, ఆర్.శ్రీనివాసరావు, ఒ.సింహాద్రి, వి.విజయలలిత, జి.శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

అక్కయ్యపాలెం: జిల్లాకు సంబంధించి సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారుల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయులు ఈ ఉద్యోగాల కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను చూసి, దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని అదనపు సమాచారం పొదవచ్చన్నారు.

కస్టమర్లకు న్యాయం చేయడమే లక్ష్యం

చరణ్‌గ్రూప్ అధినేత పరంధామనాయుడు

జగదాంబ సెంటర్: కస్టమర్లకు న్యాయం చేస్తూ ముందుకువెళ్లడమే తమ లక్ష్యమని చరణ్ గ్రూప్ అధినేత పరంధామనాయుడు(బాబు) అన్నారు. పరంధామనాయుడు జన్మదిన వేడుకలు నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ నూతన వెంచర్ సాయి బృందావనం (కొత్తవలస) బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరంధామనాయుడు మాట్లాడుతూ తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానన్నారు. న్యాయబద్ధంగా వెంచర్లు వేస్తూ నిజాయితీగా వ్యాపారం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఏడు వెంచర్లు వేశామని, త్వరలో మరో ఐదు వెంచర్లు వేస్తామని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.



బ్రోచర్ విడుదల చేస్తున్న పరంధామనాయుడు తదితరులు

పరంధామ నాయుడును సంస్థ సిబ్బంది సత్కరించారు. లేజర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పరంధామనాయుడు సతీమణి వసుమతి, కుమార్తె మేఘనాచౌదరి, కేవీ ఇండస్ట్రీస్ అధినేత కె.వి.మోహనరావు, ల్యాండ్‌లార్డ్ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా వున్న గెస్టు ఫ్యాకల్టీల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి ఎంఎస్‌వీ పాత్రుడు తెలిపారు. అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తులు మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో తమ కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు. జనరల్, వోకేషనల్ కోర్సులలో ఇప్పటికే పనిచేస్తున్న రిటైర్డు అధ్యాపకులతోపాటు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే పనిచేస్తున్నవారిని అనుభవం మేరకు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేస్తామన్నారు. ఏజెన్సీలో ఖాళీలను అక్కడ గిరిజన అభ్యర్థులతో భర్తీ చేస్తామన్నారు. నిబంధనల మేరకు గెస్టు లెక్చరర్లకు ప్రతి పీరియడ్‌కు రూ. 150 గౌరవ వేతనం ఇవస్తామన్నారు. నెలకు 68 పీరియడ్లు బోధింవవచ్చునన్నారు. వీరికి నెలకు రూ.పదివేల వేతనం మాత్రమే మంజూరు చేస్తామన్నారు. ఈ ఏడాది నుంచి కళాశాలల్లో నిధులుంటే వాటి నుంచి ఇవ్వవచ్చుననే వెసులబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశించిందని పాత్రుడు తెలిపారు.

వీధి దీపాలు వెలగడం లేదు



సింహపురికాలనీ దరి ఎస్‌వీఎల్ఎన్ కాలనీలో ఐదు వీధి లైట్లు వెలగడంలేదు. 20బి1, 20బి2, 20బి3, 20బి4, 22బి4 నంబర్లు కలిగిన విద్యుత్తు స్తంభాలకు ఉన్న లైట్లు రెండు నెలలుగా వెలగడంలేదు. జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణ విభాగం అధికారులకు నెల రోజుల కిందట రెండు సార్లు ఫిర్యాదు చేశాం. సిబ్బంది వచ్చి పోల్ నంబర్లు రాసుకొని వెళ్లారు తప్ప ఇప్పటి వరకు వాటికి మరమ్మతులు చేయలేదు. ఒకే వీధిలో వరుసగా ఐదు లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యే సరికి వీధిమొత్తం చీకటి మయంగా తయారవుతోంది. చీకటిలో పాములు, తేళ్ల ఇతర విషకీటకాలు రోడ్డు మీదకు వచ్చేస్తున్నాయి. దీంతో రోడ్డు మీద నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధిదీపాల నిర్వహణ విభాగం అధికారులు దీనిపై చర్యలు తీసుకొని లైట్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.

-గీతాలక్ష్మి, ఎస్‌వీఎల్ఎన్ కాలనీ

లంగరుఖానా సత్రం స్థలాల్లో మొక్కల పెంపకం

భీమునిపట్నం: భీమిలిలోని లంగరుఖానాకు చెందిన ఎండోమెంట్ స్థలాల్లో దేవతా వృక్షాలను నాటుతున్నట్లు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖరబాబు తెలిపారు. బుధవారం భీమిలి కుమ్మరిపాలెం రహదారిలో లంగరుఖానాసత్రానికి చెందిన సర్వే నంబరు 81/1లో వున్న 8.53 సెంట్ల స్థలంలో ఉసిరి, వేప, కదంబం,రావి, మర్రి, మారేడు, నేరేడు, పనస...తదితర 250 దేవతావృక్షాలను ఆయన సిబ్బందితో నాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి విలువలు పెరగడంతో సత్రానికి చెందిన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా వుండేందుకు తాము ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ విధంగా దేవతా వృక్షాలను చెందిన మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు, గుమస్తా కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు వితరణ



సింహాచలం : జీవీఎంసీ 72వ వార్డు పరిధిలోని విజినిగిరిపాలెం, అడివివరం తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 20మంది పేద వృద్ధులకు మదరిండియా చారిటబుల్ ట్రస్ట్, వార్డు కో-ఆర్డినేటర్ విజినగిరి బాల భానుమూర్తి బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు.అతని తండ్రి అప్పారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.

మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన

భీమునిపట్నం: మట్టి గణపతి ప్రతిమలతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గ్లోరీ దయాకుమారి ప్రారంభించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనంతో వాటిలో వినియోగించే రసాయనాల వల్ల పర్యావరణ పరిరక్షణకు హాని కలుగుతుందన్నారు. అనంతరం చిన్నబజారు ఎన్టీఆర్ జంక్షన్‌లో విద్యార్థులు నినాదాలు చేస్తూ మానవహారంగా ఏర్పడ్డారు. జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి.హరిప్రసాదరావు, ఏకో ఫ్రెండ్లీ క్లబ్ కో-ఆర్డినేటర్ ఎస్.శామ్యూల్ రాజ్, లెక్చరర్లు బి.రామారావు, నాగలక్ష్మమ్మ, కుసుమబచ్చన్ పాల్గొన్నారు.



చిన్నబజారు ఎన్టీఆర్ జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడిన డిగ్రీ విద్యార్థులు

నేడు ఎకో ఫ్రెండ్లీ వినాయక వర్క్‌షాప్

భీమునిపట్నం: మట్టి వినాయక ప్రతిమల తయారీపై ఎకో ఫ్రెండ్లీ వినాయక వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. గురువారం ఉదయం పదిన్నర గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో చిప్పాడ దివీస్ ల్యాబోరేటరీ సహకారంతో మట్టి గణపతి ప్రతిమల తయారీ, పంపిణీపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఈ ప్రతిమలనే వినాయక పూజల్లో వినియోగించాలని ఆయన కోరారు. ఈ వర్క్‌షాపులో వివిధ పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటాయని చెప్పారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి: డీసీపీ

భీమునిపట్నం: వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని నగర శాంతి, భద్రతల డీసీపీ ఫకీరప్ప అన్నారు. ఇక్కడి పోలీసుస్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాల నిర్వహణకు నియమ, నిబంధనలు నిర్వాహకులు పాటించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతి, భద్రతలకు విఘాతం కలిగినట్లు ప్రవర్తించిన వారిపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా డీసీపీతో మట్టి వినాయక ప్రతిమను ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో భీమిలి పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమను వినియోగించాలని చూపుతున్న డీసీపీ ఫకీరప్ప

మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

భీమునిపట్నం: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ వచ్చే నెల ఒకటో తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్ పోస్టర్‌ను భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి బుధవారం ఆవిష్కరించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో పెన్షన్ సాధించడానికి నిర్వహించనున్న ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులందరూ తరలిరావాలని పోరాట సమితి నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.హరిప్రసాదరావు, ఎంఈవో కె.ఎ.బాలామణి, టీడీపీ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యరబాల

మద్యం దుకాణం సీజ్

కొమ్మాది: పీఎంపాలెం ఆఖరి బస్టాప్ వద్ద ఉన్న మద్యం దుకాణాన్ని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. వేరే షాపునకు వచ్చిన సరకును ఈ దుకాణంలో విక్రయిస్తున్నట్టు సమాచారం అందుకున్న అధికారులు ఇక్కడకు చేరుకున్నారు. అనధికారంగా విక్ర యిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని షాపును సీజ్ చేసినట్టు ఎక్సైజ్ సీఐ సూర్యకుమారి తెలిపారు.

జాబితాలో ఓటర్ల గల్లంతుపై విచారణ

సాగర్‌నగర్: ఆరోవార్డు ఓటర్ల జాబితాలో ఓటర్ల గల్లంతుపై జీవీఎంసీ రెవెన్యూ అధికారి సురేష్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారు.ఈ వార్డులో సాగర్‌నగర్, ఎండాడ, గుడ్లవానిపాలెం, రుషికొండ తదితర ప్రాంతాలలోని ఓటర్ల జాబితాలో భారీగా ఓటర్లు గల్లంతైనట్లు టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ, బి.దొరబాబు తదితరులు మంత్రి గంటాశ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. ఈమేరకు రెవెన్యూ అధికారి సురేష్‌కుమార్ వార్డులో పర్యటించి విచారణ చేపట్టారు.

బీచ్‌లో ఇద్దరిని కాపాడిన మెరైన్ పోలీసులు

సాగర్‌నగర్: రుషికొండ బీచ్‌లో సముద్రస్నానాలకు దిగి ప్రమాదానికి గురైన ఇద్దరిని రక్షించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మెరైన్ పోలీసులు, కమ్యూనిటీ గార్డులు వారిద్దరిని రక్షించారు. వివరాలిలా వున్నాయి... కైలాసపురం, మురళీనగర్ ప్రాంతాలకు 15 మంది భీమిలిలో ఓశుభకార్యానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు రుషికొండ బీచ్‌కు విచ్చేశారు. వీరిలో ఆరుగురు సముద్రస్నానాలకు దిగగా, గణేష్, ముకుంద్ ప్రమాదానికి గురయ్యారు. సమీపంలో వున్న మెరైన్ ఎస్ఐ రఘువీర్ సారథ్యంలో కమ్యూనిటీ గార్డులు ఎల్లాజీ, రాజు వారిని రక్షించారు.

తడి,పొడి చెత్తలపై విద్యార్థులకు అవగాహన

భీమునిపట్నం: విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే పరిశుభ్రత, తడి, పొడి చెత్తలను వేరుచేయడంపై అవగాహన పెంపొందించాలని జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు సూచించారు. ఆయన బుధవారం స్థానిక జీవీఎంసీ పండిట్ నెహ్రూ స్కూల్‌లో తడి, పొడి చెత్తలను వేరుచేసి వీధుల్లోకి వచ్చే పారిశుధ్య వాహనాలకు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లోని తడి, పొడి చెత్తలను వేరుచేసి ఎప్పటికప్పుడు మునిసిపాలిటీ వాహనానికి అందించాలన్నారు. దీనిపై తల్లితండ్రులకు, పెద్దలకు వివరించాలని కోరారు. ఇంట్లో పరిశుభ్రతంగా వుంటే అంటురోగాలు దూరమవుతాయని, ఆరోగ్యంగా వుండొచ్చనని చెప్పారు. అనంతరం 16, 17, 18 వార్డుల్లో ఇంటింటికి చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ ఆయన పరిశీలించారు. ఆయన వెంట జోనల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవికుమార్, హెచ్.ఎం ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జడ్సీ సన్యాసినాయుడు

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: జయ జానకీ నాయక

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

పద్మనాభం: మండలంలోని అయినాడ పంచాయతీ పరిధిలోని యాతపేటలో సాయి దివ్యాదిత్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను, పూజ సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యువీవీ ప్రసాద్, ఉపాధ్యాయిని శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు మిధిలాపురి వుడాకాలనీ సమీపంలోని రెవెన్యూ కాలనీలో బుధవారం ప్రకృతి-సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన మట్టిగణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.

మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి

సాగర్‌నగర్: మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుంటూ మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకుందామని స్వాతి కృష్టారెడ్డి పిలుపునిచ్చారు. స్వాతిప్రమోటర్స్ సంస్థ బుధవారం రుషికొండలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో ఉచితంగా పంపిణీ చేసిన మట్టి వినాయక ప్రతిమల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయన రంగులతో తయారైన వినాయకులను పూజించి నిమజ్జనం చేయడం వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థులలో చైతన్యం తెచ్చే ప్రయత్నం స్వాతిప్రమోటర్స్ కొన్నేళ్లుగా చేపడుతోందన్నారు. కార్యక్రమంలో స్వాతిప్రమోటర్స్ మేనే జింగ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సేవలో ప్రముఖులు

సింహాచలం : ప్రముఖ కాలమిస్ట్, భారతీయ స్టేట్ బ్యాంక్ విశాఖ సబ్‌అర్బన్ రీజియన్ మేనేజర్ గరికపాటి వెంకట్ బుధవారం ఉదయం ఎస్‌బీఐ సింహాచల శాఖ మేనేజర్ పీఎస్ఎన్ మూర్తితో కలిసి వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి ప్రసాదం అందించారు.

వినాయక ఉత్సవాలకు పందిరి రాట

ఆనందపురం: లొడగలవానిపాలెం గ్రామంలో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సర్పంచ్ లొడగల రమణ బుధవారం పందిరి రాట వేశారు.

అంధ బాలికల పాఠశాల సందర్శన

సాగర్‌నగర్: అంధబాలికల పాఠశాలను కమిషనర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ అధికారి చక్రవర్తి ఐఏఎస్‌ను బుధవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తరగతి గదులను, వంట గదులను ఆయన పరిశీలించారు. పాఠశాలకు దివీస్ అందిస్తున్న సేవలు గురించి ప్రిన్సిపాల్ ఎం.మహేశ్వరరెడ్డి కమిషనర్‌కు వివరించారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

సాగర్‌నగర్: రుషికొండ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులను బుధవారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు పి.జగన్మోహన్‌రావు, ఎన్.లలిత్‌కుమార్, ఆర్.విజయదుర్గలను సన్మానించారు.

సింహగిరిపై కుప్పకూలిన చలువ పందిళ్లు

సింహాచలం : సింహాద్రి అప్పన్న భక్తులకు నీడ కల్పించే చలువ పందిళ్లు మంగళవారం రాత్రి నేలకొరిగాయి. మంగళవారం రాత్రి వీసిన ఈదురు గాలులకు పందిళ్లు నేలకూలాయి.

టంగుటూరికి ఘన నివాళి

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని అయ్యప్పనగర్‌లో బుధవారం ఆంధ్రకేసరి గంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

డాక్టర్ తెన్నేటి విశ్వనాథం స్మారక సమితి మధురవాడ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ 5వ వార్డు అధ్యక్షుడు బండారు అనిల్‌కుమార్, పౌరసంక్షేమ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

నాలుగో వార్డులో కమిషనర్ విస్తృత పర్యటన

కొమ్మాది : జీవీఎంసీ నాలుగో వార్డులో కమిషనర్ హరినారాయణన్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులు అందడంతో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. సాయిప్రియా గార్డెన్స్‌లో రహదారి అధ్వానంగా ఉందని, మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణానికి జాతర స్థలం అడ్డంకిగా ఉందని, జాతర అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నట్టు చెప్పారు. అనంతరం షిప్‌యార్డు కాలనీ, ఆర్‌హెచ్ కాలనీలను సందర్శించి పలు సూచనలు చేశారు. లేఅవుట్ ఏర్పాటు చేసి ఇరవై ఏళ్లు అయినా రహదారులు అధ్వానంగా ఉండటంపై జోనల్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీలు నిర్మించి అక్కడ నుంచి మట్టిని తరలించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బక్కన్నపాలెం నుంచి వంద అడుగుల రోడ్డును నిర్మించి జాతీయరహదారికి కలపకపోవడంపై అందిన ఫిర్యాదుపై సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బక్కన్నపాలెం రహదారి అధ్వానంగా ఉండడంతో వెంటనే బీటీ రోడ్డు నిర్మించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జీవీఎంసీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఏసీపీ మధుసూదనరావుకు సూచించారు.ఆయన వెంట ఎస్ఈ వేణుగోపాల్, జడ్సీ సత్యవేణి, డీఈ వర్మ, జోనల్ అధికారులు పాల్గొన్నారు.



నాలుగో వార్డులో సూచనలు ఇస్తున్న కమిషనర్



చెరువు అభివృద్ధి పనులపై సూచనలు ఇస్తున్న దృశ్యం

చెరువు అభివృద్ధి పనులపై సూచనలు

ఎండాడ: జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఎండాడ చెరువు అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. జోన్ కమిషనర్ సత్యవేణితో కలిసి ఆయన చెరువు అభివృద్ధి పనులపై అధికారులను ఆరా తీశారు. పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. జీవీఎంసీ పరిధిలో అత్యంత విలువైన సంపదగా వున్న ఎండాడ చెరువును మరింత ఆధునికీకరించాలని ఆదేశించారు. స్థానికులు జీవీఎంసీ కమిషనర్‌కు ఎండాడలో వున్న పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ముఖ్యంగా ఎండాడ ఉన్నత పాఠశాల ప్రాంతంలో వర్షం నీరు నిలిచిపోతోందని, దీని వల్ల విద్యార్థులు పాఠశాలలోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. టెండర్లు పిలిచి సమస్య పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఆయన వెంట వర్క్స్ ఏఈ భరణికుమార్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'విద్యార్థి దశే కీలకం'

మధురవాడ : వ్యక్తి భవిష్యత్తును నిర్దేశించే విద్యార్థి దశే కీలకమని నగర పోలీస్ జాయింట్ కమిషనర్ నాగేంద్రకుమార్ అన్నారు.చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం నిర్వహించిన క్రీడాదుస్తులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి, చెడు రెండూ ఉంటాయన్నారు. విద్యార్థులు చెడు వైపు చూడకుండా మంచినే తీసుకొని నలుగురికీ ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం సముద్ర సాఫ్ట్‌వేర్ సీఈవో పీటర్ 150 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులు అందించగా, వాటిని అతిథులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టీఎస్ఆర్ ప్రసాద్‌తో పాటు పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాబాబు, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాలకు మౌలిక వసతులు'

పద్మనాభం: పాండ్రంగి మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలను తమ సంస్థ దత్తత తీసుకొని అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కాళిదాస్ ప్రమాణిత్ చెప్పారు. మండలంలోని పాండ్రంగిలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించిన అనంతరం ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో చర్చించారు. ఈపాఠశాలకు పూర్తి స్థాయిలో పెయింటింగ్ వేయించడంతో పాటు, కుర్చీలు, విద్యార్థులకు బల్లలు సమకూర్చుతామన్నారు. సురక్షిత తాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈగ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రానికి అవసరమైన కుర్చీలు, బల్లలు కూడా సమకూరుస్తామన్నారు. సమావేశంలో మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి.అప్పలనర్సింహరాజు, సంస్థ ఉపాధ్యక్షుడు జీవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆర్.ఎస్.వజ్రకుమార్‌రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీవీవీ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్షీణించిన అనంతధార నీటి ఉధృతి



సింహాచలం : అప్పన్నస్వామికి నిత్యం బాలభోగం, రాజభోగం, రాత్రి నివేదనలలో సమర్పించే నైవేద్యాలకు ఉపయోగించే అనంతధార నీటి ఉధృతి బాగా క్షీణించింది. సహజసిద్ధంగా కొండల నడుమ నుంచి నేరుగా పోటులోకి నిర్విరామంగా ప్రవహించే అనంతధార నీటితోనే వంటలను తయారు చేయడం అనాదిగా ఆచరిస్తున్నారు. అయితే ఏ కారణం చేతనో సన్నటి ధార వస్తుండడం వంటశాల సిబ్బందిని తీవ్ర కలవరానికి గురిచేస్తోంది.నూతన పాకశాల నిర్మాణం అనంతరం అనంతధార ప్రవాహం గతం కంటే ద్విగణీకృతం అవుతుందని ఈఈ వెంకటేశ్వరరాజు, దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ ప్రకటించినప్పటికీ వాస్తవంలో ధార ప్రవాహం పెరగకపోగా తగ్గడం గమనార్హం.

మధ్యాహ్న భోజనం తయారీకి గ్యాస్ కనెక్షన్లు

కనెక్షన్లు లేని స్కూళ్లకు అందించేందుకు ఏర్పాట్లు

భీమునిపట్నం(రూరల్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే నిర్వాహకులకు గ్యాస్, పొయ్యి కనెక్షన్లు అందించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటి వరకు వాటిని అందించని పాఠశాలల ఉపాధ్యాయుల నుంచి వివరాలు తీసుకున్నారు. హెచ్‌పీ, భారత్, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల నుంచి అందుబాటులో ఉన్న పాఠశాలలకు కనెక్షన్లు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కనెక్షన్ కోసం ప్రధానోపాధ్యాయుల ఆధార్ నంబరు, ఫోను నంబరు, విద్యాకమిటీ బ్యాంకు పాస్ పుస్తకం నంబరు, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన డైస్ నంబరుతో దరఖాస్తును నింపి మండల విద్యాశాఖాధికారులకు అందించాలి. వీరి సిఫారసు మేరకు గ్యాస్ కనెక్షన్ ఇస్తారు. ఇప్పటి వరకు వంట చెరకుతో భోజనం వండుతున్న నిర్వాహకులకు అవస్థలు తప్పనున్నాయి. చాలా పాఠశాలల్లో ఆరు బయట కర్రలతో వంటలు చేస్తున్నారు. అందువల్ల దుమ్ము, ధూళి వంటల్లో పడుతున్నాయి.



నగరపాలెంలో ఆరుబయట కర్రలతో వంటచేస్తున్న భోజన పథకం నిర్వాహకులు

ఇప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్యాస్‌పై పిల్లలకు వంట గదిలో వంట చేయడానికి అవకాశం కలుగుతుందని అంటున్నారు. ఈ గ్యాస్ కనెక్షన్లు పాఠశాల విద్యాకమిటీ పేరుతో ఇస్తున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం అందించే విద్యాగ్రాంట్ నుంచి గ్యాస్ కోసం ధరావత్తుగా రూ.1,600, సురక్షిత పైపు కోసం రూ.150, గ్యాస్ పాసుపుస్తకం కోసం రూ.50 కలిపి మొత్తం రూ.2,387 చెల్లించవలసి ఉంటుంది. నెలకు ఎన్ని సిలిండర్ల అవసరం ఉంటుందో ఉపాధ్యాయులు ముందుగా తెలియజేయాల్సి ఉంటుంది. దసరా సెలవుల అనంతరం అక్టోబర్ నుంచి ఈ పథకం అమలు జరుపుతామని అధికారులు చెప్పారు. భీమిలి మండలంలో 28, పద్మనాభం మండలంలో 53, ఆనందపురం మండలంలో 72 గ్యాస్ కనెక్షన్ల అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానం

రైతు సమస్యలపైనే ప్రధానంగా చర్చ

అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతామన్న జేసీ సృజన



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మూర్తి



జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ, జేసీ సృజన

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం చైర్‌పర్సన్ లాలం భవానీ అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనే చర్చ జరిగింది. ఆగస్టు చివరినాటికి కూడా 20 శాతం విస్తీర్ణంలో కూడా వరినాట్లు పూర్తికాలేదని, ఇంత దయనీయ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని తొలుత అనకాపల్లి ఎమ్మెల్యే డిమాండ్ చేయగా, మిగిలిన సభ్యులంతా గొంతు కలిపారు. దీంతో జడ్పీ చైర్‌పర్సన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, పార్టీలకు అతీతంగా సభ్యులంతా చేతులెత్తి ఆమోదం తెలిపారు.

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, వైద్య ఆరోగ్య, భూగర్భ జలవనరులు, గృహ నిర్మాణ శాఖలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ పంటల సాగు ముందుకు సాగడంలేదన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కలుగజేసుకుని, వర్షాలు పడడం లేదని చెప్పేకంటే కరువు జిల్లాగా ప్రకటించేలా సమావేశంలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సభ్యులంతా అంగీకరిస్తే చేతులెత్తాలని చెప్పారు. దీంతో సభ్యులంతా చేతులు పైకెత్తి మద్దతు ప్రకటించడంతో చైర్‌పర్సన్ లాలం భవానీ తీర్మానాన్ని తయారు చేయాలని జడ్పీ సీఈవో జయప్రకాశనారాయణ్‌ను ఆదేశించారు. జి.మాడుగుల జడ్పీటీసీ సభ్యుడు ఎస్.ఆదినారాయణ మాట్లాడుతూ తమ మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు నాసిరకం రాజ్‌మా విత్తనాలను అందజేశారని అన్నారు.

జలసిరి బోర్లు ఏవి?

జిల్లా నీటియాజమాన్య సంస్థ(డ్వామా) ప్రగతిని ఏపీడీ ఆనందరావు వివరిస్తుండగా పలువురు సభ్యులు అడ్డు తగిలారు. ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోర్లు వేయించుకున్న వారికి విద్యుత్ కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ఏపీడీ ఆనందరావు సమాధానం ఇస్తూ, నాబార్డు నిధులు రాగానే కొత్త బోర్లు మంజూరు చేస్తామని చెప్పారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి, ఉపాధి కూలీలకు చెల్లింపులు నిలిపేశారని, కారణం ఏమిటని ప్రశ్నించారు. ఏపీడీ మాట్లాడుతూ కేంద్రం నుంచి రూ.29 కోట్లు రావాల్సి వుందని, అందువల్ల చెల్లింపుల్లో జాప్యం జరిగిందని, వారం రోజుల్లో పంపిణీ చేసే అవకాశం వుందని తెలిపారు.

ముందుకు సాగని గృహనిర్మాణాలు

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల పేరుతో లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్న అధికారులు, గత ప్రభుత్వ హయాంలో తెల్లరేషన్ కార్డువున్న ప్రతిఒక్కరికీ ఇల్లు మంజూరు చేసి, ఇళ్లు కట్టకుండానే నిధులు కాజేశారని భీమిలి జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు ఆరోపించారు.

మంత్రులు, ఎంపీలు డుమ్మా

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప హాజరుకాలేదు. జిల్లాకు చెందిన మంత్రులు గంటా శ్రీనివాసరావు, సీహెచ్ అయ్యన్నపాత్రుడు, విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా రాలేదు. ఎమ్మెల్యేల్లో పీలా గోవింద సత్యనారాయణ, కిడారి సర్వేశ్వరరావు, ఎమ్మెల్సీలు ఎంవీవీఎస్ మూర్తి, పప్పల చలపతిరావు మాత్రమే హాజరయ్యారు.

అందరి సహకారంతో మరింత ముందుకు

లాలం భవాని, జడ్పీ చైర్‌పర్సన్



జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. రెండు విడతల్లో ఉపాధి హామీ పనుల్లో రాష్ట్రంలోనే అగ్రపథంలో నిలిపాం. అందరి సహకారంతో దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీలకు, పాఠశాలలకు నూతన భవనాల నిర్మించాం. జిల్లాను మరిన్ని రంగాల్లో అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తాం.

సుపరిపాలన కోసం పనిచేయాలి



ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా కృషిచేసి సుపరిపాలన అందించేందుకు అందరూ కలిసి పని చేయాలి. టంగుటూరి ప్రకాశం వంటి మహనీయులను స్ఫూర్తిగా అభివృద్ధికి పాటుపడాలి. ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రతినిధులంతా ఐక్యంగా కృషి చేయాలి. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

జి.సృజన, జేసీ

వ్యవసాయానికి ఇదేనా ప్రాధాన్యం?



జిల్లాలో 90 శాతం మంది వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారు. సాగుపై ఆధారపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం దురదృష్టకరం. రైతులకు ఎన్ని ట్రాక్టర్లు అందజేశారు? విత్తనాలు ఎందరికి ఇచ్చారు? అనే విషయాలు ప్రజాప్రతినిధులకు కూడా తెలియడం లేదు. కౌలురైతులు రుణాలు అందక యాతన పడుతున్నారు. ఫసల్ బీమా పథకం కింద ప్రతి రైతుకు బీమా చేయించాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉంది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను మండలస్థాయి ప్రజా ప్రతినిధులకు అందజేయాలి.

ఎంవీవీఎస్ మూర్తి, ఎమ్మెల్సీ

రెవెన్యూలో సిట్ గుబులు

14 మంది తహసీల్దార్లతో సహా మరో 8 మందికి నోటీసులు

మరికొందరికి త్వరలో జారీ

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): సిట్ విచారణతో రెవెన్యూ ఉద్యోగుల్లో వణుకు మొదలైంది. సిట్ సూచనల మేరకు ఇప్పటికే 22 మంది సిబ్బందికి నోటీసులు ఇచ్చిన కలెక్టర్ త్వరలో మరికొందరికి జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రికార్డుల ట్యాంపరింగ్‌లో రెవెన్యూ సిబ్బంది ప్రమేయం వుంటే నేరుగా సిట్ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం వుండదు. క్షేత్రస్థాయి విచారణ అనంతరం కలెక్టర్ ద్వారా నోటీసులు జారీచేసి పూర్తి వివరణ తీసుకోవాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌కు సంబంధించి 337 ఫిర్యాదులు అందగా, 67 ఫిర్యాదులపై సిట్ విచారణ పూర్తిచేసింది. ఈ మేరకు ఆయా వ్యవహారాల్లో భాగస్వాములైన రెవెన్యూ సిబ్బందికి నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరింది. ఈ మేరకు ఆయన స్పందించి కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లను ఆయా రికార్డుల పరిశీలన, నోటీసుల జారీ వ్యవహారాలు చూసేందుకు నియమించారు. ఇప్పటివరకు సిట్ సూచించిన 67 ఫిర్యాదుల విషయంలో కలెక్టరేట్‌లో 42 రికార్డులను పునఃపరిశీలన చేసి 22 మంది రెవెన్యూ సిబ్బందికి నోటీసులు జారీచేశారు. నోటీసులు అందుకున్నవారిలో ముగ్గురు రిటైర్డ్ తహసీల్దార్లు, 14 మంది తహసీల్దార్లు, ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్లు, ఐదుగురు వీఆర్‌వోలు వున్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు వారికి సహకరించిన మరో ఆరుగురు ప్రైవేటు వ్యక్తులపై కేసుల నమోదుకు కలెక్టర్ పోలీసులను ఆదేశించినట్టు తెలిసింది. ఇక మరో ఆరు ఫిర్యాదులపై విచారణకు డిప్యూటీ కలెక్టర్లను కలెక్టర్ నియమించారు. ఈ వారంలో విచారణ పూర్తయితే మరికొందరికి నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది. సిట్ కలెక్టరేట్‌కు బదలాయించిన 67 ఫిర్యాదులకు సంబంధించి పూర్తి విచారణ పూర్తయితే మరికొందరు రెవెన్యూ ఉద్యోగులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది. అంతేకాకుండా పలువురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదుకావచ్చు. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించిన ఆ శాఖ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఉద్యోగులపై కేసులు వద్దని, శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

సాగరతీరంలో సిల్క్ ఇండియా ఎక్స్‌పో

బీచ్ రోడ్డు: హస్తశిల్పి ఆర్టిషన్స్, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కేబీచ్‌లోని వైఎం సీఏ కాంప్లెక్స్ సింఫోని హాలులో సిల్క్ ఇండియా ఎక్స్‌పో -2017 వస్త్ర ప్రదర్శన ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధమాన సినీ నటి ఐశ్వర్య అడ్డాల, డాక్టర్ సునిత పాలిశెట్టి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వహకులు మంజునాథ్ మాట్లాడుతూ ఈనెల 28 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని 21 రాష్ట్రాల్లోని వీవర్స్ సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు, విభిన్న సిల్క్ చీరలు, డ్రెస్‌మెటీరియల్స్‌ను ప్రదర్శనలో వున్నాయని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలను చేస్తున్న సినీ నటి ఐశ్వర్య, డాక్టర్ సునిత

అనకాపల్లిలో డయాలసిస్ కేంద్రం

ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ

అనకాపల్లిటౌన్: అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. ఏప్రిల్‌లో ఎన్టీఆర్ వైద్యాలయంలోని 150 పడకల ఎంసీహెచ్ వార్డు ప్రారంభానికి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు కేంద్రం మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ మేరకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. రెండు నెలల వ్యవధిలో ఈ కేంద్రం నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, మిషనరీ అందుబాటులోకి వస్తుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం టెండర్లు కూడా పిలుస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పది ఆస్పత్రులకు డయాలసిస్ కేంద్రాలు మంజూరయ్యాయని, వీటిలో అనకాపల్లి ఒకటి అని చెప్పారు. త్వరలోనే వైద్యాలయంలో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని మంత్రి కామినేని శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు చెప్పారు.

స్మార్ట్‌లుక్

స్మార్ట్‌సిటీ మిషన్‌తో మారనున్న నగరం రూపురేఖలు

ఐదేళ్లలో రూ.1600 కోట్లతో 27 ప్రాజెక్టులు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి సహకారంతో అమలు జరుగుతున్న స్మార్ట్‌సిటీ మిషన్ పూర్తయితే నగరం రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ తెలిపారు. స్మార్ట్‌సిటీ మిషన్ ద్వారా నగరంలో చేపడుతున్న ప్రాజెక్టులు, వాటి అమలు తీరు, పనులు ఏ స్థాయిలో జరుగుతున్నాయి వంటి వివరాలను తన ఛాంబర్‌లో బుధవారం విలేఖరులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. స్మార్ట్‌సిటీగా ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే దానిపై నిర్వహించిన ఛాలెంజ్ పోల్‌లో ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాన్ని నగరవాసులు ఎంపిక చేశారన్నారు. కేంద్ర, రాష్ట్రాల నుంచి ఐదేళ్లలో రూ.వెయ్యి కోట్లు, జీవీఎంసీ వివిధ రూపాల్లో మరో రూ.600 కోట్లను స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కోసం వెచ్చించనున్నదన్నారు. స్మార్ట్‌సిటీ కింద ఏఏ ప్రాజెక్టులు చేపట్టాలనే దానిపై అయికాం 27 ప్రాజెక్టులను ఎంపిక చేసి వాటి డీపీఆర్ తయారుచేసి స్మార్ట్‌సిటీ ఎస్పీవీకి అందజేసిందన్నారు. 2016 నుంచి ఇప్పటివరకూ కొన్ని ప్రాజెక్టులు ప్రారంభించగా మరికొన్ని ఆర్ఎఫ్‌పీ స్థాయిలో వున్నాయన్నారు. జీవీఎంసీ కమిషనర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ సారాంశం ఇలా వుంది.

కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

రూ.179.9 కోట్ల వ్యయంతో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రాజెక్టు పనులు ఇప్పటికే ప్రారంభించారు. తాత్కాలిక సెంటర్ ప్రారంభించినప్పటికీ శాశ్వత భవన నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తిస్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ కొత్తభవనంలో కొలువుదీరనున్నది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ-గవర్నెన్స్, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ వ్యవస్థ, స్మార్ట్ పోల్స్, స్మార్ట్ సెన్సర్స్ (వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్), స్మార్ట్ బిన్స్, స్మార్ట్ బస్టాప్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటు, వీధిదీపాల పనితీరు పర్యవేక్షణ వంటివి వున్నాయి. ఆయా పనులకు ఎల్‌అండ్ టీ కంపెనీ కాంట్రాక్టు దక్కించుకోగా ఇప్పటికే 25 శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి మిగిలిన పనులు పూర్తి చేయనున్నది.

స్మార్ట్ క్లాస్‌రూమ్స్

స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయనున్న ప్రాంతంలో వున్న ఆరు ఉన్నత పాఠశాలల్లో రూ.1.1 కోట్లతో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటుచేయనున్నారు. ఈ పనుల కాంట్రాక్ట్‌ను ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీ దక్కించుకుని ఈ ఏడాది జూన్‌లో ఎస్పీవోతో ఒప్పందం చేసుకుంది. ఆరు నెలల్లో పనులు పూర్తిచేసేలా గడువు విధించారు. ఆ పనులు పూర్తికాగానే జీవీఎంసీ పరిధిలో మరో 25 పాఠశాలల్లో రూ.5.9 కోట్లతో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటుచేయనున్నారు. అలాగే జీవీఎంసీ పరిధిలోని 27 ఉన్నత పాఠశాలల్లోని 150 తరగతి గదులకు రూ.3.3 కోట్లతో కియాన్ ప్రాజెక్టర్ సిస్టమ్‌లను అమర్చనున్నారు.

సోలార్ రూఫ్‌టాప్‌లు

జీవీఎంసీ పరిధిలో పది మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం జీవీఎంసీకి చెందిన 22 భవనాలపై రూ.7.62 కోట్లతో 1.5 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఫోర్త్ పార్టనర్ అనే సంస్థ ఎస్పీవోతో జూన్ 29న ఒప్పందం చేసుకుంది. అలాగే రూ.1.24 కోట్ల వ్యయంతో జీవీఎంసీకి చెందిన 144 పాఠశాలల భవనాలపై కూడా సోలార్ ప్లేట్లను అమర్చనున్నారు. అలాగే ముడసర్లోవ రిజర్వాయర్‌లో కూడా సోలార్ పవర్ ఉత్పత్తి ఏర్పాట్లు చేస్తున్నారు.

వీటితోపాటు మరికొన్ని ముఖ్యాంశాలు క్లుప్తంగా

- రూ.5.24 లక్షలతో జీవీఎంసీ పరిధిలోని 25 ఉన్నత పాఠశాలల్లో స్మార్ట్ క్యాంపస్‌లు ఏర్పాటుచేయనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయి.
- రూ.12 లక్షలతో పబ్లిక్ బైక్ షేరింగ్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆర్ఎఫ్‌పీ తయారీ పూర్తయింది.
- రూ.25.27 కోట్లతో స్మార్ట్ బస్టాప్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇది కూడా ఆర్ఎఫ్‌పీ పూర్తయింది.
- ఈ-రిక్షాల ప్రాజెక్టు రూ.2.3 లక్షలు అంచనా వ్యయంగా పేర్కొన్నప్పటికీ ఆర్ఎఫ్‌పీ ఇంకా తయారు చేయాల్సి వుంది.

వీటితోపాటు నిరంతర నీటిసరఫరా, భూగర్భ కేబుల్ వ్యవస్థ, జగదాంబ కూడలి వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు వంటివి అందుబాటులోకి రానున్నాయి.

బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఖాళీలను భర్తీ చేయాలని వినతి



పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న వెంకటేశ్వరరావు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఖాళీగా వున్న బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ల పోస్టులను అప్రంటిస్ విధానంలో కాకుండా ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలంటూ ఏపీ టౌన్‌ప్లానింగ్ అధికారుల సంఘం వారు రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలెవన్‌కి వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు అమరావతిలోని సెక్రటేరియట్‌లో కరికాలవలెవన్‌కు బుధవారం అందజేశారు. రాష్ట్రంలో జీవీఎంసీ, విజయవాడ కార్పొరేషన్లు మినహా మిగిలిన 110 స్థానిక సంస్థల్లో 391 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు వుండాల్సి వుండగా కేవలం 33 మంది మాత్రమే వున్నారని, వీలైనంత త్వరగా ఏపీపీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. అలాగే 110 స్థానిక సంస్థల్లో టౌన్‌ప్లానింగ్ విభాగంలో 725 మంది క్షేత్రస్థాయి విధి నిర్వహణ ఉద్యోగులు వుండాల్సి వుండగా కేవలం 268 మంది మాత్రమే వున్నారన్నారు. సిబ్బంది కొరత కారణంగా ప్రభుత్వ ఆశయం సక్రమంగా అమలు చేయలేకపోవడంతోపాటు పనులు సకాలంలో పూర్తికావడం లేదన్నారు. దీనిపై కరికాలవలెవన్ సానుకూలంగా స్పందించారని వెంకటేశ్వరరావు తెలిపారు.

గుర్తింపు లేని కళాశాలలపై దాడి

ఆశీలమెట్ట: ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై బుధవారం విశాఖ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి టి.నగేష్ దాడులు నిర్వహించారు. ఆశీలమెట్ట జంక్షన్‌లోని వెలాసిటీ ఇనిస్టిట్యూట్, సుజ్ఞాన్ అకాడమీలో సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. బోర్డు అనుమతి లేకుండా ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులను చేర్చుకున్నట్టు ఫిర్యాదు రావడంతో దాడులు చేశారు. వెలాసిటీ ఇనిస్టిట్యూట్ సిబ్బంది ఆర్ఐవోను అడ్డుకున్నారు. అయినా ఆర్ఐవో విద్యార్థుల నుంచి వివరాలు తీసుకున్నారు. రామాటాకీస్ వద్ద ఉన్న సుజ్ఞాన్ అకాడమీకి బోర్డు అనుమతి లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నట్టు తనిఖీలో తేలింది. ఈ రెండు సంస్థలకు నోటీసులు జారీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐవో నగేష్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు గుర్తింపులేని కళాశాలల్లో పిల్లలను చేర్పించవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గుర్తింపు లేని కళాశాలలో చదివిన విద్యార్థులకు బోర్డు హాల్‌టిక్కెట్‌లు జారీచేయదని తెలిపారు. పరీక్షల సమయంలో తమపై ఒత్తిడి చేస్తే ఫలితం వుండదన్నారు. నగరంలో గుర్తింపులేని పాఠశాలలపై దాడులు కొనసాగిస్తామన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో మూడో యూనిట్ షట్‌డౌన్

పరవాడ : సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ) లో 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడో యూనిట్‌ను బుధవారం షట్‌డౌన్ చేశారు. వార్షిక నిర్వహణ పనుల నిమిత్తం యూనిట్‌ను షట్‌డౌన్ చేశామని, సుమారు 40 రోజులు పాటు మరమ్మతులు జరుగుతాయని అధికారులు తెలిపారు. షట్‌డౌన్ పనులు నిమిత్తం 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను అదనంగా పనిలోకి తీసుకున్నారు. యూనిట్‌లోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్వహణ పనులు చేపడతారు. అక్టోబర్ మొదటి వారానికల్లా పనులు పూర్తి చేసి యూనిట్‌లో ఉత్పత్తిని పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు.



సింహాద్రి థర్మల్ విద్యుత్‌కేంద్రం

రెండో యూనిట్‌లో ఉత్పత్తికి అంతరాయం

500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌లో ఉత్పత్తికి బుధవారం సాయంత్రం అంతరాయం ఏర్పడింది. ఈ యూనిట్‌కు చెందిన బాయిలర్ ట్యూబ్‌కు రంధ్రాలు పడడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. గురువారం సాయంత్రానికి ఉత్పత్తిని పునరుద్ధరిస్తారు. కాగా 1, 4యూనిట్లల్లో ఉత్పత్తి పూర్తి స్థాయిలో జరుగుతుంది.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిమాండ్

సీతమ్మధార: రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 25 వేల మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురుద్వార్ కూడలి నుంచి సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు జీఎస్.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలకాశి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాంట్రాక్టు కార్మికుల విషయంలో తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అభద్రతా భావంతో పని చేస్తున్న ఉద్యోగులు జీవితాలు మారాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులందర్నీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎండీ ప్రతినిధులకు ఈపీడీసీఎల్ కార్యాలయం గేటు వద్ద సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీరామామూర్తి, వేపాడ సత్యనారాయణ, డి.కూర్మారావు, ప్రేమ చంద్రశేఖర్, ఆర్.సత్యారావులు, శివారెడ్డి, వి.సత్యనారాయణ, ఎన్‌వి.అప్పారావు, కేదారేశ్వరరావు, కుమారస్వామి, శ్రీనివాసరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు

నేడు విద్యా సంస్థల బంద్

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో ప్రైవేటు సంస్థల యాజమాన్యాలపై విద్యా సంఘాల దాడిని నిరసిస్తూ గురువారం నగరంలో అన్ని విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్టు ఏపీ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు ఏ కృష్ణారెడ్డి తెలిపారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పెంచాలి : డీఈవో

వెంకోజిపాలెం: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ స్కూల్) 2017-18 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు పెంచడానికి ప్రణాళిక తయారుచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి సూచించారు. ఈ మేరకు డీఈవో కార్యాలయంలో స్టడీ సెంటర్ల కో ఆర్డినేటర్‌లకు బుధవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ కో ఆర్డినేటర్లు పత్రికా ప్రకటనలు, టెలివిజన్ చానల్ ద్వారా ఓపెన్ స్కూల్ గురించి ప్రచారం జరిపి అడ్మిషన్‌లు పెంచాలని తెలిపారు. జిల్లాలో పదో తరగతికి సంబంధించి 47 స్టడీ సెంటర్లు, ఇంటర్మీడియట్‌కి సంబంధించి 42 స్టడీ సెంటర్లు ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని చెప్పారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31 వరకు స్టడీ సెంటర్ల ద్వారా అభ్యర్థులు అడ్మిషన్ పొందవచ్చని డీఈవో వెల్లడించారు. స్టడీ సెంటర్ల వివరాలను www.apopenschool.org వెబ్‌సైట్‌లో పొందుపరచామని చెప్పారు. ఈ సమావేశంలో స్టేట్ కో ఆర్డినేటర్ కె.జయప్రద, జిల్లా కో ఆర్డినేటర్ కె.జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

హౌసింగ్ బోర్డుకు మెండుగా ఆదాయం

వెంకోజిపాలెం: హౌసింగ్ బోర్డు స్థలాలకు బుధవారం నిర్వహించిన వేలం ద్వారా సంస్థకు మెండుగా ఆదాయం లభించింది. పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధురవాడ, పోతినమల్లయ్యపాలెంలోని 12 స్థలాలకు వేలం వేయగా 11 అమ్ముడయ్యాయి. కృష్ణరాయపురంలోని స్థలానికి సంబంధించి చదరపు గజానికి కనీస ధరను రూ.15వేలుగా పాటదారులు రూ.22 వేల నుంచి రూ.23 వేల వరకు పాడారు. మధురవాడలోని స్థలాలకు కనీస ధర రూ.20 వేలు నిర్ణయించగా రూ.23 వేలు పలికింది. పోతినమల్లయ్యపాలెంలోని స్థలాలకు కనీస ధర రూ.25 వేలు నిర్ణయించగా రూ.26 వేల నుంచి రూ.50 వేలు వరకు పలికింది. దీంతో సంస్థకు భారీగా ఆదాయం లభించింది.


నడక కోసం ఏర్పాటు చేసిన ట్రాక్

ఔషధ మొక్కలు

నడుస్తూనే ఔషధ సేవనం

సింహగిరి ప్రదక్షిణ అసలు రహస్యం విశాఖ వాసులకు తెలిసిందే, కోట్లాది ఔషధ మొక్కలకు నిలయమైన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేస్తే కొన్నిగంటలపాటు ఆ ఔషధ మొక్కల నుంచి వచ్చే గాలి పీల్చి సంపూర్ణ ఆరోగ్యం పొందే అవకాశం ఉంది. భక్తితోపాటు ఆరోగ్య రహస్యంకూడా ఇమిడి ఉన్న గిరి ప్రదక్షిణకు భక్తులు అందుకే పోటెత్తుతారు. ఇదే సూత్రం ఆధారంగా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఆరోగ్య వనాన్ని రూపొందించింది. వేలాది ఔషధ మొక్కలను నాటి వాటి మధ్య నుంచి నడక, పరుగు ట్రాక్‌లను ఏర్పాటుచేసింది. రోజూ ఈ ట్రాక్‌ల్లో నడిస్తే ఔషధాలతో మేలు జరుగుతుందన్నది దీని ఉద్దేశం.

స్టీల్‌ప్లాంట్ ఆరోగ్య వనం రహస్యమిది

వేలాది మొక్కల మధ్య నుంచి వాకింగ్ ట్రాక్

ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు

ఎన్నో రోగాలను అరికట్టే మొక్కల పెంపకం

ఇదో ఆరోగ్య కేంద్రం అంటున్న ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 23:
నడక ఆరోగ్య చిహ్నం. క్రమం తప్పకుండా రోజూ కొంతసేపు నడకకు సమయం కేటాయిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. రోజుకు రెండు మూడు కిలో మీటర్లు నడిస్తే ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నది వైద్యుల సూచన కూడా. అయితే కాలుష్య రహిత ప్రాంతాల్లో నడిస్తేనే ప్రయోజనం. అలాంటిది ఔషధ మొక్కల మధ్య నుంచి నడిస్తే మరింత ప్రయోజనం ఈ సూత్రం మేరకు రూపొందించిందే స్టీల్‌ప్లాంట్ 'ఆరోగ్య వనం'. స్టీల్ ప్లాంట్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో కాలుష్య రహిత ప్రాంతంగా ఈ ఆరోగ్య వనాన్ని యాజమాన్య ఏర్పాటు చేసింది. స్టీల్‌ప్లాంట్ ఆగ్రోఫారెస్టు విభాగం సమీపంలో దాదాపు ఐదెకరాల స్థలంలో వనానికి రూపకల్పన చేసింది. ఇక్కడ పెంచేందుకు వివిధ రకాల ఔషధ మొక్కలను సేకరించి నాటారు. ఇంకా భారీ స్థాయిలో ఔషధ మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ఇక్కడ 50 రకాల ఔషధ మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కల మధ్య వాకింగ్ చేసేందుకు రెండు కిలోమీటర్లు వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. ఇందులోనే ఒక వైపు పరుగుకు, మరోవైపు నడకకు వేర్వేరు ట్రాక్‌లు కేటాయించారు.



ఏఏ మొక్కలు పెంచుతున్నారంటే...

ప్రకృతి వైద్యానికి వినియోగించే అత్తిపత్తి, ఉసిరి, పునర్‌నాప, కలబంద, రుద్రజడ, కసివింద, గుంటగల గరాకు, కామంచి, తిప్పతీగ, నాయిలేరు, రణపాల, చక్రముని, సముద్రపాల, స్వీట్‌ఫ్లాగ్ తదితర మొక్కలను పెంచుతున్నారు. అదేవిధంగా ఇక్కడ ధ్యానం చేసేందుకు ధ్యానశాలను కూడా ఏర్పాటు చేశారు.

పెంచుతున్న మొక్కలు...ఉపయోగాలు

ఇక్కడ పెంచుతున్న మొక్కలు ఒక్కోరకం ఒక్కో ఔషధకారిణి. పలు రకాల రోగాల నివారణకు ఇవి ఉపయోగపడతాయి. అవేంటంటే...

● నల్ల ఉమ్మెత్త	నొప్పుల నివారణ
● మాచిపత్రి	చెవినొప్పి తగ్గిస్తుంది
● రణపాల	కురుపుల మందు
● దేవకాంచన	థైరాయిడ్
● పొడపత్రి	చక్కెర వ్యాధి
● సుందపాల	రక్తశుద్ధి
● సీమారుబా	అల్సర్ అదుపు
● వామాకు	జీర్ణశక్తి
● వస	మూర్ఛఅదుపు
● అశ్వగంధ	బలానికి
● సరస్వతి	జ్ఞాపకశక్తి
● తిప్పతీగ...	జ్వరాల అదుపు
● సునాముఖి..	విరోచనకారి
● ఆస్తమాతీగ...	ఆస్తమా అదుపు
● కృష్ణతులసీ...	రక్తం శుద్ధి చేస్తుంది
● నల్లేరు	ఎముకల దృఢత్వం
● వావిలి	కీళ్ల నొప్పుల నివారిణి
● జలబ్రహ్మి	జ్ఞాపకశక్తి అభివృద్ధి
● ఎర్రగురివింద	జుట్టుఊడడాన్ని అరికడుతుంది
● బిళ్ల గన్నేరు	రాచకురుపు మందు
● బాదిత	కీళ్ల నొప్పులకు
● తానికాయ	ఉబ్బస వ్యాధి ఉపశమనం
● మారేడు	జిగట విరేచనాల అదుపు
● గచ్చకాయలు	మూర్ఛవ్యాధి అదుపు
● దుంపరాష్ట్రం	గ్యాస్ నియంత్రణ
● చిత్రమూలం	మూలశంక నియంత్రణ
● శతావరి	బలహీనత అదుపు
● గగ్గులు	సయాటిక నియంత్రణ
● సబ్జా	చెవి సమస్యలు అదుపు
● నోని	అమినో యాసిడ్స్ గలఫలం
● వాకుడు	శ్వాసకోశ వ్యాధుల నియంత్రణ
● కలబంద	జీర్ణకోశ వ్యాధుల అదుపు
● ఎర్రబచ్చలి	మలబద్ధకం నివారణ
● గోరింట	కేశ సమస్యల తగ్గుదల
● శంఖు పుష్టి	నరాల బలహీనత నివారణ
● అడ్డసరం	దగ్గు నివారణ
● అత్తిపత్తి	మూత్రకోశ వ్యాధుల నివారణ
● చంద్రకాంత	కురుపుల నియంత్రణ
● మల్టివిటమిన్ మొక్క	విటమిన్‌ల లభ్యం
● కోలియన్	హృద్యోగ సమస్యలకు..
● నిమ్మగడ్డి	హెర్బల్‌టీ
● సిట్రోనెల్లా	దోమల నివారణ
● వట్టివేళ్లు	శీతలీకరణి
● పుత్రంజీవ	బోధకాలు అదుపు
● తెల్లమద్ది	హృద్రోగ సమస్యలనివారణ
● పాలపిండి దంప	బలానికి
● కస్తూరి బెండ	హిస్టిరియా అదుపు
● నల్ల జిల్లేడు	చర్మవ్యాధుల నివారణ

2010లో ప్రారంభం

స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంగణంలో ఆరోగ్య వనం నిర్మించాలని ఉక్కు యాజమాన్యం సంకల్పించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. స్థల నిర్ణయం జరిగాక 2010 సెప్టెంబర్ 27న అప్పటి సీఎండీ పి.కె.బిష్ణోయి శంకుస్థాపన చేశారు. పూర్తయిన తరువాత 2013 డిసెంబర్ 21న సీఎండీ ఎ.పి.చౌదరి ప్రారంభించారు.


వాకర్స్ సేదతీరేందుకు షెల్టర్


ఆరోగ్య వనంలో ఔషధ మొక్క

తీరంలో విశాఖ శోభ

ఏయూ ఆర్కిటెక్ట్ విద్యార్థుల ప్రయత్నం

మత్స్యకారుల గ్రామాన్ని కళ్లకుకట్టిన వైనం

సందర్శకుల్లో జోష్ నింపిన ప్రయత్నం


విద్యార్థులు ఏర్పాటుచేసిన విశాఖ నమూనా

బీచ్ రోడ్డు, ఆగస్టు 23:
విశాఖ నగరం పేరు చెప్పగానే ఎవరికైనా వెంటనే గుర్తుకు వచ్చేది రామకృష్ణ బీచ్. సాగర తీరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని ఆలోచించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ సొంత ఖర్చుతో ఓ వినూత్న ప్రయత్నం చేశారు. కురుసురా మ్యూజియం ఎదురుగా ఉన్న ప్రదేశాన్ని చక్కగా మలిచి ఓ చిన్న విశాఖగా మార్చారు. కురుసురా మ్యూజియం ఎదుట రాజీవ్ స్మృతి భవనం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఓ పక్క చేపల బోటును, మరోపక్క లారీ టైర్లకు రంగులద్ది వాటి మధ్య ఒక స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దానిపైన సైకిల్ చక్రం పెట్టి దాన్ని విండ్‌పవర్‌గా అమర్చారు.



మరోపక్క పెద్ద పెద్దరాళ్ల కింద ఇసుక, ఆ ప్రాంతం మధ్య భాగంలో రంగురంగుల తెరచాప, గాలికి సవ్వడిచేసే గంటలు అమర్చి ఆ ప్రాంతంలో విశాఖ సంస్కృతి ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ఒక్కో సంకేతం ద్వారా ఒక్కో అర్థంవచ్చేలా ఆ ప్రాంతాన్ని తయారుచేశారు. తెరచాప ఉన్న పడవ విశాఖ మత్స్యకారుల కేంద్రమని తెలియజేస్తోంది. వారి సంప్రదాయాల్లో ఒకటైన వేట విధానం, పక్కనే సరికొత్తగా యూత్‌ని ఆకట్టుకునే లారీ టైర్ల మధ్య స్తంభం, సైకిల్ రిమ్ ఉంచారు. ఈ రిమ్స్‌కు గాలి వీచే దిశను తెలుసుకునేలా విండ్ పవర్, అలాగే మధ్యలో రంగురంగుల గుడ్డలతో తెరచాప వేసి వాటికి గంటలు కట్టడం ద్వారా గాలి సవ్వడి గంటలు చేసే శబ్దంతో ఆనందించవచ్చని రూపొందించారు. ఈ ప్రదేశాన్ని నగరవాసులతో పాటు సందర్శకులకు కూడా అబ్బురపరిచే విధంగా తీర్చిదిద్దిన విశాఖ ఏయూ విద్యార్థులను పలువురు అభినందించారు.



విద్యుత్ ఆదా చేసేందుకు మార్గాల అన్వేషణ

ఈపీడీసీఎల్ పొదుపు మంత్రం

ఈపీడీసీఎల్ పొదుపు మంత్రాన్ని జపిస్తోంది. వినియోగదారుల్లో చైతన్యాన్ని పెంపొందించడమేకాక విద్యుత్ పొదుపు చేసేందుకు అవసరమైన ఉపకరణాల సరఫరా కూడా ప్రారంభించింది. ముఖ్యంగా లైట్లు, ఫ్యాన్లు వంటి అత్యవసర వినియోగసాధనాల అమ్మకానికి ప్రత్యేక స్టోర్ నడుపుతోంది. ప్రముఖ కంపెనీల ఉత్పత్తులను అమ్మడమే కాక గ్యారంటీ కూడా లభిస్తుండడంతో వినియోగదారులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు.

విద్యుత్ ఉపకరణాల పంపిణీ ప్రయత్నం ప్రారంభం ● లైట్లు, ఫ్యాన్లు అమ్మకానికి ప్రత్యేక స్టోర్

కంపెనీ ఉత్పత్తుల విక్రయంతో మంచి డిమాండ్ ● గ్యారంటీ కూడా లభిస్తోందని ప్రకటన ● సద్వినియోగం చేసుకోవాలని అధికారుల సూచన

సీతమ్మధార, ఆగస్టు 23:
విద్యుత్ పొదుపు ఇప్పుడు ప్రతి ఒక్కరి నినాదం. ఓ వైపు వినియోగించే గృహోపకరణాల సంఖ్యతో పాటు విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దీంతో నెలయ్యేసరికి బిల్లు మోత తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో వీలైనంత వరకు విద్యుత్ పొదుపు ఒక్కటే మార్గంగా అంతా భావిస్తున్నారు. ఇందుకు సహకరించేలా ఈపీడీసీఎల్ పలు గృహోపకరణాలను విక్రయిస్తోంది. ముఖ్యంగా ప్రతిఒక్కరూ వినియోగించే ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, బల్బుల స్థానంలో ఎల్‌ఈడీ పరికరాల అమ్మకానికి ప్రత్యేక స్టోర్ నడుపుతోంది. విద్యుత్ ఆదాతోపాటు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు ఫ్యాన్లు, బల్బులు అందించడమేకాకుండా విద్యుత్‌ను చాలావరకు ఆదా చేసుకోవచ్చు. సీతమ్మధార ఈపీడీసీఎల్ కార్యాలయం పక్కనే ఉన్న సెక్షన్ ఆఫీస్‌లో ఎల్‌ఈడీ బల్బులు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అమ్మకాలను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటుచేసి విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. నిత్యం ఇంటిలో ఉపయోగించే ఫ్యాన్ కంటే ఈఈఎస్‌ఎల్ అందించే ఫ్యాన్లను వినియోగిస్తే 33 శాతం, ఎల్‌ఈడీ బల్బులు వినియోగిస్తే 80 శాతం, ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్ వినియోగిస్తే 50 శాతం విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు.


నగరంలోని ఈపీడీసీఎల్ కార్యాలయంలో ఎనర్జీ ఎఫిషియంట్ ఫ్యాన్‌లు, ఎల్‌ఈడీ లైట్ల అమ్మక కేంద్రం

లభించే సెంటర్లు

నగరంలోని సీతమ్మధారలో గల ప్రధాన కార్యాలయం, పందిమెట్ట గ్రీన్‌పార్క్ వద్ద కార్యాలయం, గోపాలపట్నం, మధురవాడ, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం ఈపీడీసీఎల్ కార్యాలయాల్లో లైట్లు, ఫ్యాన్లు అందుబాటులో ఉంచారు.


ఫ్యానులు, బల్బులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



ఫైవ్ స్టార్ ఫ్యాన్లు

ఈఈఎస్‌ఎల్ ఆధ్వర్యంలో ఫైవ్‌స్టార్ సీలింగ్ ఫ్యాన్లు తక్కువ ధరకు అందుబాటులో వుంచారు. ఒక్కో ఫ్యాను రూ.11 వందల మొత్తానికి లభిస్తోంది. ఈ ఫ్యాను 50 వాట్స్ ఉంటుంది. బయట లభించే సీలింగ్ ఫ్యాన్ 70 వాట్స్ నుంచి లభిస్తాయి. అందువల్ల విద్యుత్ బిల్లు ఆదా అవుతుంది. అంతేకాకుండా మార్కెట్ ధర కంటే దీని ధర తక్కువ ఉంటుంది. ఈ ఫ్యాన్ కొనుగోలు చేసే రోజు నుంచి రెండున్నర సంవత్సరాలు గ్యారంటీ వుంటుంది. ఈ ఫ్యాను వినియోగించడం వల్ల ఏడాదిలో దాదాపు రూ.500 బిల్లు ఆదా అవుతుంది. క్రాంప్టన్, మార్క్ కంపెనీల ఫ్యాన్లు అందుబాటులో ఉంచారు.

రూ.70కే ఎల్‌ఈడీ బల్బు

మార్కెట్‌లో లభించే ఎల్‌ఈడీ బల్బు కంటే తక్కువ ధరకు ఈఈఎస్‌ఎల్ ఎల్‌ఈడీ బల్బులను అందుబాటులో వుంచింది. మార్కెట్‌లో రూ.120 నుంచి లభించే ఎల్‌ఈడీ బల్బు ఇక్కడ రూ.70కే లభిస్తుంది. ఈ బల్బు వాడకం వల్ల 80 శాతం విద్యుత్ ఆదా చేసుకోవచ్చు. ఈ బల్బు మొత్తం 25 వేల గంటలపాటు పనిచేస్తుంది. మూడేళ్ల గ్యారంటీ కూడా ఉంటుంది. ఒకవేళ గ్యారంటీ సమయం కంటే ముందుగానే పాడైతే బల్బును రీప్లేస్ చేస్తారు. ఈ బల్బు వాడడం వల్ల ఏడాదికి విద్యుత్ బిల్లులో రూ.300 నుంచి రూ.400 వరకు ఆదా చేసుకోవచ్చు. ఫిలిప్స్, ఎవరెడీ, క్రాంప్టన్ కంపెనీల బల్బులు అందుబాటులో ఉంచారు.

సర్వీస్ సెంటర్‌లు కూడా తెరుస్తాం



ప్రభుత్వమే ఈఈఎస్‌ఎల్ కంపెనీ ద్వారా విద్యుత్ ఆదా చేసే ఫైవ్‌స్టార్ ఫ్యాన్లు, ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్లు, బల్బులను అందుబాటులోకి తెచ్చింది. మార్కెట్‌లో లభించే వాటికంటే వీటి ధర తక్కువ కాకుండా విద్యుత్ కూడా ఆదా అవుతుంది. ప్రస్తుతం ఎటువంటి సమస్యలు రావు, వచ్చినా ఈ కేంద్రంలోనే పరిష్కరిస్తాం. భవిష్యత్తులో వీటికోసం ప్రత్యేకంగా సర్వీస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా సమస్య వస్తే టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా కాల్‌సెంటర్‌కు తెలియజేసినా పరిష్కరిస్తారు. ఉజల స్కీమ్ ద్వారా ఎస్‌ఎన్‌ఆర్ ఈ-దేట్స్ వెండర్‌తో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, బల్బులు అందుబాటులో ఉంచుతున్నారు. ఒక సర్వీస్‌పై విద్యుత్ బిల్లు చూపించి పది వరకు పొందవచ్చు.

-శ్రీనివాస్, ఈఈఎస్‌ఎల్ ఇంజనీర్

విద్యుత్ ఆదా అవుతుంది



ఇంటిలో అన్ని ఎల్‌ఈడీ బల్బులే వాడుతున్నందున విద్యుత్ గణనీయంగా ఆదా అవుతుంది. ప్రభుత్వం ఉజల స్కీమ్ ద్వారా ఎల్‌ఈడీ బల్బులను, ట్యూబ్‌లైట్లను, ఫ్యాన్లను అందుబాటులో ఉంచడం మంచి నిర్ణయం. ఈ వస్తువులకు గ్యారంటీ కూడా ఉన్నందున నిరభ్యంతరంగా కొనుక్కోవచ్చు. ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్నందున ఇబ్బంది ఏమీ ఉండదు. ప్రైవేటు దుకాణాల్లో కొంటే కంపెనీ సర్వీస్ సెంటర్‌కి వెళ్లాల్సిందిగా చెబుతారు. చాలాసార్లు తిరగాల్సి రావచ్చు. బల్బులకు మార్పిడి అవకాశం ఉన్నందున ఇబ్బంది లేదు. ఇది మంచి అవకాశమనే భావిస్తున్నాను.

-పోలిరాజు, కొనుగోలుదారుడు



రూ.220కే ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్ సెట్



ఇంటిలో వాడే ట్యూబ్‌లైట్ మాదిరిగానే ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్‌ను వాడితే 50 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. మార్కెట్ ధర కంటే తక్కువకే అంటే రూ.220కే ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్ సెట్ కూడా లభిస్తోంది. ఈ ట్యూబ్‌లైట్‌కు మూడేళ్ల గ్యారంటీ ఉంటోంది. ఏడాదిలో దాదాపు రూ.300 వరకు విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవచ్చు. ఈ ట్యూబ్‌లైట్ కూడా 25 వేల గంటలు పనిచేస్తుంది. ఫిలిప్స్, కాంప్టన్ కంపెనీల ట్యూబులైట్లు అందుబాటులో ఉంచారు.

ఫిర్యాదులు, సమస్యలు తెలిపేందుకు...

ఈపీడీసీఎల్ స్టోర్‌లో కొనుగోలు చేసిన ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్, ఫైవ్‌స్టార్ ఫ్యాన్, ఎల్‌ఈడీ బల్బుల్లో ఏదైనా సమస్య ఏర్పడినా, పాడైనా వాటి వివరాలు తెలిపి సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ నంబర్ (18001803580)ను అందుబాటులో ఉంచారు. దీంతో ఎటువంటి సమస్య వచ్చినా పాడైన వాటిని ఎక్కడికి తీసుకువెళ్లాలో టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.

సినిమా గైడ్



- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	50	గోరుచిక్కుడు	24
ఆగాకర	74	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	30
బరబాటి	30	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	42	టమాటా	48
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	48
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	30
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	24	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	30	దేవుడు చిక్కుడు	54
క్యాబేజీ	18	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	20	వెల్లుల్లి	55
కాప్సికమ్	40	కాలీఫ్లవర్	32
దొండకాయలు	18	మిర్చి (నలుపు)	42
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	22
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	36
		ముల్లంగి	18

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

పేదల ఇల్లు అమ్ముకున్న 13 మంది అరెస్టు

- నకిలీ పత్రాలతో జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎంలో ఇళ్ల కేటాయింపు
- జీవీఎంసీ రిటైర్డ్ ఏపీడీ కాంతిమోహన్‌రావుతో పాటు మరో 12 మంది అరెస్టు
- మరో 24 మంది దళారుల పాత్రపై విచారణ
- సుమారు రూ.3 కోట్ల అక్రమ వసూళ్లు
- జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిర్యాదుతో వెలుగు చూసిన భారీ కుంభకోణం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు

గాజువాక టౌన్ : బలహీన వర్గాల కోసం ప్రభుత్వం నిర్మించిన జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్లను నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అనధికారికంగా కేటాయించి సుమారు మూడు కోట్ల మేర అక్రమంగా వసూళ్లకు పాల్పడిన ప్రధాన నిందితుడు, జీవీఎంసీ రిటైర్డ్ ఏపీడీ నిస్త కాంతిమోహన్‌రావుతో పాటు మరో 12 మందిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. మదీనాబాగ్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీనివాసన్ గత నెల 19న పోసుసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు పలు కోణాల్లో విచారణ జరిపారు. మరో 24 మంది పాత్రపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి గాజువాక పోలీస్‌స్టేషన్ కాంప్లెక్స్‌లో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు వివరాలను వెల్లడించారు.

గ్రేటర్ విశాఖ 55వ వార్డు పరిధి మదీనాబాగ్‌లో బలహీన వర్గాల కోసం జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం పథకం కింద 2048 ఇళ్లను నిర్మించారు. వీటిలో 1248 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. ఇంకా ఖాళీగా ఉన్న వాటిలో 368 ఇళ్లను అప్పటి గాజువాక జోన్ జీవీఎంసీ ఏపీడీ మోహన్‌రావు కొందరి సహకారంతో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి కేటాయింపులు జరిపారు.

ఇందుకోసం.. ఒక్కొక్కరి పేరున ఎస్‌బీహెచ్ నుంచి రూ.20,300 చలానా తీసి, ఇంటిని జీవీఎంసీ నుంచి లబ్ధిదారులకు కేటాయించినట్టు పత్రంతో పాటు ఇతర ధ్రువపత్రాలను నకిలీవి సృష్టించి ఒక్కో ఇంటికి రూ.50 వేల నుంచి రూ.1.5 లక్షల వరకూ వసూలు చేశారు. ఈ తతంగంలో సుమారు రూ.మూడు కోట్లు వరకూ వసూలు జరిగినట్టు తెలిసింది. ఈ మొత్తం ప్రక్రియలో ఏపీడీ మోహన్‌రావుతో పాటు దువ్వాడ ప్రాంతంలో నెట్ సెంటర్ నుంచి సుహాసిని అనే మహిళా కలర్ జెరాక్స్‌లు (జేఎన్‌న్‌యూఆర్‌ఎం స్లిప్, ఎస్‌బీహెచ్ చలానా, జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎం స్కీమ్‌లో కేటాయించినట్టు జీవీఎంసీ ధ్రువీకరణ పత్రం, ఐరీస్ ఐ సర్టిఫికెట్), కణితి కాలనీకి చెందిన బేగం, సూర్యప్రకాష్‌రావు, వీరభద్రరావులు కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు మదీనాబాగ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న కొందరు స్థానికుల ద్వారా ఆశావహులకు ఇళ్లను అనధికారికంగా కేటాయించారు. ఈ భారీ ఇళ్ల అక్రమ కేటాయింపు కుంభకోణంలో 37 మంది వరకు కీలకపాత్ర పోషించినట్టు పోలీసులు గుర్తించి విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతానికి 12 మంది నిందితులను అరెస్టు చేశారు.

ఇళ్లకు విద్యుత్ మీటర్ల కేటాయింపులో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది ప్రమేయంపై కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఈ సమావేశంలో దువ్వాడ సీఐ ఎన్.సాయి, ఎస్‌ఐ జోగారావు పాల్గొన్నారు.

ఐదో జోన్‌పై కన్ను

(ఆంధ్రజ్యోతి, గాజువాక)

గాజువాకలో అక్రమ నిర్మాణాలను ఏసీబీ అధికారులు తనిఖీ చేయడంతో జోనల్ కార్యాలయ సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రధానంగా టౌన్‌ప్లానింగ్ ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఆయా నిర్మాణాలలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అధికారుల ప్రమేయం లేకపోవడంతో ఏసీబీ విచారణ మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. పదుల సంఖ్యలో ప్రారంభించిన నిర్మాణాల్లో దాదాపు ఏడాదిన్నర క్రితం నుంచి ఒక్కొక్కటిగా పూర్తవుతూ వస్తున్నాయి. కొత్త గాజువాక జంక్షన్ మార్కెట్ సమీపంలో ఇటీవలే ఓ భారీ వాణిజ్య భవనం పూర్తయింది. అందులో వ్యాపార సంస్థలు ప్రారంభమయ్యాయి. ఆ నిర్మాణం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ఆయా వ్యవహారాల్లో పాత్రధారులుగా వున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బందిలో అనేక మందికి ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యింది. వారిని విడిచి పెట్టేది లేదని, పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందని ఏబీసీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్ ప్రకటించారు. ప్లాన్లు లేకుండా పూర్తిచేస్తున్న నిర్మాణాలను టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించాలని, అది సాధ్యం కాని పక్షంలో ప్రాసిక్యూషన్ చేయాలని, అవేమీ చేయలేదంటే.. భారీగా ముడుపులుస్వీకరించి వుంటారని...లేకుంటే ఎందుకు ఉపేక్షిస్తారని..ఏసీబీ అధికారులు విచారణలో భాగంగా భవన యజమానులను ప్రశ్నించారు. 'లంచాలు ఇవ్వడం ఖాయం... కానీ ఎవరికి ఇచ్చారు?, ఎంత ఇచ్చారు?, అందులో ఎవరెవరికి వాటాలు వున్నాయి? తదితర అంశాలపై లోతుగా విచారణ చేస్తుండడంతో తమ మెడకు ఉచ్చు తప్పదన్న ఆందోళన అవినీతి సిబ్బందిలో మొదలవుతుంది. ఇటీవల కాలంలో ఏసీబీ దూకుడు దృష్ట్యా ఈ వ్యవహారంలో అవినీతి సిబ్బంది పాత్రను వెలికి తీయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చునన్న భావన జోనల్ కార్యాలయం ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. గాజువాకలో కొన్ని భవనాలనే ప్రస్తుతానికి పరిశీలించినా...ఇటీవల కాలంలో నిర్మించిన అన్ని భవనాల వెనుక వున్న అక్రమార్కుల బండారం బయటపెట్టేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఆయా నిర్మాణాలకు నిబంధనలకు విరుద్ధంగా ఆస్తి పన్నులు వేసిన, విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన ఆయా విభాగాల సిబ్బందికి ఇప్పుడు కష్టాలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇంతకాలం నిరభ్యంతరంగా సాగిన ఈ దందాలో రాజకీయ నేతల పేర్లు చెప్పి బేరసారాలు కుదిర్చిన దళారుల పాత్ర వెలుగులోకి వచ్చే అవకాశాలు వున్నాయి.

జోనల్ కార్యాలయంపై తొలిసారి..

ఐదో జోన్ కార్యాలయం పరిధిలో అనేక ప్రభుత్వ స్థలాలు వున్నాయి. ఆ స్థలాల్లో అడ్డగోలు నిర్మాణాలు చేపట్టినా ఆస్తిపన్నులు వేసుకుంటూ పోతున్నారు. కానీ ఇప్పటివరకు ఏరోజు ఏసీబీ ఈ కార్యాలయంపై దృష్టిసారించలేదు. ఇంతకాలం చాపకింద నీరులా సాగిపోతున్న వ్యవహారాలన్నీ ఇప్పుడు ఎక్కడ వెలుగుచూస్తాయోనన్న భయం ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. తాజాగా అక్రమ నిర్మాణాలపై చేపడుతున్న విచారణ ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇద్దరు సస్పెన్షన్...

ఇదే జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారంలో ఇద్దరు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లను జీవీఎంసీ కమిషనర్లు గతంలో సస్పెండ్ చేశారు. ప్రవీణ్‌కుమార్ కమిషనర్‌గా వున్న సమయంలో ఒకరు, హరినారాయణ్ మరొకరిని సస్పెండ్ చేశారు. అయినప్పటికీ ఇక్కడి వ్యవహారాలు నిర్విఘ్నంగా చక్కబెట్టుకుంటూ పోతున్నారు. ఇదే టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఓ ఉన్నతాధికారిని పీసీపీఐఆర్‌కు పదోన్నతిపై పంపినా.. నేటికీ జీవీఎంసీలోనే కొనసాగుతుండడం వెనక అసలు రహస్యం ఏసీబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. మొత్తంగా ఐదో జోన్‌పై ఏసీబీ ఆరా మొదలవడంతో అన్నివిభాగాల ఉద్యోగుల్లో కలవరం మొదలైంది.

'అవినీతి అంతస్థులు'పై ఏసీబీ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో సిబ్బంది పరిశీలించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. ఇక్కడి నిర్మాణాలపై రెండు రోజులపాటు 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనాలకు స్పందించిన ఏసీబీ అధికారులు జీవీఎంసీ సిబ్బంది పాత్రపై విచారణ ప్రారంభించారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఇక్కడకు చేరుకున్న అధికారులు ముందుగా జోనల్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి అక్రమంగా నిర్మించిన భవనాల వద్దకు చేరుకున్నారు. ఆయా నిర్మాణాలకు సంబంధించిన స్థలాల పరిశీలనకు స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ వేణుగోపాల్‌ను పిలిపించారు. రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా వుడా సర్వే విభాగానికి సంబంధించిన అధికారులను పిలిపించి ఆయా స్థలాలు సర్వే చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన భవనాలు నాలుగింటిని చూసి పత్రాలు తనిఖీ చేశారు. భవన యజమానులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు సేకరించారు. ప్లాన్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫ్లోర్లకు దరఖాస్తు చేశారు? టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏ



జెడ్సీ సోమన్నారాయణ నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ



ఫీల్డ్ మ్యాప్‌లు పరిశీలిస్తున్న దృశ్యం

అభ్యంతరాలు చెప్పారు? ప్లాన్లు లేకుండా నిర్మిస్తున్నా..చర్యలు తీసుకోనందుకు ఎంత లంచంగా డిమాండ్ చేశారు? తదితర వివరాలు అడిగి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. గతంలో ఇక్కడ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఎవరు పనిచేసిందీ జెడ్సీ సోమన్నారాయణ, ఏసీపీ నాయుడు తదితరులను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, చైన్‌మన్ తదితరుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులు 'ఆంధ్రజ్యోతి'లో 'అవినీతి అంతస్థులు'పై కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో అధికారుల పాత్రపై విచారించేందుకు వచ్చినట్టు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని భవనాలను పరిశీలించి అందరి నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేసినట్టు చెప్పారు. గతంలోనే ప్రారంభమైన ఆయా నిర్మాణాల్లో అప్పుడు పనిచేసిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాత్రపైనా లోతుగా విచారిస్తామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. ఏసీబీ దాడులతో 'ఆంధ్రజ్యోతి' కథనాలపై విస్తృత చర్చ జరిగింది. స్థానికంగా కలకలం రేపింది.

స్టీల్‌ప్లాంట్ ఎస్‌ఎంఎస్-1లో ప్రమాదం

- 150 టన్నుల ద్రవపు ఉక్కు నేలపాలు

ఉక్కుటౌన్‌షిప్ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్ (ఎస్‌ఎంఎస్)-1లో బుధవారం 150 టన్నుల ద్రవపు ఉక్కు నేలపాలైంది. విభాగంలో కన్వర్టర్ నుంచి సీసీడీ (కంటిన్యూస్ కాస్టింగ్ డిపార్ట్‌మెంట్)కి లాడిల్‌లో 150 టన్నుల ద్రవపు ఉక్కు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ హుక్ నుంచి లాడిల్ జారిపడిపోవడంతో అందులో వున్న ద్రవపు ఉక్కు కిందనున్న ట్రాక్‌పై పడిపోయింది. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కార్మిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని ప్రయాణికుడి మృతి



విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి: విశాఖ రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి గుర్తుతెలియని ప్రయాణికుడు మృతి చెందాడు. ఉత్తర భారత ప్రాంతానికి చెందిన ఇతని పూర్తి వివరాలు తెలియరాలేదు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఇతను గుండెపోటుతో మృతి చెందాడు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విఘ్నేశ్వరాయ.. మట్టి రూపాయ..

పర్యావరణ పరిరక్షణపై నేడు చాలా మందికి అవగాహన కలిగింది. తొలుత ఎకో ఫ్రెండ్లీ వారు పర్యావరణ హిత మట్టి గణపతులను మలిచి పంపిణీ చేసేవారు. అప్పటి నుంచి ఏటా మట్టి గణపతులకు పూజలు చేసే విధానం పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది స్వచ్ఛంద సంస్థలతో పాటు నగరంలోని చాలా విద్యా సంస్థలు మట్టి గణపతులను తయారు చేసి పంపిణీ చేస్తున్నాయి. పాఠశాలల్లో చిన్నారులు మట్టి గణపతులను అందమైన ఆకృతుల్లో తయారు చేసి ఔరా...అనిపిస్తున్నారు. చిట్టి చేతుల గట్టి ప్రయత్నాన్ని అభినందిద్దామా మరి..





మట్టి గణపతి ప్రతిమలతో విద్యార్థులు

ఎంవీపీకాలనీ: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టిని మహాగణపతిగా మల చడానికి విద్యార్థులు, పెద్దలు ఆసక్తి చూపిస్తు న్నారు. ఇది మంచి పరిణామం. ప్రతిమను తయారుచేయడానికి బంకమన్ను మంచిది. మట్టికి ఆకారం తెచ్చేందుకు నీళ్లు కలపవద్దు. బంకమన్ను ముద్దను తీసుకుని కూరగాయలు తరిగే చాకుతో గాని, టూత్‌పిక్‌తోగాని, ఇన్‌స్ట్రుమెంట్ బాక్స్‌లోని విభాగిని(డివైడర్)తో గాని, మనకు అందుబాటులో ఉండే వస్తువులను మాత్రమే వినియోగించి, కావలసిన ఆకారం కోసం ప్రయత్నించాలి. గణపతి బొమ్మ చేసేం దుకు పెద్ద పొట్ట, తొండం, చేటల్లాంటి చెవులు తదితర అంగాలను గుర్తు చేసుకోవాలి. అప్పుడు ఊహకు తగిన రూపం తెచ్చేందుకు ప్రయత్నం చేయాలి. వినాయకుడంటే తప్పనిసరిగా ఎలుక ఉండాలి కాబట్టి గణపతి బొమ్మకు తగిన సైజులో మూషికాకారం చేయాలి. ఈ విధంగా ఊహల్లో ఉన్న రూపాన్ని తీసుకు రావాలి. మన చేతిలో తయారైన మహాగణపతి అందంగా ఉండాలంటే ఆకర్షణీయమైన రంగులు ఉండాలనే అపోహ అందరిలోనూ ఉంటు ంది. కానీ అవి పర్యావరణానికి హాని చేస్తాయి. అందుకే రంగుల జోలికి పోకూడదు. ప్రతిమలో దేహానికి పచ్చ రంగు వేయాలనుకుంటే అందుబా టులో ఉన్న ఆకులను కోసి, వాటి రసం తీసి బొమ్మకు రాస్తే పచ్చని శరీర చాయ తీసుకు రా వచ్చు. వినాయకుడి వస్త్రాలు తెల్లగా ఉండాలంటే వరిపిండి, పచ్చగా ఉండాలనుకుంటే పసుపు అద్దాలి. వస్త్రాలు ఎర్రగా రావాలంటే ఎర్రమట్టిని ఉపయోగించవచ్చు. కుంకుమ ఉపయోగించినా ఎర్ర వస్త్రాలు సిద్ధమవుతాయి. వినాయకుడికి నైవేద్యంగా లడ్డూ కావాలనుకుంటే మట్టి ఉండలకు పసుపు, కుడుములు కావాలనుకుంటే మట్టి ఉండలకు వరిపిండి రాస్తే అవి సిద్ధమవు తాయి. ఈ విధంగా పర్యావరణానికి ఏ మాత్రం హానికరం కాని మహా గణపతిని మనం మలచు కోవచ్చు.

పర్యావరణ హితం..వినాయకపూజ



మనం చేసే ప్రతి పూజలో, శుభకార్యంలో ముందుగా పసుపుతో వినాయకుడిని చేసి పూజిస్తాం. నిమజ్జనం అనేది మానవులకు ఉపయోగపడేలా ఉండా లే తప్ప జీవులకు అపకారం తలపెట్టేదిగా ఉండకూడదు. మన పూర్వీకులు రంగులు లేకుండా పసుపు, కుంకుమ లతో ప్రతిమలను అలంకరించేవారు. పర్యావరణానికి మేలు చేసే ఇటువంటి పద్ధతులను మనమూ అనుసరించాలి.

-వి.ప్రియాంక, పదో తరగతి

వినాయకుడు...పర్యావరణ హితుడు



వినాయక చవితి పూజా విధానం ప్రతి ఒక్కరిలో ప్రకృతి పట్ల అవగా హన కల్పించేదిగా ఉంటుంది. వినాయక చవితి పూజ చేసే విధానాన్ని నిశి తంగా గమనిస్తే పూజలోని పర్యావరణ ప్రాధాన్యం తెలుస్తుంది. మట్టి నుంచి ఉద్భవించిన మొక్కలు, వాటి ఆకులు, వాటి వల్ల జీవకోటికి కలిగే ఉపయోగాలు తెలుసుకోవాలనిపిస్తుంది. పూజలో ఉపయోగించే 21 రకాల పత్రాలు, పూజలో వినాయకునికి నివేదించే ఫలాలు, నైవేద్యాలు పర్యావరణ ప్రాధాన్యం కలిగి ఉంటాయి. వినాయక పూజ విద్యార్థులకు ప్రత్యేక పాఠాలను నేర్పుతుంటాయి.

-వై.రేణుక, పదో తరగతి

రసాయన విగ్రహాలు వినియోగించొద్దు



రసాయనాలతో కూడిన రంగులు వేసిన విగ్రహా లను పూజకు వినియోగించకూడదు. చెరువుల్లో, నదుల్లో, సముద్రంలో ఆ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల రంగుల్లోని విషపూరిత రసాయనాలు నీటిలో కలుస్తున్నాయి. దీని వల్ల నీటి కాలుష్యం పెరుగు తోంది. ఫలితంగా అనేక జీవులు చనిపోతున్నాయి. ఆ నీటిలోని చేపలను ఆహారంగా తీసుకుంటున్న మానవుడు అనేక రోగాల బారిన పడుతున్నాడు. మట్టితో వినాయక విగ్రహాలను వాడడం ద్వారా పర్యావరణ హాని జరగదు. -జి.దినేష్, ఎనిమిదో తరగతి

మార్కెట్‌లోకి నెక్స్ట్ జెన్ వెర్నా



మ్యాంగో హ్యుండాయ్ షోరూమ్‌లో నూతన కారును ఆవిష్కరిస్తున్న వెంకట్ తదితరులు



లక్ష్మీ హ్యుండాయ్ షోరూమ్‌లో నెక్స్ట్ జెన్ వెర్నా కారును ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

అక్కయ్యపాలెం: హ్యుండాయ్‌లో సరికొత్త ఐదో జనరే షన్ వెర్నాను నగర మార్కెట్లోకి మ్యాంగో హ్యుండాయ్ షోరూమ్‌లో రవాణాశాఖ ఉప కమిషనర్ ఎస్.వెంకటేశ్వ రరావు బుధవారం పోతినమల్లయ్యపాలెంలోని షోరూ మ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాంగో హ్యుండాయ్ ఎండీ గోలి వెంకట్ మాట్లాడుతూ ఈ నెక్స్ట్ జెన్ వెర్నా పెట్రోల్ మోడల్ ధర రూ.7.99 లక్షలు, రూ.22.23 లక్షల శ్రేణిలో, డీజిల్ మోడల్ ధర రూ.9.19 లక్షలు, 12.61 లక్షల శ్రేణిలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ ధరలు తొలి ఇరవైవేల మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. మ్యాంగో హ్యుండాయ్ సేల్స్ హెడ్ కుమార్‌రాజ, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ హ్యుండాయ్ షోరూమ్‌లో...

సీతంపేట: రామాటాకీస్ రోడ్డులో గల లక్ష్మీ హ్యుండాయ్ షోరూమ్‌లో నెక్స్ట్ జెన్ వెర్నా కొత్త మోడల్ కారును మార్కెట్‌లో విడుదల చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కారును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లక్ష్మీ హ్యుండాయ్ కారు షోరూమ్ మంచి కారులను అందిస్తోందన్నారు. షోరూమ్ ఏరియా మేనే జర్ కె.నరేన్ మాట్లాడుతూ ఈ కారును సూపర్ బాడీ స్ట్రక్చర్‌తో నిర్మించినట్లు తెలిపారు. డీజిల్, పెట్రోల్ రెండు డిజైన్‌లో కారు అందుబాటులో ఉందన్నారు. కా ర్యక్రమంలో ఆపరేషన్ హెడ్ ఎం.ప్రసాద్‌బాబు, డీజీఎం సెల్స్ డేవిడ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మేరీటైమ్ జాతీయ సదస్సు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తూర్పు నౌకాదళం యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన రెండు రోజుల మేరీటైమ్ జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. ఈ సదస్సుకు భారత నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ సునీల్ లాంబా, పూర్వ ప్రధానాధికారి ఆర్‌కే ధోవన్‌లు హాజరై వారి అనుభవాలు, సూచనలు వెల్లడించారు. సదస్సుకు తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ హెచ్‌సీఎస్ బిస్త్ సారథ్యం వహించగా, బుధవారం 'మేరీటైమ్ రీజనల్ డైనమిక్స్' అనే అంశంపై నిపుణులు చర్చించారు.



సదస్సులో పాల్గొన్న నేవీ అధికారులు

నగరంలో వర్షం



విశాఖపట్నం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): నగరంలో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్క పోత, ఎండ తీవ్రత కొనసాగింది. కోస్తాపై ఉపరితల ఆవర్తనం వుండడంతో సాయం త్రానికి మేఘాలు ఏర్పడి ఉరుములు, పిడుగులతో వర్షం కురిసింది. సాయం త్రం పూట పాఠశాలలు, కార్యాలయాల నుంచి ఇళ్లకు వచ్చేవారు తడిసి ముద్ద య్యారు. నగరంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. వాల్తేర్‌లో ఒక సెంటీమీటరు వర్షపాతం నమోదైంది.

గణపతికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: అల్లిపురం నేరేళ్లకోనేరు సిరి వినాయకుడికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న సౌభాగ్య గణపతి ఆలయంలో కొలువు తీరిన వినాయకుడికి వేకువ జాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషే కాలు జరిపారు. బుధవారం స్వామి వారి కి ప్రీతికరమైన రోజు కావడంతో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు.

అలరించిన సంగీత విభావరి



గీతాలు ఆలపిస్తున్న గాయకులు

విశాఖకల్చరల్: నీలి మేఘాలలో...గాలి కెరటాలలో, ఆకాశం ఏనాటిదో అనే శీర్షికా గానంతో కళాభారతి ఆడిటోరియంలో బుధవారం సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంచూరి యన్ యూనివర్సిటీ వీసీ జీఎస్‌ఎన్ రాజు, స్టీల్‌ప్లాంట్ పూర్వ ఎండీ వై.శివసాగరరావు, చిన్నమ్మ, కొసనా, అధ్యక్షుడు గిరిజా శంకర్ పాత్రో తది తరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గాయకులు ఆలపించిన గానాలు అబ్బురపరిచాయి. ఆకాశం ఏనాటిదో... ప్రియతమ రాగాలు, పలకరించు ప్రణయమా... కొండమీది చందమామ.. అందానికి అందం ఈ పుత్తడి బొమ్మ..చినుకులా రాలి తదితర పాటలకు మంచి స్పందన లభించింది. గాయకులు సూర్యప్రభ, జగదాంబ, సత్యశ్రీ, శ్రీనివాస్ ప్రియ, వీరా స్వామి, చరణ్ సత్యవతి ఖాన్ అద్భుతంగా ఆలపించారు. సోమేష్, గౌరీపతి, కరుణ ప్రసాద్, అప్పలరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, పైడి రాజు వాయిద్య సహకారం అందించారు.

కంట్లో కారం చల్లి రూ.1.2 లక్షల దోపిడీ

సింహాచలం : విధులు ముగించుకుని ఇంటికి చేరుతుండగా ఓ వ్యక్తి కంట్లో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కారం కొట్టి అతడి వద్దనున్న రూ.1.2 లక్షలను దోచుకున్నారు. సింహాచలంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

సింహాచల గ్రామం బంగారుతల్లి అమ్మవారి ఆలయానికి చేరువలో నివాసం ఉంటున్న రావి కామేశ్వరరావు బాజీ జంక్షన్‌లోని విజయబార్ అండ్ రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. ఆయన విధులు ముగించుకుని సోమవారం రాత్రి సుమారు 11.30 సమయంలో సింహా చలం ఆర్టీసి కాంప్లెక్స్ సమీపంలో ఆటో దిగి తమ ఇంటికి సమీపంలోకి చేరుతుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి కళ్లలో కారం చల్లారు. మెడ వంచి ప్యాంటు జేబులో ఉన్న రూ.1.2 లక్షలను దోచుకున్నారు. కొంతసేపటికి కామేశ్వరరావు తేరుకునే సరికి ఎవరూ కనిపించకలేదు. దీనిపై బాధితుడు కామేశ్వరరావు గోపాలపట్నం పోలీసు లకు ఫిర్యాదు చేశారు. సీఐ వైకుంఠరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హాంగ్జ్(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్తాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్తాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్తాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృత పర్కిన్ డి) అరుంధతీరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝరియా ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బీసీపీఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బీసీపీఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబీఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బీ/ ఎల్ఎల్ఎం/ బీటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బీసీసీ

ఎన్‌బీసీసీ ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

జాడ లేని బడా కంపెనీలు!

... మొదటి పేజీ తరువాయి

విలువైన భూములు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా కార్యకలాపాలు ప్రారంభించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నాయి.

రాష్ట్రంలో ఐటీని ఎలాగైనా అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ భావిస్తున్నారు. అందుకనుగుణంగా ఆసక్తి చూపుతున్న చిన్న కంపెనీలను ప్రోత్సహిస్తున్నారు. వారికి రాయితీ ధరలపై ప్లగ్ అండ్ ప్లే సౌకర్యం సమకూర్చి, ఇన్సెంటివ్‌లు ప్రకటించి ఉపాధి అవకాశాలు లభించేలా చేస్తున్నారు. అందులో భాగంగానే గత ఏడాది సీతమ్మధారలోని వుడా వాణిజ్య సముదాయంలో ఎనిమిది ఐటీ కంపెనీలను ప్రారంభించి 600 మందికి ఉపాధి కల్పించారు. మళ్లీ ఎనిమిది నెలల తరువాత ఇప్పుడు మరో భవనం అద్దెకు తీసుకొని అందులో ఇంకో ఎనిమిది కంపెనీలకు అవకాశం కల్పించారు. వాస్తవానికి ఈ కంపెనీలన్నీ జూన్‌లోనే టెక్ మహీంద్రా భవనంలో కార్యకలాపాలు ప్రారంభించేశాయి. అప్పట్లోనే వీటిని ప్రారంభించాలనుకున్న ఐటీ మంత్రి అనివార్య కారణాలతో వాయిదా వేశారు. ఇప్పుడు వాటికి ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఈ భవనానికి తాజాగా "టెక్ హబ్"గా నామకరణం చేశారు. లక్షకు పైగా చ.అ. విస్తీర్ణం కలిగిన ఈ భవనంలో వెయ్యి సీటింగ్ సామర్థ్యం సమకూర్చారు. రెండు షిఫ్టుల్లో పనిచేస్తే రెండు వేల మంది విధులు నిర్వహించవచ్చు. ఏడు అంతస్థులను ఇందులో ఉపయోగించుకుంటున్నారు. ఏ ఫ్లోర్‌కు ఆ ఫ్లోర్‌లో సమావేశ మందిరాలు, కేఫ్‌టేరియాలు, రిలాక్స్ లాంజ్ ఏర్పాటుచేశారు. ఆగస్టు 20వ తేదీ నాటికి ఇక్కడ ఎనిమిది కంపెనీలకు 771 సీట్లు కేటాయించారు. ఆ కంపెనీలు 790 మందికి ఉపాధి కల్పించాయి. వీరంతా ఈ ప్రాంతానికి చెందిన వారే. రెండు నెలలుగా ఇక్కడే పనిచేస్తున్నారు. ఇవే కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి మరో 700 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చాయి.

విప్రో సంగతేంటి?

విప్రో కంపెనీ ఇదే టెక్ మహీంద్ర ఎదురుగా 7.5 ఎకరాలు తీసుకొని పదేళ్లు దాటింది. కేవలం 200 మందికి బీపీఓ ఉద్యోగాలు తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదు. భారీ భవంతి నిర్మించి ఖాళీగా వుంచుకుంది. భూమిని వెనక్కి తీసుకుంటామని భయపెడితే నాలుగు ఎకరాల్లో ఐటీ ఆర్థిక మండలి ఏర్పాటు చేస్తామనే ప్రతిపాదన మూడేళ్ల క్రితం తెరపైకి తెచ్చింది. అది ఇప్పటివరకూ కార్యరూపం దాల్చలేదు. ఇదే విప్రోతో సమానంగా భూమి తీసుకున్న సత్యం భవనం నిర్మించి రెండు వేల మందికి ఉపాధి కల్పించింది. ఆ తరువాత యాజమాన్యం టెక్ మహీంద్రా చేతికి రావడంతో మరో భవనం నిర్మించింది. ఇప్పుడు అదే భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వానికే అద్దెకు ఇచ్చింది. విప్రోను కూడా భవనం అద్దెకు ఇవ్వాలని ఐటీ అధికారులు కోరారు. యాజమాన్యం తిరస్కరించింది. తమకు అవసరమని, కార్యకలాపాలు విస్తరిస్తామని పేర్కొంది. విశాఖలో ఐటీని విస్తరించడానికి విప్రో ఎందుకు వెనకడుగు వేస్తున్నదో కారణాలు తెలుసుకోవాలి. పెద్ద కంపెనీలను తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. విశాఖలో ఐటీ అభివృద్ధికి దోహదం చేసే వాతావరణం వుంది. మానవ వనరులు వున్నాయి. మౌలిక వసతులే ముఖ్యం. రుషికొండ ఐటీ పార్క్‌కి ఇప్పటికీ పూర్తిస్థాయిలో వసతులు లేవు. కాపులుప్పాడలో ఐటీ లేఅవుట్ వేస్తామని ప్రకటించి ఆరు నెలలైంది. దీనిపై జిల్లాస్థాయిలో సమీక్షించే నాథుడే లేడు. రుషికొండలో మిలీనియం టవర్ నిర్మాణం పనులు వేగంగా సాగడం లేదు. ఐటీ కంపెనీలకు ఇస్తామన్న ఇన్సెంటివ్‌లు ఏళ్లు గడుస్తున్నా మంజూరుచేయడం లేదు. హుద్‌హుద్ సమయంలో ప్రకటించిన రాయితీలను సైతం ఇవ్వడం లేదు. కొత్త కంపెనీలకు ఎలా రెడ్ కార్పెట్ వేస్తున్నారో, ప్రస్తుతం వున్న కంపెనీలను నిలుపుకోవడం కూడా అంతే ముఖ్యం. కంపెనీ ఒకసారి ఏర్పాటుచేస్తే నడిచిపోవడానికి ఇది ఇతర రంగాల్లాంటిది కాదు. నిత్యం మార్కెట్‌లో పోటీ పడుతూ కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టులు తెచ్చుకోగలిగిన వారే వాటిని కొనసాగించగలరు. ఏ మాత్రం వెనుకబడినా కంపెనీని మూసుకోవలసిందే. అదే జరిగితే ఉద్యోగాలన్నీ పోతాయి. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని విశాఖలో ఐటీ అభివృద్ధికి పటిష్ఠమైన చర్యలు చేపట్టాల్సి వుంది. అందుకు అవసరమైన చర్చలు అమరావతిలో కాకుండా ఇక్కడ జరిగితేనే విజయవంతమవుతాయి.

టెక్ హబ్ కంపెనీలు

కంపెనీ పేరు	ఇచ్చిన సీట్లు	కల్పించిన ఉపాధి	మొత్తం ఇచ్చే ఉద్యోగాలు
ఎపెక్స్ కంటెంట్ సొల్యూషన్స్	90	163	366
వెంచర్ ఆఫ్‌షోర్ ఇన్ఫోమేట్రిక్స్	58	60	150
ఐడీఏ ఆటోమేషన్	148	94	150
జీవా డిజిటల్ సర్వీసెస్	85	10	120
అవ్య ఇన్వెంట్రాక్స్	62	33	60
వర్చువల్ గార్డ్ సర్వీసెస్	164	343	498
అమ్‌జూర్ ఇన్ఫోటెక్	134	80	150
విస్మయ	30	7	30
మొత్తం	771	790	1524

నేడు మంత్రి లోకేష్ రాక

... మొదటి పేజీ తరువాయి

రోడ్డు మార్గంలో బయలుదేరి 7.40 గంటలకు పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి 8.10 గంటలకు బయలుదేరి 8.25 గంటలకు నోవాటెల్ హోటల్‌కు వస్తారు. పది గంటల వరకు టైమ్స్ ఆఫ్ ఇండియా రీలాంచింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు. పది గంటలకు బయలుదేరి టెక్ మహీంద్ర సర్వీసెస్ లిమిటెడ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సైబర్ టవర్‌కు చేరుకుంటారు. 10.15 గంటల నుంచి 12.45 గంటల వరకు పలు ఐటీ కంపెనీలను ప్రారంభిస్తారు. 12.45 గంటలకు సైబర్ టవర్ నుంచి పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం. అనంతరం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో చర్చిస్తారు. మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో సమావేశమవుతారు. ఏపీఈఐటీఏ సీఈవో తిరుమలరావు ఆధ్వర్యంలో 4 గంటల నుంచి 5 గంటల వరకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో చర్చిస్తారు. ఐదు నుంచి ఏడు గంటల వరకు పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుని 7.45 గంటలకు గెస్ట్‌హౌస్ బయలుదేరి 8.10 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. 8.40 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళతారు.

పక్కాగా ప్రభుత్వ పథకాలు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశం
- వివిధ శాఖల పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- జిల్లాలో అభివృద్ధి పనుల ప్రగతిని వివరించిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



వీడియో కన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉన్నతాధికారులు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ, అటవీ, పర్యావరణ, రహదారులు, భవనాలు, పరిశ్రమలు, మైన్స్, జియాలజీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ప్లానింగ్, వైద్య, ఆరోగ్యశాఖల పనితీరును కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంటర్లలో సెప్టెంబరు 8వ తేదీ వరకు అమలు చేయాలన్నారు. ఫారం పాండ్‌లు, స్వచ్ఛభారత్, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, తాగు నీరు, మరుగుదొడ్ల పనులపై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని పనులు పూర్తి చేసేందుకు గడువు నిర్ధేశించుకోవాలన్నారు. మహాత్మాగాంధీ కన్వర్జెన్సీ పనులు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తట్టు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 50 శాతం, గిరిజన ప్రాంతంలో 70 శాతం పూర్తయినట్టు చెప్పారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, సీసీ రోడ్ల పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కళ్యాణచక్రవర్తి, హౌసింగ్ పీడీ ప్రసాద్, సీపీవో రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

- ఉదయం 10:30 గంటలకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద పౌరహక్కుల సంఘం గోడ పత్రిక ఆవిష్కరణ
- ఉదయం 8:30 గంటలకు సంపత్ వినాయగర్ ఆలయం వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం
- ఉదయం 10 గంటలకు టెక్ మహేంద్రలో ఐటి మంత్రిచే పది కంపెనీలు ప్రారంభం
- మధ్యాహ్నం 3 గంటలకు పోర్టు గెస్ట్‌హౌస్‌లో ఐటీ మంత్రి నారా లోకేష్ సమీక్షా సమావేశం
- సాయంత్రం 6:30 గంటలకు టీఎల్ఎన్ సభాహాల్‌లో నటనా తరగతుల శిక్షణ ముగింపు కార్యక్రమం
- సాయంత్రం 6:30 గంటలకు వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో మట్టి వినాయక విగ్రహాలు ఉచిత పంపిణీ కార్యక్రమం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
గురువారం 24 ఆగస్టు 2017



తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 22 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 22 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 22 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 24న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 24, 25, 26, 27, 28, 30, 31, సెప్టెంబరు 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 19 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.7	26.5
విమానాశ్రయం	34.2	25.2

శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30 గంటలకు 80, ఎయిర్‌పోర్టులో 77, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 84, ఎయిర్‌పోర్టులో 100 శాతంగా నమోదైంది.





ప్రారంభించిన కొద్ది కాలంలోనే సేవలకు విస్తృత ఆదరణ

రైతులకు ప్రత్యేక రాయితీ

త్వరలో కార్గో రవాణా సైతం

ప్రగతిపథంలో ఆర్టీసీ పార్శిల్ సర్వీస్

- డోర్ డెలివరీకి ఏర్పాట్లు పూర్తి

రూ.2 లక్షల నుంచి రూ. 24 లక్షలకు పెరిగిన నెలవారీ ఆదాయం

ద్వారకా బస్‌స్టేషన్ : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) ప్రగతి మార్గంలో పరుగులు తీస్తున్నది. చిన్నచిన్న పార్శిల్స్ రవాణా నుంచి భారీ మొత్తంలో కార్గోను రవాణా చేసే స్థాయికి ఎదిగింది. ద్వారకా కాంప్లెక్సులో ఒక్క కౌంటర్‌తో ప్రారంభమైన పార్శిల్ రవాణా ఇప్పుడు జిల్లాలో పది కౌంటర్ల ద్వారా అన్ని రకాల వస్తువులను రవాణా చేయగలుగుతున్నది.

గత ఏడాది జూన్ ఒకటిన ప్రారంభమైన పార్శిల్ సర్వీస్ అంచెలంచెలుగా వృద్ధి చెంది ఇప్పుడు అనూహ్య స్థాయిలో ఆర్టీసీకి ఆదాయాన్ని అందిస్తుండడం విశేషం. పార్శిల్ సర్వీస్ ప్రారంభ దశలో నెలకు రెండు లక్షల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చేది. ఇప్పుడు నెలకు రూ. 24 లక్షలకు చేరింది. పార్శిల్ రవాణా రంగంలో వినియోగదారులకు మరింతగా చేరువ కావాలన్న ఉద్దేశంతో పది గూడ్స్ ట్రక్కులను సమకూర్చుకుంది. త్వరలో కార్గో సర్వీసులు ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నది.

పార్శిల్ బుకింగ్ కేంద్రాలు

ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం జిల్లాలో పది పార్శిల్ బుకింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ద్వారకా బస్‌స్టేషన్, ఊర్వశి జంక్షన్, మద్దిలపాలెం, మర్రిపాలెం, ఎన్‌ఏడీ కొత్తరోడ్డు, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు, దేవరాపల్లి ప్రాంతాల్లో ఉన్నాయి. హనుమంతువాక, పాత పోస్టాఫీస్ ప్రాంతాల్లో త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

సత్వర రవాణా

కి.మీ.	డెలివరీ సమయం
50లోపు	ఒక గంట
100	రెండు గంటలు
150	మూడు గంటలు
200	నాలుగు గంటలు
300	ఐదున్నర గంటలు
300కు పైన	ఒక రోజు

భద్రతకు ప్రాధాన్యం

పార్శిల్ రవాణాలో అత్యంత భద్రతకు ప్రాధాన్యమిస్తున్నామని ఆర్టీసీ కమర్షియల్ విభాగం అధికారులు తెలిపారు. పార్శిల్‌లో ఉన్న మెటీరియల్‌ను స్కాన్ చేయడంతో మొదలుకొని, పార్శిల్ బుక్ చేసే ఖాతాదారుడి ఫోటో తీయడం వంటి పార్శిల్ బుకింగ్ కేంద్రాల్లో ఆటోమేటిక్‌గా జరిగి పోతాయి. ఇందుకోసం కెమెరా కంట్రోల్ సిస్టమ్ అనుసంధానం చేశారు. అలాగే పార్శిల్ డెలివరీ ఇచ్చే సమయంలో కూడా పార్శిల్ తీసుకున్న వ్యక్తి ఫోటో ఈ సిస్టమ్‌లో అప్‌లోడ్ అవుతుంది. అలాగే పార్శిల్ బుక్ చేసిన వ్యక్తికి, పార్శిల్ చేరాల్సిన వ్యక్తికి.. పార్శిల్ బుక్ చేసిన విషయం, సమయం, అలాగే డెలివరీ ఇచ్చే సమాచారం, సమయం ఎస్‌ఎంఎస్ రూపంలో సమాచారం చేరుతుంది.

అన్ని ప్రాంతాలకు రవాణా

రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ఒడిశాలోని సుంకి, దామంజోడి, సునాబెడ, జైపూర్, కోరాపుట్, ఇంద్రావతి, బైలదిల్లా, ఔరంగాబాద్, ఒనకఢిల్లీ, మల్కన్‌గిరి, పర్లాకిమిడి ప్రాంతాలకు పార్శిల్ రవాణా సౌకర్యం ఉంది.

రవాణా చార్జీలు..

ఇతర పార్శిల్ రవాణా సంస్థల రవాణా చార్జీలతో పోలిస్తే ఆర్టీసీ పార్శిల్ రవాణా చార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

దూరం (కి.మీ.)	25 కిలోల వరకు	26 నుంచి 50 కిలోలు వరకు
50 వరకు	రూ. 30	రూ. 50
100	రూ. 35	రూ. 55
150	రూ.40	రూ. 75
200	రూ.55	రూ, 100
300	రూ.65	రూ. 120
301 నుంచి ఆపై	రూ. 80	రూ. 150



రైతులకు ప్రత్యేక రాయితీ

రైతులు తమ పంటలను ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి, పల్లెల నుంచి పట్టణాలకు తరలించేందుకు ప్రత్యేక రాయితీ ఉంటుంది. రైతు తాను ఉండే ప్రాంతం నుంచి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి తన పంటలను తరలించేందుకు ఆర్టీసీ పార్శిల్ రవాణా సేవలు వినియోగించుకునేందుకు సిద్ధపడితే.. రైతు పొలం లేదా ఇంటి నుంచి సరుకును సమీప ఆర్టీసీ బస్‌పాయింట్‌కు ఉచితంగా రవాణా చేస్తారు. అయితే ఈ దూరం పది కిలోమీటర్లకు మించిరాదు. అలాగే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటి వాటిని వెంటనే రవాణా చేసేందుకు తగిన ఏర్పాట్లు ఉన్నట్టు ఆర్టీసీ కమర్షియల్ విభాగం అధికారులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు వెళ్లే ప్రతి చోటకు రవాణా సదుపాయం అందిస్తాం



పార్శిల్ రవాణా విషయంలో సత్వర సేవలు అందించేందుకు ఆర్టీసీ వివిధ రకాల వాహనాలు సమకూర్చుకుంటున్నది. ఇప్పటికే పది ట్రక్కులు సమకూర్చుకోవడం జరిగింది. మరో నెల రోజుల్లో కార్గో గూడ్స్ వాహనాలు పది అందుబాటులోనికి రానున్నాయి. ఇప్పటి వరకు కిలోల లెక్కన సరుకు రవాణా చేశాం. ఇక నుంచి టన్నుల లెక్కన కూడా రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ఇంతవరకు రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాలకు మాత్రమే పార్శిల్ రవాణా సేవలు అందించాం. ఇక నుంచి ఆర్టీసీ బస్సు వెళ్లే అన్ని ప్రాంతాలకు పార్శిల్ రవాణా సేవలు విస్తరిస్తాం. ఉత్తరాలు మొదలుకొని కార్గో వరకు రవాణా చేస్తాం.

- ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్), విశాఖ రీజియన్

అప్పన్నను దర్శించుకున్న నందమూరి వసుంధర



కప్పస్తంభం వద్ద ప్రార్థనలో వసుంధర

సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహస్వామిని బుధవారం ఉదయం టాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర, కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నందమూరి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న వసుంధర తదితరులు అంతరాలయంలో పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు ఆశీర్వచనాలు, అధికారులు స్వామివారి ప్రసాదాలను వసుంధరకు అందజేశారు.

మొసలికి 13 పిల్లలు

ఆరిలోవ : ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో గల మూడు బురదనీటి మొసలి వంద గుడ్డలను రెండు నెలల కిందట పెట్టింది. వీటి కేవలం 13 పిల్లలు మాత్రమే ఇప్పటి వరకూ గుడ్ల నుంచి వచ్చాయి. మరికొన్ని గుడ్ల నుంచి పిల్లలు రావాల్సి ఉందని జూ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ 13 మొసలి పిల్లలను జూ సిబ్బంది ప్రత్యేక కంచెలో ఉంచి భద్రంగా పరిరక్షిస్తున్నారు. వీటికి రోజూ కీమాను ఆహారంగా అందిస్తున్నారు. తల్లి మొసలి కూడా పిల్లల పరిరక్షణపై అప్రమత్తంగా ఉంటున్నది. ఏ చిన్న అలికిడి వినిపించినా నీటి మడుగు నుంచి బయటకు వస్తున్నది.

26న రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సదస్సు

జగదాంబ సెంటర్: అఆ (అంబేడ్కర్ ఆలోచన) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల, మేధావుల సదస్సు ఈనెల 26న నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. బీఏకే చాంబర్స్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'చలో కాకినాడ' పోస్టర్ ఆవిష్కరించారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కాకినాడ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో 26న ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభ మవుతుందన్నారు. సదస్సులో న్యాయవాదుల సమస్యలు చర్చించి కేంద్రానికి నివేదిక పంపుతామన్నారు. న్యాయవాదులు సత్యనారాయణ, పద్మజ, బి.చిన్నారావు, పీవీ చలపతి, పి.పద్మనాభం, జేఎస్ రామకృష్ణ, వీవీఎల్ కోటీశ్వరరావు, ప్రసన్నకుమారి, కుంచె మధు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

- **పూర్తిగా ధ్వంసమైన ఆరిలోవకు వెళ్లే రోడ్డు**

సాయిబాబా గుడి నుంచి ఆరిలోవకు వెళ్లే రోడ్డు పూర్తిగా పాడయింది. ఈ రోడ్డులో అనేక చోట్ల పెద్ద గోతులు పడ్డాయి. అందులో మురుగునీరు, వర్షం నీరు నిలిచి ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా అంచులు కొట్టుకు పోయాయి. రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిమార్లు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభానికి రెండుసార్లు విజ్ఞప్తి చేశాం. గ్రామసభల్లో కూడా వినత పత్రాలు అందజేశాం. సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- టి.చంద్రరావు, ఆరిలోవ

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ


విగ్రహాలు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు

ఆరిలోవ: గ్రేటర్ రెండోవార్డు మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు తోటగరువులోని తన కార్యాలయంలో బుధవారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. అనకాపల్లి నుంచి దాదాపు రెండువేల విగ్రహాలను తెప్పించి స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, అందులో భాగంగానే ప్రజల్ని చైతన్య పరిచేందుకు విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే హనుమంతవాక జంక్షన్ సమీపంలోని విజయదుర్గాల కాలనీలో కాలనీ సంఘం వారు స్థానికులు 200 మందికి మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

ఘనంగా గురుపూజా మహోత్సవం


చిట్టబ్బాయికి నివాళులర్పిస్తున్న ఏసీ మూర్తి, ఇతర సిబ్బంది

పెదవాల్తేరు: కరకచెట్టు పోలమాంబ ఆలయంలో ప్రఖ్యాత నాదస్వర కళాకారుడు దివంగత దోమాడ చిట్టబ్బాయి శిష్యబృందం బుధవారం గురుపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నాదస్వర కళాకారుల నిర్వహించిన కచేరీ అలరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో విశేష కీర్తిప్రతిష్ఠలు ఆర్జించిన చిట్టబ్బాయిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.వి.రాజశేఖర్, పి.వి.వి.సత్యనారాయణ, ఎం.వెంకటరెడ్డి, దోమాడ లక్ష్మీకాంతం, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.1

స్వల్ప జాగ్రత్తలతో నులిపురుగుల నివారణ

మద్దిలపాలెం: చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే నులిపురుగుల సమస్యను నిర్మూలించవచ్చునని గీతం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.విజయలక్ష్మి తెలిపారు. మద్దిలపాలెంలో డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపిస్తుందని, రక్తహీనత, కడుపునొప్పి ఉంటుందన్నారు. చిన్నచిన్న జాగ్రత్తలు విస్మరించడం వల్లే చాలామంది సమస్య బారిన పడుతుంటారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.చంద్రశేఖర్, అధ్యాపకులు దుర్గాప్రసాద్, సిహెచ్.లలిత పాల్గొన్నారు.

భారీ వర్షానికి జలమయమైన రోడ్లు


గెడ్డను తలపిస్తున్న ఆరిలోవకు వెళ్లే రోడ్డు, తోటగరువు వంతెన వద్ద, హనుమంతవాక జంక్షన్‌వద్ద నిలిచిన నీరు

ఆరిలోవ:ఆరిలోవ పరిధిలోని పలులోతట్టు ప్రాంతాలతోపాటు రోడ్లు బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలవడమో, పారడం కారణంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలువల్లో పేరుకుపోయి ఉన్న చెత్తాచెదారం ఈ వర్షానికి రోడ్లపైకి కొట్టుకు రావడంతో మరింత అధ్వానంగా తయారయ్యాయి. చినగదిలి నార్త్‌షిర్డీసాయిబాబు ఆలయం నుంచి ఆరిలోవకు వెళ్లే రోడ్డు వర్షానికి గెడ్డలా మారింది. దీంతో వాహన చోదకులు ఆ నీటిలో ప్రయాణించేందుకు సాహసం చేయాల్సి వచ్చింది. అలాగే హనుమంతవాక జంక్షన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచిపోయింది. పెదగదిలి ప్రధాన జంక్షన్ నుంచి తోటగరువుకు వెళ్లే దారిలోని వంతెన లోతులో ఉండడంతో ఇక్కడ అడుగు ఎత్తున నీరు నిలిచిపోయింది. దీంతో వాహన చోదకులు భయంభయంగా ప్రయాణించాల్సి వచ్చింది. లోతట్టుగా ఉన్న రోడ్లలో వర్షం కురిసినప్పుడల్లా ఇదే సమస్యని, రోడ్లు ఎత్తు చేయాలని వాహన చోదకులు, స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో స్పందన మాత్రం లేదు.

పర్యావరణంపై అవగాహన కల్పించాలి


శిక్షణలో భాగంగా బొమ్మల తయారీలో నిమగ్నమై ఉన్న గాయత్రీ ఎంఎల్‌బీటీ పాఠశాల విద్యార్థులు

పెదవాల్తేరు: పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గాయత్రి విద్యాపరిషత్ ఆచార్య డి.దక్షిణామూర్తి అన్నారు. గాయత్రీ విద్యాపరిషత్ ఎంఎల్‌బీటీ పాఠశాల ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో బుధవారం మట్టి విగ్రహాల తయారీలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ బాలల్లో మన సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూనే సహజ వనరుల వినియోగం, వాటి ప్రభావాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు దశాబ్దాలుగా కాలుష్య నిర్మూలన, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడంపై పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించడంపై సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి మాట్లాడుతూ రసాయనిక వినియోగానికి చెక్ పెట్టి పర్యావరణ హితం కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పి.సునీత, ఈశ్వర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరికి ఘన నివాళి

టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మధురవాణితోపాటు సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల కార్యదర్శి వేదుల శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చిట్టిచేతులలో మట్టి ప్రతిమలు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీలోని జేకే హైస్కూల్ విద్యార్థులు బుధవారం మట్టి వినాయక ప్రతిమలు తయారుచేసి అబ్బుర పరిచారు. పర్యావరణ మార్గదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మట్టి విగ్రహాల వినియోగం వల్ల ఒనగూరే ప్రయోజనంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ప్రతిమ తయారీలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్, పర్యావరణ మార్గదర్శి ప్రతినిధులు సుష్మ, రాజేశ్వరి, రాగసుధ, రమాదేవి, పాఠశాల పాధ్యాయులు, జగదీష్, కిషోర్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించడంపై హర్షం

విశాలాక్షినగర్: గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి హర్షం వ్యక్తం చేశారు. విశాలాక్షినగర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చట్టబద్ధత అంశాన్ని మేనిఫెస్టోలో ఉంచారని, ఇచ్చిన మాటకు కట్టుబడ్డారని అన్నారు. నలభై ఏళ్లనాటి గ్రామీణ వైద్యుల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రితోపాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు వైద్యుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ వైద్యులు

బైక్‌లు దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఆశీల్‌మెట్ట: ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని మూడో పట్టణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు...ముద్దాడ నర్సింగరావు (29) ఉత్తరాంధ్ర జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నగరంలోని సీబీఎం కాంపౌండ్‌లోని ద్విచక్ర వాహనం, వుడా కార్యాలయం వద్ద ఒక ద్విచక్ర వాహనం చోరీపై అందిన ఫిర్యాదు మేరకు క్రైం ఎస్ఐ హరికృష్ణ దర్యాప్తు చేశారు. బుధవారం పార్క్ హోటల్ కూడలిలో నిందితుడు తచ్చాడుతుండగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కోర్టుఆదేశాలమేరకు రిమాండ్‌కు తరలించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జెడ్సీ

వెంకోజీపాలెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాపించకుండా చూసుకోవచ్చని జెడ్సీ పి.నల్లనయ్య సూచించారు. తొమ్మిదో వార్డు ఎఎస్ఆర్ నగర్‌లో డెంగ్యూ సోకిన లొడగల సత్యవతిని గురువారం ఆయన పరామర్శించారు. సత్యవతి ఇంటి సరిసరాలను పరిశీలించి పారిశుధ్య లోపం వల్లే మలేరియా సోకిందని తెలిపారు. జెడ్సీ ఆదేశాల మేరకుమలేరియా సిబ్బంది ఆ ప్రాంతంలో ఫాగింగ్ నిర్వహించారు. జెడ్సీ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్, మేస్త్రి సూర్యనారాయణ, శుభ్రం సూపర్‌వైజర్ నమ్మి చిన్నరాజు, సిబ్బంది ఉన్నారు.

సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్ష విజేతకు నగదు బహుమతి


నగదు, ప్రశంసాపత్రం అందిస్తున్న సూపరింటెండెంట్

ఎంవీపీ కాలనీ: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త నిర్వహణలో జరిగిన 34వ సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యోగ్యతా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేస్తున్నారు. ఈ పరీక్షలో జిల్లాలో మూడవ స్థానం పొందిన మద్దిలపాలెం కెఆర్ఎం కాలనీలోని హెర్మాన్ స్కూల్ 8వ తరగతి విద్యార్థిని కె.లిఖితకు బుధవారం టీటీడీ కళ్యాణ మండపం సూపరింటెండెంట్ నగదు బహుమతితో పాటు యోగ్యతా పత్రం బహుకరించారు. విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

వంతెన విస్తరణ పనుల పరిశీలన


హనుమంతవాక జంక్షన్‌లో గెడ్డపై ఉన్న జాతీయ రహదారి వంతెన విస్తరణ పనులను బుధవారం జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించి ప్రగతి అంశాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.





వన్‌టౌన్ విఘ్నేశ్వరస్వామివారి ఆలయం



వన్‌టౌన్ జేఎన్ చౌల్ట్రీలో స్వామివారు



కాన్వెంట్ జంక్షన్‌లో 8 అడుగుల గణపతి విగ్రహం

వినాయక చవితి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

వన్‌టౌన్: పాతనగరం వినాయకచవితి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. శుక్రవారం చవితి కావడంతో అటు దేవాదాయ శాఖ అధికారులు, ఇటు నిర్వాహకులు ఉత్సవ ఏర్పాట్లలో తలమునకలవుతున్నారు. వన్‌టౌన్‌లో దేవాదాయ శాఖ పరిధిలోని విఘ్నేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించడానికి దేవాదాయ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు స్థానిక యువత కమిటీలుగా ఏర్పడి స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. భారీ మండపాలు, విద్యుత్ దీపాలంకరణలు, చూపరులను అకట్టుకునేలా వివిధ సెట్స్ ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. వన్‌టౌన్‌లోని అతి పురాతనమైన విఘ్నేశ్వర ఆలయాలు కొలువుదీరి ఉన్నాయి. మూడు శతాబ్దాల ఘనచరిత్ర ఉన్న అతి పురాతన విఘ్నేశ్వర స్వామి దేవస్థానంతోపాటు, జేఎన్ చౌల్ట్రీ ప్రాంగణంలో వినాయక ఆలయం, బెల్లంగా వినాయకుని ఆలయాలు పాతనగరంలో ఉన్నాయి. వీటితోపాటు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న పాతనగరంలోని శివాలయాల్లో విఘ్నేశ్వరస్వామి కొలువుదీరి ఉన్నారు. ఆయా ఆలయాల్లో కూడా వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలంకరణలు చేస్తున్నారు. ఉత్సవాలకు భక్తులు ఎక్కువగా తరలివచ్చేలా దేవాదాయ శాఖ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా కరపత్రాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. బ్యానర్లు, పోస్టర్లు ముద్రించి వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. భక్తుల సౌకర్యాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తున్నారు.

ముస్తాబవుతున్న వినాయక ఆలయాలు
వాడవాడలా పందిళ్ల ఏర్పాటు

శివాలయాల్లో...

వన్‌టౌన్‌లోని నాలుగు శతాబ్దాల చరిత్ర ఉన్న ప్రముఖ శివాలయాలైన భీమేశ్వరస్వామి ఆలయం, జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న విశ్వేశ్వరస్వామివారి ఆలయాలు చవితి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. ఆలయంలో ఉన్న విఘ్నేశ్వరస్వామివారికి విశేషపూజలు నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.



రామకృష్ణ జంక్షన్ వద్ద వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చవితి పందిరి

వెలుస్తున్న పందిళ్లు

పాతనగరంలోని వాడవాడలా చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాతనగరంలోని ప్రతివీధిలో వినాయక పందిళ్లు వెలుస్తున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో పాతనగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్‌దీపాలంకరణలు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉత్స వాల్లో సాంస్కృతిక, ఆద్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జ్ఞానాపురం గెడ్డవీధిలో సన్నాహాలు

జ్ఞానాపురం: గెడ్డవీధిలోని గణేష్ మహిళా మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. మహిళా మండలి అధ్యక్షురాలు పీతల సత్యవతి ఉత్తవాలకు నేతృత్వంలో 9రోజులపాటు వేడుకలు నిర్వహించేందుకు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం స్వామివారికి ప్రీతికరమైనరోజుగా భావిస్తూ ముహూర్తపురాటను వేసి పనులకు మహిళా మండలి ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. 25 నుంచి ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి.

ఇతర వీధుల్లో ఉత్సవ ఏర్పాట్లు..

జ్ఞానాపురం పోస్టాపీసువీధి, బాబూకాలనీ, సెబాస్టియన్‌కాలనీ, జేఎన్ ఎన్‌యూఆర్‌ఎంకాలనీ, ఎంఎస్‌ఎం కాలనీ తదితర వీధుల్లో వినాయక చవితి వేడుకల నిర్వహణకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ఆవరణలో ఎనిమిదడుగుల గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.



వేడుకలకు ముహూర్తపు రాట వేస్తున్న మహిళలు



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

విద్యాబోధనపై నిపుణులతో టెలీకాన్ఫరెన్స్

డాబాగార్డెన్స్: ప్రాథమిక స్థాయిలో విద్య బోధించే ఉపాధ్యాయులకు జాతీయ విద్యాపరిశోధన సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ) విద్యా నిపుణులతో డాబాగార్డెన్స్ మహత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో మూడో రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్‌లో నిర్వహించే ఎన్ఏఎస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) ప్రకారం ప్రాథమిక స్థాయిలో మూడు, ఐదు తరగతులకు తెలుగు, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులు, 8వ తరగతికి తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై విద్యార్థుల అభ్యసన స్థాయి ఏ విధంగా ఉందనే ఆంశంపై సర్వే నిర్వహిస్తారని మహాత్మా గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటలక్ష్మణరావు తెలిపారు. దీనికి ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేందుకు ఎస్‌సీఈఆర్‌డీ నిపుణులు శిక్షణ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ లక్ష్మి, గౌసియాబేగం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కుల వివక్ష పోరాట సమితి ధర్నా

మహారాణిపేట: లైంగిక వేధింపులకు పాల్పడుతున్న హెచ్‌ఆర్ ప్రసాద్‌ను సస్పెండ్ చేయాలని సీఐటీయూ కార్యదర్శి సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం కేజీహెచ్ ఔట్‌గేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ఆందోళన చేశారు. అయన మాట్లాడుతూ వేధింపులకు పాల్పడిన ప్రసాద్‌ను శిక్షించకుండా వేధింపులకు గురైన బాధితురాలిని శిక్షించడం దారుణమన్నారు. ఈవిషయంలో యూనియన్ నాయకులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాజీపడమని ఒత్తిడి తెచ్చారని విమర్శించారు. బాధిత మహిళను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్‌పీ రాజు, గురుమూర్తి పాల్గొన్నారు.

65వ రోజుకి మద్యం వ్యతిరేక ఉద్యమం

జ్ఞానాపురం: జ్ఞానాపురంలో జనావాసాల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను దూర ప్రాంతాలకు తరలించాలంటూ ఈ ప్రాంతవాసులు, మహిళా మండలి ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉద్యమం బుధవారం నాటికి 65వ రోజుకి చేరుకుంది. వీరంతా ఆయా దుకాణాల ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. చర్చిలు, మిషనరీ విద్యాసంస్థలున్న ఈ కూడలిలో ఇటువంటి దుకాణాలుండడం సబబు కాదని నిరసన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలను దూర ప్రాంతాలకు తరలించాలని కోరారు. ఫాదర్ విజయకుమార్ ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్నారు. రాజకీయాలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

రహదారిపై దుకాణాల తొలగింపు

దొండపర్తి: దొండపర్తి ప్రధాన రహదారిపై అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలను నాలుగో పట్టణ ట్రాఫిక్ పోలీసులు బుధవారం తొలగించారు. ఎస్ఐ భరత్‌కుమార్ రాజు దుకాణాలకు సంబంధించిన ఉత్పత్తులు తొలగించి రహదారిని క్లియర్ చేశారు. దొండపర్తి బ్రిడ్జి ఆర్కే బజారు ఎదుట గూడ్సు ఆటోలు, తోపుడు బండ్లు, బడ్డీలను వ్యాపారులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడంతో తొలగించామని ఎస్ఐ చెప్పారు. వివిధ షాపులకు వచ్చిన వారు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేస్తే సహించేదిలేదన్నారు. ఉదయం ఎనిమిది నుంచి రాత్రి పది గంటల వరకు భారీ వాహనాలు రోడ్డుపై కనిపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేసినా, కనిపిం చినా రూ.మూడు వేలు జరిమానా విధించనున్నట్టు తెలిపారు.



దుకాణాలను తొలగిస్తున్న ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు

ఎరుకుమాంబకు జలాభిషేకం

దొండపర్తి: ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం భక్తులు పసుపు నీళ్లతో అభిషేకం చేశారు. ప్రతి బుధవారం భక్తులు అమ్మవారికి జలాభిషేకం చేస్తున్నారు. దొండపర్తి, అక్కయ్యపాలెం, రామకృష్ణనగర్, చాకలిపేట, లలితానగర్, రైల్వేన్యూకాలనీ, వెంకటరాజునగర్ ప్రాంతాల భక్తులు అమ్మవారికి జలాభిషేకం చేశారు.



రెవెన్యూ క్వార్టర్స్ పరిసరాల్లో తొలగించిన చెత్త

రహదారులపై చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 27వ వార్డులో పారిశుధ్యం మెరుగుకు అధికారులు, సిబ్బంది నడుం బిగించారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన డాబాగార్డెన్స్‌లో సమస్యల వెల్లువ కథనానికి సంబంధిత పారిశుధ్య అధికారులు, సిబ్బంది స్పందించారు. రెవెన్యూ క్వార్టర్స్, రంగాస్ట్రీట్, రమాదేవి పాఠశాల ప్రాంతాల్లో పూడుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. సమస్యను నుంచి తమకు ఉపశమనం కల్పించిన ఆంధ్రజ్యోతికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిటెన్షన్ వద్దు

- అమలు చేస్తే పేద, బడుగు పిల్లలకు అన్యాయమే..
- ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

సీతమ్మధార : ప్రభుత్వ పాఠశాలల్లో డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వ యోచన సరికాదని, దీనివల్ల ఆ బడుల్లో అధికంగా చదివే పేద, బడుగు వర్గాల కుటుంబాల పిల్లలు అన్యాయం అయిపోతారని ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి పేర్కొన్నారు. నక్కవానిపాలెంలో గల వివేకానంద కల్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్‌పీఎఫ్) అధ్యక్షుడు గొండు సీతారాం ఆధ్వర్యంలో బుధవారం డిటెన్షన్ ఎడ్యుకేషన్‌పై అభిప్రాయ సేకరణ గురించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.సత్యకుమార్, సైకాలజిస్టులు, పిల్లల సైక్రియాట్రిస్టులు, బాలల సంఘాలు, మహిళలు, ట్రేడ్ యూనియన్ల సభ్యులు, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యావ్యవస్థలో లోపాలను ముందుగా సరిచేయాలన్నారు. కనీసం ఆయా రాష్ట్రాల్లో ఈ వ్యవస్థ అమలులోకి వస్తే ఎదురయ్యే పరిణామాలు, తల్లిదండ్రులతో చర్చించకుండా ఇష్టానుసారం క్యాబినెట్ బిల్లు, లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లులు ప్రవేశపెట్టి అభద్రతా భావాన్ని కేంద్ర ప్రభుత్వం నెలకొల్పుతున్నదని విమర్శించారు. దీన్ని నిరసిస్తూ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ తమ ఫోరం ఈ డిటెన్షన్ విధానంపై ఇంతవరకు నగరంలోని నిష్ణాతులు, మేధావుల అభిప్రాయాలను సేకరించడమే కాకుండా వారు మాట్లాడిన ప్రతీ అంశాన్ని రికార్డుల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుళుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే మొత్తం విద్యావ్యవస్థకు చేటు మాత్రమే కాకుండా పిల్లల్లో మానసిక వ్యాధులు, మానసికంగా విపరీత పోకడలు చోటుచేసుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రావు, ప్రముఖ సైకాలజిస్టులు డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ కె.జగ్గారావు, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ బి.రమేష్ బాబు, చిన్న పిల్లల వైద్య నిపుణులు ప్రమోద్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న శ్యామలదీపిక

కంచరపాలెం : జీవీఎంసీ 37వవార్డు పరిధి కొండవాలు ప్రాంతం శివలింగాపురంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక శంకుస్థాప చేశారు. శివలింగాపురంలో సామాజిక భవన నిర్మాణానికి రూ.16 లక్షలు, బాపూజీనగర్‌లో నిర్మాణంలో ఉన్న సామాజిక భవనానికి రూ.ఆరు లక్షల అదనపు నిధులను ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు నిధులు మంజూరు చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ సత్యనారాయణ, బీజేపీ వార్డు అధ్యక్షుడు కోరిబిల్లి విజయ్, శంకరరావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బోరువెల్ ప్రారంభం

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు మాణిక్యాంబకాలనీలో బుధవారం బోర్‌వెల్‌ను శ్యాలలదీపిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు ఒమ్మి నారాయణరావు, నాయుడు ప్రాండంగి, ఎంఏఆర్ రాజు, ఎం.కిరణ్, ఎం.జగన్నాథరావు, రేవంత్, పి.కృష్ణవేణి, సాయిబాబా పాల్గొన్నారు.

'ప్రైవేటు' అజమాయిషీలో అంగన్‌వాడీ ప్రాంగణం


అంగన్‌వాడీ ప్రాంగణంలో వేసిన డెకరేషన్ సామగ్రి

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డు సంతోషిమాత కాలనీలోని అంగన్‌వాడీ ప్రాంగణంలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన వస్తుసామగ్రి పడేస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక్కడ ఎలక్ట్రికల్, డెకరేషన్ సామగ్రి ఇష్టానుసారంగా పడేయడంతో కేంద్రానికి వచ్చే చిన్నారులు వచ్చేందుకు కష్టంగా మారింది. ఓ వ్యక్తి అంగన్‌వాడీ ఆవరణకు తన అవసరాల కోసం ఇష్టానుసారంగా వినియోగిస్తుం డడంతో ఈ సమస్య ఏర్పడింది. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. ఈ విషయంలో అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

25 నుంచి దుర్గాగణపతి ఆలయంలో వినాయకచవితి ఉత్సవాలు


కరపత్రం అవిష్కరిస్తున్న రాజగోపాల్ తదితరులు

సీతంపేట : స్థానిక ప్రధాన కూడలిలో గల దుర్గాగణపతి ఆలయంలో ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 3వ తేది వరకు వినాయకచవితి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గూడూరు రాజగోపాల్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆలయంలో ఉత్సవాల పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు దుర్గాగణపతికి ప్రత్యేక అలంకరణతో సుందరంగా అలంకరించనున్నట్టు తెలిపారు. 25న వెండి బంగారు అభరణాలతో దుర్గాగణపతి నిజరూపంలో దర్శనమిస్తారన్నారు. 26న విష్ణుగణపతి, 27న ఆదిత్య గణపతి, 28న శివబాలగణపతి, 29న స్కంద గణపతి, 30న త్రిముఖ గణపతి, 31న విద్యా గణపతి, సెప్టెంబర్ 1న లక్ష్మీ గణపతి, 2న అర్థనారేశ్వర గణపతిగా స్వామి దర్శనమివ్వనున్నట్టు చెప్పారు. 3న సిద్ధి, బుద్ధి సమేతంగా ఉత్సవాల విగ్రహాలతో ఘనంగా ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ప్రతినిధులు ఇమంది రమణ, ఎం.వెంకటరావు, కురిటి సత్యనారాయణ, వంకాయల మారుతీప్రసాద్, డి.రామదాస్, అనంతరామ్, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు పాలు, రొట్టెలు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

ఆదర్శనీయుడు టంగుటూరి

అక్కయ్యపాలెం : ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయుడని నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్ రెడ్డి అన్నారు. టంగుటూరి 145వ జయంతి సందర్భంగా జగన్నాథపురంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో టంగుటూరి పాత్ర అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సిబ్బంది, కాంగ్రెస్ 31వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

రహదారులను ఆక్రమిస్తూ చవితి పందిళ్లు

తాటిచెట్లపాలెం : వినాయక ఉత్సవాల సందర్భంగా పలు చోట్ల వినాయక పందిర్లు విద్యుత్ దీపాలంకరణతో నిర్వహకులు అంగరంగవైభవంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే, తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాల్లో నిర్వహకులు రోడ్లను ఆక్రమించి ఇష్టానుసారంగా పందిళ్లు వేస్తున్నారు. పలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు వెళ్లేందుకు వీలు లేకుండా పందిళ్లు వేస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనచోదకులు అంటున్నారు. నగరంలో పందిర్లు వేయడానికి అనుమతి తీసుకున్నట్టు చెప్పుతున్నప్పటికీ రోడ్లను ఆక్రమించి వేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉంది. కొందరు నిర్వహకులు నిబంధనలు పాటించడ లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.


ముస్తాబవుతున్న ఓ పందిరి

విద్యుత్తు తీగలు సరిచేయండి

- రైల్వే క్వార్టర్స్ వాసుల వినతి


బయటకు వచ్చిన విద్యుత్తు వైర్లు

తాటిచెట్లపాలెం : రైల్వే క్వార్టర్స్ ప్రాంగణంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కన వున్న గొట్టం నుంచి రెండు వైర్లు బయటకు కన్పిస్తున్నాయి. ఈ వైర్లకు ఎటువంటి ప్లాస్టర్లు చుట్టకపోవడంతో ఎవరైనా తగిలితే విద్యుదాఘాతం వాటిల్లే ప్రమాదం వుంది. ఈ ప్రాంతం ఖాళీగా వుండడంతో చిన్నపిల్లలు ఆటలాడుకోవడానికి వస్తుంటారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ వైర్లు సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



బీటలు వారిన సామాజిక భవనం

శిథిలావస్థలో సామాజిక భవనం

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 33వ వార్డులోని గణేష్‌నగర్‌లో గల సామాజిక భవనం పలు చోట్ల బీటలు వారింది. ఈ భవనంలో బిల్లు కలెక్షన్లతో పాటు జోన్-4కు సంబంధించిన సిబ్బంది నీటి పన్ను, ఇంటి పన్ను వసూలు చేస్తుంటారు. ప్రహరీ పూర్తిగా బీటలు పడింది. విద్యుత్తు వైర్లు వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఈ భవనాన్ని పునర్నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
93978 70137 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● బోరింగులకు మరమ్మతులు చేయాలి





జీవీఎంసీ 70వ వార్డు పరిధి పెందుర్తి దరి శ్రీనివాసనగర్‌లో రెండు బోరింగ్‌లు మరమ్మతులకు గురయ్యాయి. 193/70 నెంబరు కలిగిన బోరింగు ఆరు నెలల క్రితం, 194/70 నెంబరు కలిగిన బోరింగు నాలుగు నెలల క్రితం మరమ్మతులకు వచ్చాయి. ఈ విషయాన్ని జీవీఎంసీ అధికారులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేశాం. ఇప్పటి వరకు వీటిని బాగు చేయలేదు. దీనివల్ల కాలనీలో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో బోరింగుపై సుమారు పాతిక కుటుంబాలు ఆధార పడి ఉన్నాయి. ఇవి రెండు మరమ్మతులకు రావడం వల్ల వీరంతా ప్రత్యామ్నాయాలను వెతుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. జీవీఎంసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- వై. సూర్యనారాయణ, శ్రీనివాసనగర్

● వీధి దీపాలు వెలగడం లేదు





చినముషిడివాడలోని ఆశ్రమ పాఠశాల, కంపర వీధి ప్రాంతాల్లో మూడు విద్యుత్ స్తంభాలకు ఉన్న లైట్లు వెలగడంలేదు. 14ఎ/1, 14ఎ/1/7, 21ఎ/7/1 స్తంభాలకు ఉన్న లైట్లు మూడు నెలల క్రితం మరమ్మతులకు వచ్చాయి. వీటి విషయమై జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులకు అప్పుడే ఫిర్యాదు చేశాం. ఈ లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఆయా ప్రాంతాలు చీకటి మయంగా తయారవుతున్నాయి. ఈ చీకటి సమయంలో రోడ్డు నుంచి ప్రయాణించేందుకు పాదచారులు వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళలో వీధిలోనికి వచ్చేందుకు స్థానిక మహిళలు పిల్లలు భయపడుతున్నారు. జీవీఎంసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని లైట్లు బాగు చేయాలని కోరుతున్నాం

- జి. దైవజ్ఞాని, చినముషిడివాడ

మహిళ ఉదారత


వినోద్‌కు ఫైల్ ఇస్తున్న కనకలక్ష్మి

పెందుర్తి : వేపగుంటకు చెందిన కనకలక్ష్మి బుధవారం రహదారిపై నడిచి వెళుతుండగా ఓ ఫైల్ దొరికింది. అందులో విద్యార్హత సర్టిఫికెట్లు, ఇతర ధృవ పత్రాలు ఉన్నాయి. ఆమె ఆ ఫైల్‌ను వెంటనే పెందుర్తి పోలీసులకు అప్పగించింది. ఫైల్‌లో ఉన్న ధృవపత్రాల ఆధారంగా వివరాలు సేకరించిన పెందుర్తి సీఐ మురళి బాధిత యువకుడు వినోద్‌ను స్టేషన్‌కు రప్పించారు. వినోద్ బైక్‌పై వెళుతుండగా వేపగుంట సమీపంలో ఫైల్ పోగొట్టుకున్నాడు. పోలీసుల సమక్షంలో కనకలక్ష్మి వినోద్‌కు ఆ ఫైల్‌ను అందజేసింది. కనకలక్ష్మిని పోలీసులు ప్రశంసించారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణానికి మేలు

పలు గ్రామాల్లో వినాయకుని మట్టి ప్రతిమల పంపిణీ

పెందుర్తి : పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చినఅప్పలనాయుడు యువసేన ఆధ్వర్యంలో బుధవారం పెందుర్తిలో రెండు వేలు మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేపట్టారు. స్థానిక కూడలిలో జరిగిన ఈకార్యక్రమాన్ని నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు, నగర టీడీపీ ఉపాధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ యువత సామాజిక బాధ్యత అన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు వేగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ జెమురళీ, ముమ్మన దేవుడు, శరగడం నర్సమ్మ, అవగడ్డ స్వామినాయుడు, శరగడం అప్పారావు, బొట్టా రవి, జి.రత్నం, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే వాడుదామని మహాకామేశ్వరీ ద్రవిడ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దవళ యజ్ఞేశ్వర చైనులు పిలుపునిచ్చారు. స్వాతి ప్రమోటర్స్ సంస్థ సమకూర్చిన వినాయకుని మట్టి ప్రతిమలను బుధవారం ఆయన సంఘం కార్యాలయంలో పంపిణీ చేశారు.


పెందుర్తిలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న శరగడం చినఅప్పలనాయుడు, బండారు అప్పలనాయుడు



విగ్రహాలు పంపిణీ చేస్తున్న లారస్ ప్రతినిధి


మట్టి ప్రతిమలతో ద్రవిడ బ్రాహ్మణ సంఘం సభ్యులు



నరవలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

లారస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ..

పరవాడ: ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ నరసింహారావు బుధవారం పంపిణీ చేశారు. కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు కార్మికులందరికీ వినాయక విగ్రహాలను అందజేశారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడమే మంచిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్ రామకృష్ణ, హెచ్‌ఆర్ ప్రతినిధులు రమణమూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాల భారతి పబ్లిక్ స్కూల్‌లో...

సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన దీపాంజలినగర్‌లోని బాల భారతి పబ్లిక్ స్కూల్‌లో బుధవారం మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎం.పద్మజ చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. విద్యార్థులు తయారు చేసిన 400 విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కేఎస్‌కామేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బెహరా విద్యా సంస్థ ఆధ్వర్యంలో

నరవ : బెహరా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నరవలో వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బెహరా విజయచైతన్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు,కాలుష్య నివారణకు అందరూ మట్టి ప్రతిమలనే వినియోగించాలని పిలుపునిచ్చారు. సుమారు 800 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్, ప్రిన్సిపాల్ లాలీ ప్రసాద్, శ్రీకాంత్, ఎన్‌ఎస్ఎస్ పీవో కామేశ్వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వండి

లంకెలపాలెం : దుకాణదారులు చెత్తను ఇష్టానుసారంగా పడేస్తే జరిమానాలు విధిస్తామని 56వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు హెచ్చరించారు. లంకెలపాలెం కూడలిలో బుధవారం దుకాణ సముదాయాలను పరిశీలించారు. చెత్తను ఇష్టానుసారంగా పడేసిన నాలుగు దుకాణాలకు జరిమానాలు విధించారు. దుకాణదారులు తడి, పొడి చెత్తను వేరు వేరుగా జీవీఎంసీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు నిషేధంలో వున్నాయని వాటిని వినియోగించినా, అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాయుడు, పైడిరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


దుకాణదారునికి జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు

రద్దీగా జోనల్ కార్యాలయం

వేపగుంట : వినాయక చవితి మండపాలకు సంబంధించిన చలనా కట్టేందుకు వచ్చిన యువకులతో వేపగుంట జోనల్ కార్యాలయం బిల్లింగ్ కౌంటర్ బుధవారం రద్దీగా మారింది. వినాయక చవితి మండపాలు పెడుతున్న వారు పోలీసు, జీవీఎంసీల నుంచి అనుమతి పొందాలి. దీంతో జోనల్ కార్యాలయంలో రెండు రోజులుగా మండప నిర్వాహకులు కనిపిస్తునారు. మంగళవారం సర్వర్ సమస్య తలెత్తడంతో చలానా కట్టేందుకు వచ్చిన వారు చాలామంది వెనుదిరిగారు. దీంతో బుధవారం ఉదయం నుంచి కౌంటర్ వద్ద రద్దీ కనిపించింది. ఇంటి పన్నులు చెల్లింపులు కన్నా వినాయక మండప అనుమతి ఫీజులు చెల్లింపుల హడావిడే బుధవారం ఎక్కువుగా కనిపించింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే


ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్ఐ రమేశ్

లంకెలపాలెం : ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పరవాడ ట్రాఫిక్ ఎస్ రమేశ్ సూచించారు. లంకెపాలెం కూడలిలోని ఆటో డ్రైవర్లతో బుధవారం ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కిస్తే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సు లేని డ్రైవర్లు ఆటోలు నడపరాదన్నారు. వాహనాలకు ప్రమాదబీమా చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది రమణ, రమేశ్ పాల్గొన్నారు.

రెయిన్ కోట్‌ల పంపిణీ


కార్మికులకు రెయిన్‌కోట్‌లు అందజేస్తున్న అధికారులు

వేపగుంట : వేపగుంట జోనల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు బుధవారం రెయిన్ కోట్‌లు పంపిణీ చేశారు. ఏఎంహెచ్‌వో జ్యోతి 69 వార్డులో పని చేస్తున్న 108 మంది కార్మికులకు రెయిన్‌కోట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుధ్య కార్మికులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు రెయిన్‌కోట్‌లు అందిస్తున్నామని చెప్పారు. మరో మూడు రోజుల్లో కార్మికులందరికీ రెయిన్‌కోట్‌లు ఇస్తామన్నారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : జయజానకీ నాయకా : 10.45 ; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఆనందో బ్రహ్మ - 10.45; 5.45, 1.45; 8.45

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9440131379 ikm.krishnamurty@gmail.com

• రైతు బజారు దగ్గర రిక్వెస్టు స్టాపు ఇవ్వాలి

గోపాలపట్నం పెట్రోలు బంక్ సమీప రైతబజారు దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపాలి, అందుకు ఇక్కడ రిక్వెస్టు స్టాపు నిర్ధేశించాలి. ఎన్‌ఏడీ నుంచి పెందుర్తి వైపు, పెందుర్తి నుంచి ఎన్‌ఏడీ వైపు వెళ్లే బస్సులు రైతు బజారు దగ్గర ఆపడం వల్ల రైతు బజారుకు రాక పోకలు సాగించేవారికి సౌకర్యవంతంగా ఉంటుంది. కూరగాయలు, పండ్లు ఆకుకూరలు వంటి వాటిని రవాణా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. రైతు బజారుకు దూరంగా బస్టాపులు ఉండటం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు బస్టాపుల వద్ద దిగి అక్కడ నుంచి ఆటోల మీద రైతుబజారుకు రాకపోకలు సాగిస్తున్నారు. గతంలో రైతు బజారు వద్ద కొన్ని బస్సులు ఆపేవారు. ఇప్పుడు ఆపడం లేదు. దీనివల్ల రైతుబజారుకు రాకపోకలు సాగించేవారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసు కొని రైతు బజారు దగ్గర బస్టాపును పెట్టాలని కోరుతున్నాం.

- జి.కామేశ్వరరావు, బాజీ జంక్షన్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413

ముంచెత్తిన వాన

• కొండవాలు ప్రాంతం నుంచి ఉప్పొంగి ప్రవహించిన వర్షం నీరు



ఎస్‌బీఐ వద్ద మ్యాన్‌హోల్ నుంచి కాలులోకి చేరుతున్న వర్షంనీరు



రహదారిపై నిలిచిన వర్షంనీరు

గోపాలపట్నం: గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయింత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. ముఖ్యంగా కొండవా లు ప్రాంతాల నుంచి వచ్చే వర్షంనీరు కాలువల నుంచి పొంగి ప్రవహించడంతో బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారి పలు చోట్ల జలమయమైంది. ఎగువ ప్రాంతా నుంచి వచ్చే వర్షం నీరు కాలువల్లో చేరడానికి సక్రమమైన మార్గం లేక పోవడంతో ఎస్‌బీఐ కూడలి, శ్మశానవాటిక కూడళ్ల వద్ద రహదారి పూర్తిగా జలమయమైంది. దీంతో వాహన చోద కులు ఇబ్బందిపడ్డారు. కాలువ నుంచి వచ్చిన వర్షంనీటితో గెడ్డలు ఉప్పొంగి ప్రవహించాయి.

వర్షం సమయంలో కాస్త ఉధృతంగా గాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో సుమారు గంట సమయం పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వి ద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టారు.



ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

మట్టి వినాయక పత్రిమల తయారీలో విద్యార్థులు

గోపాలపట్నం: స్థానిక కొత్తపాలెం డీఏఆర్‌నగర్‌లోని నవీన్ విద్యానికేతన్‌లో విద్యార్థులు బుధవారం మట్టివినాయక ప్రతి మల తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతి మలను వినియోగించడం వలన పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మ కత పెంపొందించడానికి ఇటువంటి కార్యక్ర మాలు ఎంతో ఉపయోగతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు



యల్లపువానిపాలెంలో పందిరిరాట వేస్తున్న మహిళలు



సిద్ధమవుతున్న ఉత్సవ మండపం

గోపాలపట్నం: వినాయక చవితి సమీపిస్తున్న నేప ధ్యంలో చవితి ఉత్సవాల నిర్వహణకు వాడవాడలా ఉత్సవ నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల ఉత్సవ మండపాల నిర్మాణం దాదాపుగా పూర్త యినా కొన్నిచోట్ల ఉత్సవ నిర్వాహకులు బుధవారం పంది రిరాట మహోత్సవం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహ ణకు ముందస్తుగా పోలీసులు హెచ్చరికలు, ఆంక్షలు జారీ చేయడంతో నిబంధనలను అనుసరించే ఉత్సవాల నిర్వహ ణకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఆకర్షణీయంగా మండపాలు తయారీ

వినాయక చవితి ఉత్సవాలు జరిపే నిర్వాహకులు పోటాపోటీగా మండపాల తయారీ ప్రతిమల ఏర్పాటుకు శ్రద్ధ చూపుతున్నారు.

దీంతో ఇటీవల ఉత్సవ ప్రతిమలతో పాటు ఉత్సవ మండపాల ఏర్పాటులో కూడా వైవిధ్యం, కొత్తదనం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలు ఉత్సవ మండపాలు చూపరుల్ని ఆకర్షించే విధంగా విభిన్నరీతుల్లో తీర్చుదిద్దుతున్నారు. ఖర్చుకు కూడా వెనుకంజ వేయకుండా ఉత్సవ నిర్వహణకు పోటీప డటంతో ప్రస్తుతం వాడవాడలా ఉత్సవ మండపాలు పెద్ద సంఖ్యలో దర్శనిమస్తున్నాయి. అయితే పోలీసుల ఆంక్షల మేరకు నిబంధనలను అతిక్రమించకుండా ఉత్సవాల నిర్వహణకు జాగ్రత్తలు పాటిస్తున్నారు.



సిలిండర్ కొనుగోలుదారుడికి బాండ్ అందజేస్తున్న హెచ్‌పీసీఎల్ సీజీఎం

ఐదు కిలోల గ్యాస్ సిలిండర్ ఆవిష్కరణ

గోపాలపట్నం: స్థానిక సత్యమహాలక్ష్మి గ్యాస్ ఏజెన్సీలో ఐదు కేజీల ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ విక్రయాలను హెచ్‌పీసీఎల్ సీజీఎం శ్యామ్ ముస్త్యాల్‌వార్ గోపాల పట్నంలోని సంస్థ కార్యాలయంలో మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ లేని ఈ సిలిం డర్‌లు చిరువర్తకులు, వ్యాపారులు, విద్యార్థు లు, చిన్న కుటుంబీకులు వినియోగించుకోవ చ్చని తెలిపారు. ఎటువంటి బుకింగ్ లేకుండా నేరుగా ప్రాంఛైసీల ద్వారా వినియోగదారు లకు నిరంతరం సిలిండర్‌లు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్ర మంలో సిలిండర్‌లు కొనుగోలు చేసిన లబ్ధిదా రులకు బాండ్‌లు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సంస్థ డీజీఎం మోహిత్ దావన్, జీఎం అనురాగ్ శ్రీవాస్తవ్, చీఫ్ మేనేజర్ నల్లి శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రెహమాన్, గ్యాస్ ఏజెన్సీ డీలర్ డి.ప్రసాద్ పాల్గొన్నారు.



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆంధ్రకేసరికి ఘన నివాళి

గోపాలపట్నం: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు స్థానిక ఆదిత్యా డ్రిగీ పీజీ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె.మురళీమోహనరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారిని ఎదిరించి ఆంధ్రకేసరిగా తెలుగు వారి గుండెల్లో చిరసర్మరణీయుడిగా నిలిచిపోయారని అన్నారు. అంతే కాక ప్రపంచ ఆర్థిక విధానం, భారత ఆర్థిక విధానం అనే గ్రంథాలను రచించిన విద్యావేత్త అని కొనియాడారు. ఇటువంటి మహనీయులు యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ

కంచరపాలెం : జీవీఎంసీ రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠ శాలలో మూడు రోజులుగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టెలీకాన్ఫరెన్స్ శిక్షణ బుధవారంతో ముగిసింది. ప్రాథమిక, ఉన్నత పా ఠశాలల ఉపాధ్యాయులకు బోధనారీతులపై మెలకువలు, సులభ పద్ధ తులపై అనుభవజ్ఞులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీపేట హెచ్‌ఎం ఆర్.శ్రీనివాసరావు, క్లస్టర్ పరిధిలో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిఖార్జునరావు

గోపాలపట్నం: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఇండియన్ బ్యాంక్ సీనియర్ జోనల్ మేనేజర్ పి.మల్లిఖార్జునరావు అన్నారు. ఇండియన్ బ్యాంక్ 111వ వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని స్థానిక గోపాలపట్నం బ్రాంచిలో ఖాతాదారుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గోపాపట్నంలో శాఖ ప్రారంభించిన మూడేళ్లలో రూ.2 2కోట్ల వ్యాపార లావాదే వీలు జరిగాయని, అదే విధంగా ఖాతాదారుల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. బీఎం వరుణ్‌గుప్త, అసి స్టెంట్ మేనేజర్ ఆర్.రమేష్ పాల్గొన్నారు.

మహాసదస్సును విజయవంతం చేయండి

మర్రిపాలెం : కేంద్ర వెనుకబడిన తరగతులు సామాజిక, విద్యా కమిషన్(ఎన్‌ఎస్‌ఈబీసీ)కు రాజ్యాంగ భద్రతతో కూడిన స్వయంప్రతిపత్తి కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ నెల 28న విజయవాడలోని తమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఓబీసీ మహా సదసు, అభినందన సభను విజయవంతం చేయాలని బీజేపీ నగర ఓబీసీ అధ్యక్షుడు కోరాడ అప్పారావు కోరారు.

ఈ సదస్సు కరపత్రాన్ని బుధవారం నగ ర కార్యాలయంలో బీజేపీ నగర అధ్యక్షుడు నాగేంద్ర ఆవిష్కరించారు.

ఉత్సవాల నిర్వహణలో నిబంధనలు పాటించాలి: ఏసీపీ

అతిక్రమిస్తే కఠిన చర్యలు

నిరంతర పర్యవేక్షణ

ఏసీపీ రామ్మోహనరావు

ఉత్సవ నిర్వాహకులతో కోలాహలంగా పోలీస్ స్టేషన్

100 మంటపాలకు అనుమతి.. మరో 300 మంది దరఖాస్తు

గాజువాకటౌన్: గణేష్ ఉత్సవాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకునేందుకు వచ్చిన నిర్వాహకులతో గాజువాక పోలీస్‌స్టేషన్ బుధవారం కోలాహలంగా మారింది. ఉత్సవానికి ఒక్క రోజు మాత్రమే వ్యవధి ఉండడంతో అనుమతులు తీసుకునేందుకు అధిక సంఖ్యలో నిర్వాహకులు తరలివచ్చారు. ఉత్సవంలో నిబంధనలకు సంబంధించి ఇప్పటికే విశాఖలో ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతం నుంచి ఇప్పటి వరకు 100కు పోలీసులు అనుమతివ్వగా మరో 300కు పైగా నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారు.


దరఖాస్తు చేస్తున్న నిర్వాహకులు

కఠిన చర్యలు: ఏసీపీ

ఉత్సవ నిర్వాహకులు తుచ తప్పకుండా నిబంధనలు పాటించాలని ఏసీపీ రామ్మోహనరావు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనుపోత్సవం ఎప్పుడు..ఎక్కడ అనేది ముందుగానే చెప్పాలన్నారు. ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక పోలీసు బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని చెప్పారు.

ఘనంగా టంగుటూరి జయంతి


పూలమాల వేస్తున్న దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర కేసరి కళాక్షేత్రం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, నాయకులు కర్రి దాలినాయుడు, గొందేశి కుంచయ్య, సాపే బ్రహ్మయ్య, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

'కాపుల సమస్యల పరిష్కారానికి కృషి'


ట్రస్టీలను సత్కరిస్తున్న చింతలపూడి

గాజువాక టౌన్: శ్రీకృష్ణ దేవరాయుల చారిటబుల్ ట్రస్టీలను మాజీ ఎమ్మెల్యే, విశాఖ దక్షిణ విభాగం కాపునాడు గౌరవధ్యక్షుడు చింతలపూడి వెంకట్రామయ్య బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల సమస్యలపై ట్రస్టీలు పోరాడాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టీలు జెర్రిపోతుల ముత్యాలు, బొండా యల్లాజీరావు, పాండ్రంగి జయరాజు, రాజాన రామారావు, నీరుకొండ రామచంద్రరావు, బలిరెడ్డి అప్పారావు, మండలి శేషగిరిరావు, గోంతిన సత్యవతి, సంద్రాన నూకరాజు, కరణం బాబురావు, జనపరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ క్రైమ్ సీఐకి అవార్డు


అవార్డు అందుకుంటున్న సీఐ పైడపునాయుడు

గాజువాకటౌన్: సౌత్ క్రైమ్ సీఐ పైడపునాయుడు, పరవాడ ఎస్‌ఐ షేక్ షరీఫ్, కానిస్టేబుల్ రవికుమార్‌లకు పోలీస్ శాఖలో ఏబీసీడీ అవార్డు లభించింది. విజయవాడలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ ఎన్.సాంబశివరావు చేతులమీదుగా వీరు అవార్డు అందుకున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

పెదగంట్యాడ: అనారోగ్యంతో ఇటీవల మరణించిన భానోజీతోట నివాసి లలిత కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా పరిహారాన్ని బుధవారం అందజేశారు. లలిత భర్త సూర్యారావుకు ముందస్తుగా రూ.ఐదు వేలను విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ కార్యదర్శి దొడ్డి రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మంత్రి మంజుల, సీతారాం, గాంధీ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలి


ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, పెదగంట్యాడ: పెదగంట్యాడ హెల్త్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్టీల్‌ప్లాంట్ ప్రధాన గేటు వద్ద సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎన్.రామారావు మాట్లాడుతూ సుమారు 4000 మంది ఉన్న పెదగంట్యాడ ప్రాంతంలో వైద్య సేవలకు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పెషలిస్టు డాక్టర్‌ను నియమించాలని, మందులు అందుబాటులో ఉంచాలని, ఎక్స్‌రే మిషన్ వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం డైరెక్టర్ (పర్సనల్) కె.సి.దాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జె.అయోధ్యరాం, నాయకులు వైటి.దాసు, అప్పలనాయుడు, సిహెచ్.వెంకటరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఉక్కు జీఎంకు సత్కారం


మోధిని సత్కరిస్తున్న దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ అభివృద్ధిలోన అధికారులకు కార్మికులు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అని జీఎం (ఐరన్) ఎస్.మోధి అన్నారు. బ్లాస్ట్ ఫర్నేస్ పీసీఐ సెక్షన్‌లో బుధవారం జీఎంను అధికారులు, కార్మికులు సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషి వల్లే ప్లాంట్ ప్రగతిపథంలో పయనిస్తోందన్నారు. కార్యక్రమంలో డీజీఎం పాండే, ఏజీఎంలు కె.శ్రీనివాసరావు, జి.వి.సుబ్రహ్మణ్యం, కార్మిక నాయకులు మార్టుపూడి పరదేశి, డి.వి.అప్పారావు, సిద్దమల్లి, పోలీస్‌నాయుడు, కె.మురళీకృష్ణ, టి.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'టోల్‌గేట్‌ను తక్షణమే తరలించాలి'

అగనంపూడి: అగనంపూడి టోల్‌గేటును తక్షణమే తొలగించాలని స్థానిక నాయుకులు డిమాండ్ చేశారు. బుధవారం టోల్ ప్లాజా వద్ద గాజువాక బార్ అసోసియేషన్ ద్వారా హైకోర్టు నివేదక 189 పేజీల ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడం వల్ల అగనంపూడి, పరిసర ప్రాంత గ్రామాలవాసులకు ఆర్థిక భారం కలుగుతోందన్నారు. జాతీయ రహదారి కాదని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ టోల్ గేటు తొలగింపునకు చర్యలు చేపట్టకపోవడం దారుణమని వాపోయారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి సత్యానారాయణ, దంతులూరి సబ్బరాజు, తలారి వెంకరమణ, నక్కా రమణబాబు, సింగిడి సింహాచలం, ఈగల చినరమణ, దొడ్డి అచ్యుతరావు, తాతారావు, పాల్గొన్నారు.


నివేదిక ప్రతులను పదర్శిస్తున్న దృశ్యం

మాజీ కౌన్సిలర్ నమ్మి శ్రీనుకు ఘన నివాళి

పెదగంట్యాడ: మాజీ కౌన్సిలర్ నమ్మి శ్రీను వర్ధంతి సభ బుధవారం ముసలినాయుడుపాలెంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక వర్తక సంఘం నాయకుడు తిప్పల చినఅప్పారావు విచ్చేసి ఘన నివాళులు అర్పించారు. కౌన్సెలర్‌గా శ్రీను చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిల్లాడి ముసలయ్య, గొందేశి సత్యారావు, జీవీ రమణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న స్థానిక నేతలు

'ఆలయ కమిటీలో అవకతవకలు'

పెదగంట్యాడ: శ్రీపెంటమాంబ ఆలయ కమిటీలో కొన్నేళ్లుగా ఒకే వర్గానికి చెందినవారు అజమాయిషీ చెలాయిస్తున్నారని సామాజిక హక్కుల వేదిక కార్యదర్శి యెల్లేటి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రస్తుత కమిటీ ఏడేళ్లుగా కొనసాగుతోందన్నారు. నిర్వాసిత గ్రామాల్లో పన్నెండు కులాల ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరెవరికీ కమిటీలో స్థానం కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఆలయానికి వస్తున్న ఆదాయం చూపించకుండా, నిధులు స్వాహ చేస్తున్నారని ఆరోపించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు చొరవ చూపించాలని కోరారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకి నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్క్రీన్3:** లై



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

మట్టి ప్రతిమలు వాడకంపై దృష్టిపెట్టాలి

ఎంవీపీ కాలనీ: చవితి ఉత్సవాల్లో వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు మట్టి వినాయకుడి ప్రతిమలనే వినియోగించాలని ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమా మహేశ్వరరావు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వర్సిటీ ఉద్యోగులకు మట్టి వినాయకుల పంపిణీ నేపథ్యంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం రిజిస్ట్రార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పాడుచేసే ప్రతిమల వినియోగాన్ని ప్రజలు విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏయూ అడ్మిషన్స్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయ కమిటీ సభ్యుడు దాసరి శ్యామ్ చంద్రశేఖ తదితరులు పాల్గొన్నారు.

అప్లైడ్ మ్యాథ్స్ విభాగంలోఘనంగా ఫ్రెషర్స్ డే

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం అప్లైడ్ మ్యాథ్‌మెటిక్స్ విభాగంలో బుధవారం ఉదయం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ రంగం విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీవోఎస్ చైర్మన్ కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలకు కొదవ లేదన్నారు. విద్యార్థులు పరిశోధన రంగంపై ఆసక్తి చూపడం అవసరమని సూచించారు. విభాగాధిపతి ఎం.విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న వెలగపూడి

ఎంవీపీ కాలనీ: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బిజీగా ఉన్నారు. బుధవారం ఆయన కాకినాడ నగరంలోని పలు ప్రాంతాలలో టీడీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయన వెంట నగర మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, బైరెడ్డి పోతనరెడ్డి తదితరులున్నారు.

ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం



టంగుటూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఆశీల్‌మెట్ట: ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని జీవీఎంసీ కమిషనర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. టంగుటూరి జయంతి సందర్భంగా జివియంసీ ఎదురుగా ఉన్నా ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి టంగుటూరి సేవలను గుర్తుచేశారు. ఆయన సేవలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు (జనరల్) మూర్తి, ఎస్.ఎస్.వర్మ చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, జోనల్ కమిషనర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చవితి ఉత్సవాల సందడి ప్రారంభం

- మండపాల ఏర్పాట్లలో నిర్వాహకులు బిజీబిజీ
- విగ్రహాల తరలింపు ప్రారంభం
- ఈ ఏడాది తగ్గిన మండలపాల సంఖ్య
- ఆంక్షలు, ధరల పెరుగుదల కారణం

బీచ్ రోడ్డు/వెంకోజీపాలెం: వినాయక ఉత్సవాలు ప్రారంభానికి మరొక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో సందడి ప్రారంభమయ్యింది. ఆది దేవుని ఉత్సవాల్లో చిన్నాపెద్దా అంతా ఆనందోత్సాహాలతో పాల్గొనడం ఆనవాయితీ. దీంతో ఎక్కడికక్కడ ఉత్సవాలకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఓ వైపు నిర్వాహకులు మండపాల ఏర్పాట్లలో బిజిబిజీగా ఉండగా, మరోవైపు భారీ విగ్రహాల తరలింపు మొదలైంది. ఉత్సవాల నిర్వహణపై ఈ ఏడాది జీవీఎంసీ, పోలీసుల ఆంక్షల నేపథ్యంలో మండలపాల సంఖ్య గణనీయంగా తగ్గింది. గతంలో అడుక్కో వినాయక మండపం దర్శనమిచ్చేది. ప్రస్తుతం వంద మీటర్ల దూరంలో కూడా ఒకటి కనిపించడం లేదు. చిన్నవిగ్రహాల ఏర్పాటుపై కూడా యువత అంతగా ఆసక్తి కనబర్చక పోవడం విశేషం. ధరలు పెరగడం, దాతల సహకారం కొరడడం వంటి సమస్యలు కూడా నిర్వాహకుల ఉత్సాహంపై నీళ్లుచల్లినట్లు భావిస్తున్నారు. మరోవైపు పర్యావరణ ప్రేమికుల ప్రచారం కూడా కొంత ఫలితం ఇస్తున్నట్లు అనిపిస్తోంది. కాకపోతే ఏటా క్రమం తప్పకుండా ఉత్సవాలు నిర్వహించేవారు మాత్రం అన్ని ఇబ్బందులను పక్కనపెట్టి మండల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఏటా వినూత్నమైన విగ్రహం, పందిరి ఏర్పాటుచేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించే కొత్తవెంకోజిపాలెం గ్రామ సేవా సంఘం ఈ ఏడాది కూడా ఆనవాయితీకి ఢోకాలేకుండా ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయింది. పాతెంకోజిపాలెం ఉమానగర్‌లోని మండపం కూడా ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.



పంచముఖ వినాయకుడి విగ్రహాన్ని వ్యాన్‌లోకి ఎక్కిస్తున్న నిర్వాహకులు



కొత్తవెంకోజిపాలెంలోని మండపం

విగ్రహాల తరలింపు మొదలు

ఉత్సవాలకు విగ్రహాలను బుక్ చేసుకున్న వారు తయారీ దారులనుంచి వాటిని తరలించడం మొదలైంది. మండపాల ఏర్పాటు పూర్తిచేసిన వారు ఒక రోజు ముందుగానే విగ్రహాన్ని కొలువుదీర్చేందుకు వీలుగా బుధవారం తరలించడం ప్రారంభించారు. అక్కయ్యపాలెంలోని ఎస్.కె.ఎం.ఎల్ స్వీట్‌స్టాల్ వద్ద నిర్వహించే ఉత్సవాల కోసం నిర్వాహకులు ఆర్డరిచ్చిన 13 అడుగుల విగ్రహాన్ని 80 ఫీట్ రోడ్డులో కోల్‌కతా కళాకారులు నాలుగు నెలలుగా రూపొందించారు. ఈ విగ్రహాన్ని బుధవారం నిర్వాహకులు మండపం వద్దకు తరలించారు. ఈ పంచముఖ గణనాథుడు తరలింపు సందర్భంగా పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాడు.

మండపాలకు అనుమతి తప్పనిసరి : సీఐ



ఆరిలోవ: వినాయక ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని సీఐ షణ్ముఖరావు తెలిపారు. ఇప్పటి వరకు తమకు 60 మంది దరఖాస్తు చేసుకున్నారని, నిర్వాహకుల నుంచి పలు అంశాలపై లిఖితపూర్వక హామీ తీసుకున్న అనంతరం అనుమతి ఇస్తున్నట్లు చెప్పారు. నిర్వాహకులు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని, పరిమితికి మించి సౌండ్‌సిస్టమ్స్ వాడరాదని, అశ్లీల నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయరాదని సూచించారు. అనుమతిలేకుండా విగ్రహాలు ఏర్పాటుచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాలు ప్రారంభమయ్యాక అన్ని మండపాలు సందర్శిస్తానని తెలిపారు. కాగా, ఉత్సవాల్లో భాగంగా సాలిపేటలోని బాలమురళి యాదవ యువజన సేవా సంఘం ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ఆకట్టుకుంటోంది.

బీఎన్‌నగర్‌లో మళ్లీ స్థల వివాదం

- షెడ్డును కూలగొట్టి బోర్డు పెట్టిన రెవెన్యూ





పోలీసుల సమక్షంలో షెడ్డును కూలగొట్టిన రెవెన్యూ సిబ్బంది, వివాదాస్పద స్థలంలో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు

ఆరిలోవ: బీఎన్‌నగర్‌లోని ఓ ఖాళీ స్థలం విషయమై ఓ కుటుంబానికి, మరో వర్గానికి మధ్య నెలకొన్న వివాదం బుధవారం మళ్లీ రాజుకుంది. సీపీఎం భూపోరాటం సందర్భంగా తమకీ స్థలం కేటాయించారంటూ వరదరాజు, చిట్టిరాణి అనే వ్యక్తులు ఈ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించిన విషయం తెలిసిందే. చాలకాలం క్రితమే తమకు ఈ స్థలం కేటాయించినా డబ్బుల్లేక ఇన్నాళ్లు కట్టుకోలేదని చెప్పిన బాధితులు ఎట్టకేలకు నిర్మాణం పూర్తిచేశారు. నిర్మాణం సందర్భంగానే రెండుసార్లు వివాదం రేగిన ఎలాగోలా షెడ్డు నిర్మాణం పూర్తిచేశారు. అయితే బుధవారం పోలీసుల సహాయం వచ్చిన రెవెన్యూ సిబ్బంది ఈ రేకుల షెడ్డును పడగొట్టి ఆ స్థలంలో 'ప్రభుత్వ స్థలం' అన్న బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో బాధిత కుటుంబీకులు చిట్టిరాణి, వరదరాజు మాట్లాడుతూ తమకు కేటాయించిన స్థలంలో షెడ్డు నిర్మించుకుంటే బలవంతంగా తొలగించడం ఎక్కడా చూడలేదని, అధికారులు ఇంత దౌర్జన్యంగా వ్యవహరించడం దారుణమని వాపోయారు. ఈ ప్రాంతంలో దాదాపు 600 కుటుంబాలు నివసిస్తుండగా లేనిది తమ స్థలాన్ని మాత్రమే కక్షకట్టి లాక్కోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఆరిలోవ సీఐ షన్ముఖరావు మాట్లాడుతూ ఈ స్థలంలోది అక్రమ నిర్మాణమని, దాన్ని తొలగించాలని తహసీల్దార్ భాస్కరరెడ్డి సిబ్బందిని ఆదేశించారని చెప్పారు. అయితే సిబ్బంది చర్యలు తీసుకునే సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కల్పించాలని తమను కోరడంతో ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ తొలగింపు వ్యవహారంలో ముగ్గురు వీఆర్ఓలు, జీవీఎంసీ సిబ్బందితో పాటు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

చవితి సందర్భంగా పూల ధరలకు రెక్కలు

ఎంవీపీ కాలనీ: వినాయక ఉత్సవాలతో ఎంవీపీ రైతు బజార్‌లో పూల ధరలకు రెక్కలొచ్చాయి. 50 గ్రాముల చామంతులు రూ.30 అమ్మారు.బుధవారం నాటికే ధర ఇలా ఉంటే గురువారం మరింత పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు భావిస్తున్నారు.

కిలోకి ధర ఇలా (రూ.ల్లో)	
చామంతి దేశవాళి	600
చామంతి హైబ్రీడ్	400
బంతిపూలు (పసుపు)	120
బంతిపూలు (ఎరుపు)	160
గులాబి దేశవాళి (12)	15
గులాబి హైబ్రీడ్	400
బంతి దండ(పసుపు)	35
బంతి దండ(ఆరంజ్)	30
మందార(20)	10
మల్లెపూల మాల	30
కనకాంబరం మాల	40
కొబ్బరి కాయలు...	
పెద్దవి ఒకటి	17
చిన్నవి ఒకటి	15


రోడ్డు మధ్యలో ఆటోలకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం


ఆక్రమణలతో ఇరుకుగా మారిన రహదారి

నేరెళ్లకోనేరు రోడ్డుపై ఆక్రమణల పర్వం

ఆటోల హవాతో ఇరుగ్గా మారిన రోడ్డు
రహదారి మీదే మరమ్మతులు
వెల్డింగ్ పనులు కూడా అక్కడే
ఇబ్బందులు పడుతున్న ప్రజలు
శబ్దకాలుష్యంతో స్థానికుల అవస్థలు
పట్టించుకోని సంబంధిత అధికారులు

అల్లిపురం: అసలే ఇరుకు రోడ్డు ఆపై ఆక్రమణలు ఇదీ అల్లిపురం నేరేళ్లకోనేరు రోడ్డు దుస్థితి. ఫలితంగా ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. వాహనాలు ఎదురుపడిన సందర్భాల్లో తప్పుకునేందుకు వీలు లేక చిన్న, చిన్న ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రోడ్డు మీదే ఆటోలకు మరమ్మతులు, వెల్డింగ్ పనులు కొనసాగడంతో పాదచారులు ఇటువైపు రాకపోకలు సాగించేందుకు వెనుకంజవేస్తున్నారు. చీకటి పడితే ఈ రహదారి పరిస్థితి గురించి చెప్పనక్కర లేదు. వెల్డింగ్‌సామానులు, ఇతరత్రా ఇనుప సామగ్రిని రోడ్డుమీదే చిందరవందరగా పడేస్తుంటారు. ఈ కారణంగా ఇటువైపు ప్రయాణించేవారి సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటుంది. మరోవైపు శబ్ధ కాలుష్యంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

దర్జాగా కబ్జా

30వవార్డు పరిధికి చెందిన నేరేళ్లకోనేరు రోడ్డు జీవీఎంసీకి చెందినది. ఏళ్ల తరబడి ఇదే ప్రాంతంలో గుడిసెల్లో ఉన్నవారిలో అర్హులకు ప్రభుత్వం పక్కాగృహాలు నిర్మించింది. అదేసమయంలో రోడ్లు,కాలువలు, మంచినీటి వసతి ఇతరత్రా సదుపాయాలు కల్పించింది. వీటిలో భాగంగా ఈ రోడ్డుకు ఆనుకుని ఉన్న వారిలో కొందరు తమ ఇంటి ముందు భాగాలను దుకాణాలుగా మలుచుకున్నారు. అంతటితో ఆగలేదు. ముందున్న రోడ్డును కబ్జా చేసేశారు. ఒకరిని చూసి మరొకరు ఇలా కబ్జాలో భాగస్వామ్యమయ్యారు. ఆయా దుకాణాలను ఆటోలు, ఇతర విడిభాగాలు అమ్మేవారికి అద్దెలకిచ్చేశారు. వారంతా ఇక్కడ రాత్రి పగలు తిష్ఠ వేశారు. ఎవరిస్టానుసారం వారు రోడ్డును వినియోగించుకుంటున్నారు. అడిగేవారు అడ్డు చెప్పేవారు లేక సొంత జాగిరులాచెలామణి అవుతున్నారు. నెలవారీ జీవీఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులకు కొంత పైకం ముట్టడంతో వారెవరూ వీరి దరిదాపులకు రావడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ రోడ్డుకు ఎంతో ప్రాధాన్యం

అల్లిపురం, చలువతోట, బంగారమ్మమెట్ట, ఎగువ ప్రాంతాలవారు రైల్వేస్టేషన్, రిజర్వేషన్ కార్యాలయాలకు రాకపోకలు సాగించాలంటే ఇదే దగ్గర దారి. అల్లిపురం బజారు, శానిటరీ కార్యాలయం, సీపీఐ కార్యాలయం, పలు ప్రైవేటు సంస్థలు ఈ రోడ్డుకి చేరువలో ఉన్నాయి. దీంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఆక్రమణదారుల వల్ల ఈ రహదారిలో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు



జ్ఞానాపురం నుంచి అల్లిపురం బజారుకు రాకపోకలు సాగించాలంటే నేరేళ్ల కోనేరు రహదారి దగ్గరగా ఉంటుంది. ప్రస్తుతం ఆక్రమణల వల్ల ఇరుకుగా మారడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణించడం మానేశాను. పైగా ఆటోల వెల్డింగ్ సామగ్రి మార్గమధ్యలో ఉండడంతో ఇబ్బందికరంగా ఉంటోంది.

వి.వేలాంగిణిరావు ద్విచక్రవాహనదారుడు, జ్ఞానాపురం

శబ్దకాలుష్యంతో సతమతం



జనావాసాల మధ్య ఆటోలకు మరమ్మతులు చేపట్టడంతో వీటి నుంచి వెలువడే విపరీతమైన శబ్ధాలను భరించలేకపోతున్నాం. ఆరు పదులు దాటిన వారు వ్యాధిగ్రస్థులు అసౌకర్యానికి లోనవుతున్నారు. చదువుకునే పిల్లల్లో ఏకాగ్రత లోపిస్తోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

ఎస్‌కే సలీం, అల్లిపురం, 30వ వార్డు

నేడు ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో చీరెల వేలం

జ్ఞానాపురం: దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో ఈనెల 24న భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరెలు వేలం వేయనున్నట్టు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా రూ.50వేల ధరావతు చెల్లించినవారు పాటలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 6 నుంచి 2019 సెప్టెంబరు 5వ తేదీ వరకు ఇది వర్తిస్తుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలంపాట ప్రారంభిస్తారన్నారు. ఆసక్తిగలవారు ముందుగా దేవస్థానం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తురాలికి చేయూత

డాబాగార్డెన్స్: కృష్ణాగార్డెన్స్‌కు చెందిన మహిళ దీర్ఘకాలిక వ్యాధితో ఇబ్బంది పడుతుండంతో ఆమెకు సాయి పూజ ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ సహాయం అందజేశారు. వ్యాధికి సంబంధించిన మందులను అందజేశారు. ఆమెకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు.

యథావిధిగా హోల్‌సేల్ మార్కెట్

జ్ఞానాపురం: ఈనెల 25న వినాయకచవితి రోజున కాన్వెంట్ జంక్షన్ వద్దనున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ తెరిచి ఉంటుందని వర్తక సంక్షేమ సంఘ కార్యదర్శి కొణతాల వీర్రాజు తెలిపారు. వినాయకచవితి సందర్భంగా మార్కెట్ ఆవరణలోని ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి వర్తకులంతా పూజలు చేస్తారన్నారు.

మట్టి ప్రతిమలతో కాలుష్య నివారణ

అల్లిపురం: కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలే శ్రేయస్కరమని స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అల్లిపురంలోని బీజేపీ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ ఎన్.విజయానందరెడ్డి సమక్షంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగరంలో 35వేల మట్టి విగ్రహాలను భక్తులకు బహూకరించామన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, పావణి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

వన్‌టౌన్/ జగదాంబ సెంటర్: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ నడచుకోవాలని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి



అన్నారు. స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పోలీసు బ్యారెక్సు, పూర్ణామార్కెట్ తదితర ప్రాంతాల్లో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ముప్పై ఐదు వేలకు పైగా విగ్రహాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మట్టి విగ్రహాలకు పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరక్టర్ రమేష్ రెడ్డి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తాయి'

అల్లిపురం: నగరంలోని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాలు ఈనెల 25 వినాయక చవితిన తెరిచి ఉంటాయని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 నుంచి 12, సాయంత్రం 4నుంచి రాత్రి 8గంటల వరకు తెరిచి ఉంటాయన్నారు. జ్ఞానాపురం, అల్లిపురం భీంనగర్, ప్రసాద్‌గార్డెన్స్, అక్కయ్యపాలెం, ఆర్పీపేట, బర్మాక్యాంపు, మాధవదార, ఎన్‌జీవో కాలనీ తదితర కేంద్రాలు శుక్రవారం తెరిచి ఉంటాయన్నారు.


టంగుటూరి జయంతివేడుకల్లో సెయింట్ జోసెఫ్ కళాశాల సిబ్బంది

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

జ్ఞానాపురం: సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ, తెలుగువిభాగం అధ్యాపకులు డాక్టర్ చామర్తి అన్నపూర్ణ, నిర్మల, చరిత్ర విభాగ అధ్యాపకులు రాజేష్, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు జయలక్ష్మి తదితరులు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెరిటేజ్‌క్లబ్ తరపున స్పాట్ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.


ఎన్‌ఎస్‌ఎన్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంవీవీఎస్‌మూర్తి

ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి సేవలు మరువలేనివి

అల్లిపురం: తాను ఎంపీగా ఉన్న సమయంలో ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి నగర మేయర్‌గా ఉండేవారని నగర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరవలేనివని ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. దివంగత ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఎంవీవీఎస్ మూర్తితోపాటు బీజేపీ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ ఎన్.విజయానంద రెడ్డి, ఎన్.వివేకానందరెడ్డి, ఎన్.రమణారెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు వివిధ పార్టీల నేతలు ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


రేడియో పాఠాన్ని బోర్డుపై రాసి వివరిస్తున్న ఉపాధ్యాయుడు

అచ్చియ్యమ్మపేట పాఠశాలలో విందాం- నేర్చుకుందాం

జ్ఞానాపురం: విందాం నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా బుధవారం రేడియోలో రెండో తరగతి విద్యార్థులకు పరిసరాల విజ్ఞానంపై పాఠ్యాంశాన్ని బోధించారు. వివిధ రకాల మొక్కలు, చెట్లు గురించి వివరించారు. పూలు, పండ్ల మొక్కలతోపాటుకూరగాయలు పెంచే మొక్కల గురించి వివరించారు. పాఠం మధ్యలో వారిని ప్రశ్నలు అడిగారు. సందేహాలకు సమాధానాలిచ్చారు. రేడియోలో వినిపించిన పాఠాలను బోర్డు మీద రాసి విద్యార్థులకు చూపించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు బొజ్జ గణపయ్యలు సిద్ధం

వినాయక విగ్రహాలకు తుది మెరుగులు

మండపాలకు తరలిస్తున్న నిర్వాహకులు



వినాయక విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారుడు

అక్కయ్యపాలెం : వినాయకచవితి పండుగకు అందంగా రూపుదిద్దుకున్న బొజ్జ గణపయ్య ప్రతిమలు కొలువుదీరేందుకు సయామత్తమ వుతున్నాయి. పండుగ ఒక్కరోజు మాత్రమే ఉండడంతో విగ్రహాలకు కళాకారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఉత్సవాల నిర్వహణకు వినాయక విగ్రహాలకు ఆర్డర్లు ఇచ్చిన నిర్వాహకులు పూజాకార్యక్రమాలు నిర్వహించే స్థలాలకు వాటిని తరలించుకు పోయేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

పర్యావరణ పరిరక్షణపై చైతన్యం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో చేసిన విగ్రహాల వద్ద చేటు అన్న స్పృహ పెరగడంతో మట్టి విగ్రహాలకు డిమాండ్ పెరిగింది. తాటిచెట్లపాలెంలోని ఎనభై అడుగుల రోడ్డు సమీపంలో గల రామ చంద్రానగర్‌లోని ఖాళీ స్థలంలో కోల్‌కతాకు చెందిన సుమారు పది మంది కళాకారులు మట్టి విగ్రహాలను మాత్రమే రూపొంది స్తున్నారు. ఇక్కడ సుమారుగా యాభై రకాల వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నట్టు వారు చెప్పారు. ఇక్కడ రూ.రెండు వేల అయిదొందల నుంచి రూ.పదిహేను వేల వరకు ధర కలిగిన వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నామని తెలిపారు.

నష్టానికే విక్రయిస్తున్నాం



గతేడాది కన్నా ఈ ఏడాది నష్టం వచ్చింది. విగ్రహాలకు అనుకున్న ధర పలకడం లేదు. ఎంతో కష్టపడి విగ్రహాలను తయారు చేస్తున్నాం. కానీ శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదు. కనీసం మెటీరియల్ ఖర్చు కూడా రావడం లేదు. విగ్రహాలను నష్టానికే విక్రయిస్తున్నాం. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

- నేవాపాల్, కళాకారుడు

మహాసదస్సును విజయవంతం చేయండి



ఓబీసీ మహాసదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నగర అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు

మర్రిపాలెం : కేంద్ర వెనుక బడిన తరగతులు సామాజిక, విద్యా కమిషన్ (ఎన్‌ఎస్‌ఈబీసీ)కు రాజ్యాంగ భద్రతతో కూడిన స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ నెల 28న విజయవాడలోని తమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఓబీసీ మహా సదసు, అభినందన సభను విజయవంతం చేయాలని బీజేపీ నగర ఓబీసీ అధ్యక్షుడు కోరాడ అప్పారావు కోరారు. ఈ సదస్సు కరపత్రాన్ని బుధవారం నగర కార్యాలయంలో బీజేపీ నగర అధ్యక్షుడు నాగేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహా సదస్సుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విచ్చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర ఓబీసీ ప్రధాన కార్యదర్శి రోణంకి విజయచంద్రుడు, కార్యదర్శి శేషుబాబు, ఉపాధ్యక్షుడు వి.అప్పారావు, అప్పలకొండ యాదవ్, నంబారు కుమార్, తులసీదాసు, లక్ష్మీప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌లో 90 మందికి వైద్య పరీక్షలు



స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్‌కు చెక్ అందజేస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

మురళీనగర్ : మురళీనగర్ వాకర్స్ క్లబ్‌లో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ నెలా నాలుగో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో నిర్వహించిన శిబిరంలో 90 రోజులకు వైద్య పరీక్షలు చేశారు. నేత్ర వైద్య నిపుణులు కె.భాస్కరరావు, జనరల్ ఫిజీషియన్ వీవీ రమణారావు పర్యవేక్షణలో వెయిట్ చెకప్, బీపీ, షుగర్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేశారు. మందులు కొనుగోలు నిమిత్తం రూ.3,500ను ఫౌండేషన్‌కు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ కృష్ణమూర్తి, కార్యదర్శి కె.త్రిపురసుందరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆర్.సత్యనాథం, ఎన్.బుచ్చయ్య, సీహెచ్ కృష్ణమూర్తి, ఫౌండేషన్ సిబ్బంది టి.శ్యామల, కె.కమలప్రియ పాల్గొన్నారు.

అంధకారంలో శ్రీనివాసనగర్

మూడు రోజులుగా ఇదే పరిస్థితి

ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యుత్తు శాఖ, జీవీఎంసీ సిబ్బంది

అక్కయ్యపాలెం : నగర పరిధి 32వ వార్డులోని శ్రీనివాసనగర్‌లో అంధకారం రాజ్యమేలుతున్నది. దీంతో అనేక అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో వీధి దీపాలున్నా వెలగడం లేదు. చీకటి కాగానే రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో సెల్ ఫోన్ల టార్చ్‌లైట్లతో రాకపోకలు సాగిస్తున్నామని చెబుతున్నారు.. గత మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొందని, ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటిగా ఉండడంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు పొద్దుపోగానే ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంటున్నదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వీధిదీపాలను వెలిగించే డ్యూటీ తమది కాదని, జీవీఎంసీ వారే చూస్తున్నారంటూ విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే వారు కూడా బాధ్యత నుంచి తప్పుకునే విధంగా మాట్లాడుతున్నారే తప్ప సమస్య పరిష్కారానికి ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా తాము ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసనగర్ వాసులు కోరుతున్నారు.

'ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తాయి'

విశాఖపట్నం: నగరంలోని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాలు ఈనెల 25 వినాయక చవితిన తెరిచి ఉంటాయని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 నుంచి 12, సాయంత్రం 4నుంచి రాత్రి 8గంటల వరకు తెరిచి ఉంటాయన్నారు. జ్ఞానాపురం, అల్లిపురం బీఎనగర్, ప్రసాద్ గార్డెన్స్, అక్కయ్యపాలెం, ఆర్పీపేట, బర్మాక్యాంపు, మాధవధార, ఎన్‌జీవో కాలనీ తదితర కేంద్రాలు శుక్రవారం తెరిచి ఉంటాయన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ

కంచరపాలెం : జీవీఎంసీ రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టెలికాన్ఫరెన్స్ శిక్షణ బుధవారంతో ముగిసింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు బోధనరీతులపై మెలకువలు, సులభ పద్ధతులపై అనుభవజ్ఞులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీపేట హెచ్‌ఎం ఆర్.శ్రీనివాసరావు, క్లస్టర్ పరిధిలో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయ రహదారి పాలిటెక్నికల్ కళాశాల సమీపంలో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళుతున్న కృష్ణారావు, సంపత్ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని తప్పించే క్రమంలో బైక్ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు వీరిని ఆస్పత్రిలో చేర్పించారు.

కట్నం వేధింపులపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం : అదనపు కట్నం తెమ్మంటూ వేధిస్తున్న భర్తపై మహిళ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెంలోని దయానంద్‌నగర్‌కు చెందిన ఎం.లావణ్యకు ఆరేళ్ల క్రితం నాగేశ్వరరావుతో వివాహమైంది. కూలిపనులు చేసుకుంటున్న తన భర్త మద్యానికి బానిసై కట్నం తెమ్మంటూ వేధిస్తున్నాడంటూ ఆమె ఫిర్యాదు పేర్కొంది. కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడు అరెస్టు

తాటిచెట్లపాలెం : బాలికకు ఫోన్‌లో అసభ్య సందేశాలు పంపి వేధిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్టు ఎయిర్‌పోర్టు ఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలేనికి చెందిన సోమరాజు అనే యువకుడిని అరెస్టు చేసి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వినాయక మట్టి ప్రతిమల పంపిణీ



36వ వార్డులో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న మేడపాటి కృష్ణారావు

కంచరపాలెం : ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్, టీడీపీ నాయకుడు మేడపాటి కృష్ణారావు పేర్కొన్నారు. జీవీఎంసీ 36వ వార్డులో టీడీపీ, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతుబజార్ వద్ద వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వి.కన్నారావు యాదవ్, బి.రాజారెడ్డి, యలమంచలి కనకేశ్వరరావు, ఆర్.రాంబాబు, ఆనంద్, నగేష్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం : స్థానిక పోర్టుస్టేడియం పక్కనే ఉన్న వినాయకుడి ఆలయ ఆవరణలో మట్టి గణపతి విగ్రహాలు, వ్రతకల్ప పుస్తకాలను బుధవారం విద్యార్థి సంఘం నాయకుడు సమయం హేమంత్ కుమార్ వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైవీడీఎస్‌ఎస్ ప్రసాద్, సేనాపతి తిరుపతి, మార్పు మధుసూదన్‌రావు, మణికంఠ, సురేష్ పట్నాయక్, వెంకట్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

మురళీనగర్ : సెక్టర్-8 వాకర్స్ పార్కు, మురళీనగర్‌లో గురువారం క్లబ్ సభ్యులు ఆర్.సత్యనాథం సహకారంతో బుధవారం ఉదయం మట్టివిగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు క్లబ్ కార్యదర్శి టి.త్రిపురసుందరరావు తెలిపారు.

ఇక అంతేనా..?

ప్రారంభం కాని ఎలక్ట్రానిక్ మండలి పనులు

మూడేళ్లు అవుతున్నా ముందుకు పడని అడుగు


ఎలక్ట్రానిక్ మండలికి సేకరించిన స్థలం

పెందుర్తి : పెందుర్తి మండలం గుర్రమ్మపాలెంలో ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం మూడేళ్ల క్రితం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్ మండలి (ఈఎంసీ) ఏర్పాటుకు సంబంధించి గుర్రమ్మపాలెంలో రెవెన్యూ అధికారులు భూసేకరణ కూడా చేపట్టారు. గ్రామంలోని 135 ఎకరాలుడి పట్టా భూములను సేకరించారు. ఆ భూములకు సంబంధించిన 38 మంది రైతులకు సుమారు రూ.25 కోట్లు నష్టపరిహారం కూడా చెల్లించారు. రెండేళ్ల క్రితం అప్పటి కలక్టర్ యువరాజ్ గుర్రమ్మపాలెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని రైతులకు పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.


రైతులకు పరిహారం ఇస్తున్న దృశ్యం (పాతచిత్రం)

గ్రామంలో రెవెన్యూ సేకరించిన 135 ఎకరాలు భూములను ఏపీఐఐసీ బదలాయింపు కూడా చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా మూడేళ్లు కావస్తున్నా ఆ తరువాత ఈఎంసీ ఏర్పాటు పనుల్లో కదలిక లేదు.

మూడేళ్లు అయిన ఈఎంసీ ఏర్పాటు లేదు,

రక్షణ, వైమానిక ఎలక్ట్రానిక్స్ రంగాలకు సంబంధించిన అనుబంధ పరిశ్రమల అభివృద్ధి కోసం రూ.700 కోట్లతో ఐదు చోట్ల ఎలక్ట్రానిక్ మండళ్ల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా పెందుర్తి మండలంలోని గుర్రమ్మపాలెంలో ఈఎంసీ ఏర్పాటుకు నిర్ణయించారు. సుమారు రూ.125 కోట్లు ప్రభుత్వం ఇందుకు కేటాయించింది. ఏపీఐఐసీ ద్వారా ఈఎంసీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. మౌలిక వసతుల కల్పన ఇతర అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి కోరుతూ ఏపీఐఐసీ ప్రభుత్వానికి దరఖాస్తు చేసింది. అయితే ఆ తర్వాత ఈఎంసీ ఏర్పాటుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈఎంసీ కోసం గుర్రమ్మపాలెంలో సేకరించిన భూమలు అనుగుణంగా లేవని ఏపీఐఐసీ తేల్చినట్లు సమాచారం. ఇక్కడ సేకరించిన భూములు ఒక పద్ధతిలో కాకుండా ఎగుడు, దిగుడుగాను గోతులతో నిండి ఉన్నాయని ఏపీపీఐసీ గుర్తించినట్లు తెలిసింది. ఈ భూములను చదును చేసి ఓ ఆకృతికి తెచ్చే సరికి సమయం, డబ్బు వృధా అవుతాయని భావించినట్లు సమాచారం. ఈ కారణంగానే ఈఎంసీ ఏర్పాటులో కదలిక లేదని తెలుస్తోంది. ఇక్కడ హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఉత్పత్తి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పలువురు భావించారు. మూడేళ్లుగా కదిలిక లేకపోవడంతో గుర్మమ్మపాలెంలో ఈఎంసీ ఏర్పాటు ఇక అంతేనని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు స్పందించి ఈఎంసీ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల్లో పరిశుభత్రకు ప్రాధాన్యమివ్వాలి

పరవాడ : ప్రతి ఒక్కరూ గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని పరవాడ పంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరరావు పిలుపునిచ్చారు.

ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మల్లీశ్వరరావు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్యం మెరుగుదలకు తమ వంతు కృషి చేస్తామని, అలాగే వీధులను పరిశుభ్రంగా ఉంచుకుంటామని నినాదాలు చేయించారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, స్థానిక నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సక్రమ యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

సబ్బవరం రూరల్ : వరి సాగులో యాజమాన్య పద్ధతులను సక్రమంగా పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారి శ్రీదేవి రైతులకు సూచించారు. మండలంలోని పెదనాయుడుపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులు పొలాలకు వెళ్లి రైతులకు పలు సూచనలు చేశారు. దమ్ము చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. భూసార పరీక్షల అధారంగా వంద శాతం రాయితీపై జింకు, జిప్సంను పంపిణీ చేస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పోతల సత్యనారాయణ, సబ్బవరపు సత్యనారాయణ, ఎఈవో కృష్ణవేణి, ఎంపీఈవో దశరథ్‌రామ్, పలువురు రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారులు, రైతులు

నిత్యం ట్రాఫిక్ అంతరాయం

పెందుర్తి; పెందుర్తి - విశాఖ ప్రధాన రహదారిలో కూడళ్ల వద్ద ట్రాఫిక్ అంతరాయం నిత్యకృత్యంగా మారింది. రాత్రి పూట విద్యుత్ అంతరాయం ఏర్పడిన సమయంలో ఇది మరింత గందరగోళంగా మారుతుంది. పెందుర్తిలో నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాలను నియంత్రించలేని పరిస్థితి నెలకుంటుంది. నాలుగ రోడ్ల కూడళ్లలో రహదారిని ఆనుకొని ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌ల వల్ల ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం అవుతుంది. అంతేకాక కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో వాహనాలు దూసుకెళుతున్నాయి. అరకొర సిబ్బంది ట్రాఫిక్‌ను నియత్రించలేకపోతున్నారు. ఇక బీఆర్టీఎస్ మార్గం మృత్యు మార్గాలుగా మారుతున్నాయి. స్థానిక కళాశాల, చినముషిడివాడ, సుజాతానగర్, పురుషోత్తపురం, కృష్ణరాయపురం, వేపగుంట, నాయుడుతోట రహదారి కూడళ్లు దాటాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సి వస్తోంది. ఈమార్గంలో ఇటవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాత పడగా చాలామంది క్షతగాత్రులయ్యారు. కనీసం బీఆర్టీఎస్ మార్గంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసు విభాగం ఈదిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



పెందుర్తిలో రహదారిపై నిలిపి ఉంచిన వాహనాలు

టంగుటూరికి ఘన నివాళి


నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

సబ్బవరం : స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశంపంతులు ఆదర్శప్రాయుడని ఈవోపీఆర్డీ సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ స్వాతంత్ర్య యోధునిగా, రాజకీయవేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్సింగరావు, సూపరింటిండెంట్ బాబూరావు, పద్మ, లక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో..

సబ్బవరం డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వర్మతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని టంగుటూరి చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు.

కడప స్పోర్ట్స్ స్కూల్‌లో సబ్బవరం విద్యార్థి


చంద్రశేఖర్‌తో ప్రిన్సిపాల్ పైడింనాయుడు, తదితరులు

సబ్బవరం రూరల్ : మండలంలోని తవ్వవానిపాలెంలో ఉన్న మినర్వా పబ్లిక్ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న వడిశల చంద్రశేఖర్ కడప స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ పి.పైడింనాయుడు బుధవారం తెలిపారు. గత నెలలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సెలక్షన్స్‌లో పాల్గొన్న చంద్రశేఖర్ ప్రతిభ చూపి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మేరకు చంద్రశేఖర్‌ను ప్రిన్సిపాల్ పైడింనాయుడు, పీఈటీ బాబ్జీ, వైస్ ప్రిన్సిపాల్ బి.సూర్యరావు, విద్యార్థి తండ్రి అచ్యుతరావు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రి పంపిణీ


వంట సామాగ్రిని అందజేస్తున్న సర్పంచ్ చుక్క రామునాయుడు

పరవాడ: మేజర్ పంచాయతీ పరవాడలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ నిధులతో సమకూర్చిన వంట సామగ్రిని సర్పంచ్ చుక్క రామునాయుడు బుధవారం పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకొక్క అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేలు విలువ చేసే సామగ్రిని అందజేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, వీఆర్‌వో సన్యాసిరాజు, స్థానిక నాయకులు పోతల అప్పలనాయుడు, పి.జగదీశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, అర్జునమ్మ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు
గోపాలపట్నం ట్రాఫిక్: 2760264
లా అండ్ ఆర్డర్: 2520933

అంగన్‌వాడీ కేంద్రాలలో కుళ్లిన గుడ్లు

మల్కాపురం: అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం పేరుతో ఇస్తున్న గుడ్లు పాడైపోతున్నాయి. కుళ్లిన గుడ్లు, కవిలిన గుడ్లను గత కొద్దిరోజులుగా సరఫరా చేస్తుండడంతో ప్రతి ఒక్కరిలోని వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి రోజు సోమవారం నుంచి శనివారం వరకు గర్భిణులకు, బాలింతలకు, మంగళవారం నుంచి శుక్రవారం వరకు బాలలకు, కిశోర బాలికలకు గుడ్లు అందజేస్తుంటారు. అయితే కొన్నిసార్లు కుళ్లిన గుడ్లు ఇస్తుండడంతో వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుండగా ప్రభుత్వం ఒక్కొక్కరికి 45 గ్రాముల గుడ్డును ఇవ్వాలని నిబంధన పెట్టింది. అ యితే ఆ గుడ్డు 30 నుంచి 35 గ్రాములు మాత్రమే ఉంటుంది. గుడను నెలకు నాలుగుసార్లు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉండగా రెండుసార్లు అందిస్తున్నారు. దీని వలన గుడ్లు ఎక్కువ రోజులు నిలువ ఉంటున్నది.


అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న గుడ్లు

గర్భిణులు, బాలింతల ఆవేదన

సరఫరాలో లోపాల నివారణకు వినతి


కుళ్లిన గుడ్లు

గొడౌన్ నుంచి గుడ్లు..

గుడ్లను గతంలో పౌల్ట్రీకి వెళ్లి నేరుగా తెచ్చుకొని...అ క్కడ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే వారు. అయితే ఇప్పుడు అలా కాకుండా గుడ్లను సరఫరా చేసే కాంట్రాక్టర్ ఈ గుడ్లను తూర్పుగోదావరి జిల్లాల నుంచి తీసుకొని వచ్చి....సబ్బవరంలో ఉన్న గోదాంలో లోడ్ చేసి అక్కడి నుంచి పంపుతున్నారు. దీనివలన గుడ్డుకు గాలి తగలక పాడైపోతున్నదని గుడ్లు సరఫరా చేసే సిబ్బంది చెబుతున్నారు ఏదిఏ మైనప్పటికీ గత కొద్దిరోజులుగా అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు సరఫరా అవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు.

తినలేకపోతున్నాం



గుడ్లు కుళ్లిపోతున్నాయి. గతంలో గుడ్లు బాగానే ఉండేవి. ఇపుడు గుడ్లు ఎంతమాత్రం బాగులేదు. ఈ గుడ్లను తినలేకపోతున్నాం. పౌష్టికాహారం అనుకుంటే ఆరోగ్యం చెడిపోయే ఆహారం అందజేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

కనకమహాలక్ష్మి, మల్కాపురం

భరించలేని దుర్వాసన



గుడ్లు కుళ్లిపోతున్నాయి. గుడ్లు ఇలా ఉడకబట్టిన వెంటనే అలా పగిలిపోయి... భరించలేని దుర్వాసన వస్తున్నది. దీని వలన ఆరోగ్యం చెడిపోతుందేమోనని భయం వేస్తున్నది, అధికారులు చర్యలు చేపట్టాలి.

సత్యవతి, బాలిక తల్లి, మల్కాపురం


ఆక్రమణలు తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

గౌరీనగర్‌లో ఆక్రమణలు తొలగింపు

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు పరిధి గౌరీనగర్ ప్రాంతంలో రహదారి ఆక్రమణలను జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది బుధవారం తొలగించారు. స్థానికంగా ఉన్న సాయిదుర్గ ఇంజనీరింగ్ వర్క్స్ సంస్థ రహదారిని ఆక్రమించి అక్కడ వారి సామగ్రి, పనిముట్లను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందిపడేవారు. ఇదే విషయమై స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఏసీపీ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని రాజేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ లావణ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


కంప్యూటర్‌ను పరిశీలిస్తున్న సహాయ ఆరోగ్య శాఖ అధికారి మురళీమోహన్

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను జీవీఎంసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మల్కాపురం మార్కెట్ వీధికి సమీపంలో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో సక్రమంగా వైద్యసేవలు అందడం లేదని, రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వైద్యసేవలు అందించడం లేదని ఆరోపణలు తతలెత్తిన నేపథ్యంలో జీవీఎంసీ, జోన్-4 సహాయ ఆరోగ్య శాఖ అధికారి మురళీ మోహన్ తనిఖీలను చేపట్టారు. ఆస్పత్రిలో కంప్యూటర్‌ను పరిశీలించారు. రోగుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. సక్రమంగా వైద్యసేవలు అందించకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న మల్కాపురం ట్రాఫిక్ సీఐ భాస్కరరావు

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

శ్రీహరిపురం: శ్రీహరిపురం కారాడ వీధిలో స్వామి వివేకానంద పాఠశాల సౌజన్యంతో అందజేసిన మట్టి వినాయక విగ్రహాలను మల్కాపురం ట్రాఫిక్ సీఐ భాస్కర్‌రావు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు అని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకులను పూజకు ఉపయోగించాలని సూచించారు.

పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ

మల్కాపురం: షిప్‌యార్డు కాలనీలో ఉన్న జీవీ నిలయం రోటరీ స్కూల్‌కు యూకో బ్యాంక్ యాజమాన్యం బ్యాగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సుజాత పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. మారుతున్న కాలంతోపాటు విద్యావిధానంలో కూడ చాలా మార్పులు వస్తున్నాయని అందువలన విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సూచన మేరకు మార్పు చెందాలని అన్నారు. అలాగే షిప్‌యార్డు యాజమాన్యం ఎన్‌సీసీ బాయ్స్, గర్ల్స్‌కు టీ షర్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షత వహించగా కో-ఆర్డినేటర్ హరినాథ్, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు సదాశివ, కరస్పాండెంట్ జీఎస్ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయంపై హర్షం

శ్రీహరిపురం: నంద్యాల ఎన్నిల సభలో వైసీపీ నేత, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టడం పట్ల విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి శీరం పైడిరాజు హర్షం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు ఎంతో అరాచకంగా ఉన్నాయని, ఆయన ఉద్దేశపూర్వకంగానే మాట్లాడినట్టు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అందువలన ఆయనపై పలు కేసులు నమోదు చేసి చట్టపర చర్యలు చేపట్టాలని కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌లలో సిబ్బంది చేతివాటం


కాకరలోవలో చిన్నారికి టీకా వేస్తున్న సిబ్బంది

కాకరలోవలో రూ.20 వంతున వసూలు


ఎన్ఏడీలో టీకాలు వేస్తున్న వైద్యులు

సింధియా: అంగన్‌వాడీల్లో చిన్నారులకు తట్టు, రుబెల్ల వ్యాధుల బారిన పడకుండా ఉచితంగా వేయాల్సిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను కొంతమంది సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బుధవారం జీవీఎంసీ 45వ వార్డు కాకరలోవ అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు వంద మంది చిన్నారులకు టీకాలు వేయించుకోగా కొందరు వీరు అడిగినంత డబ్బులు ఇవ్వలేక వెనుదిరిగారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కొందరు సిబ్బంది జీతాలు లేవని, తామే స్వంతంగా సిరెంజ్‌లు కొని తెచ్చామంటూ ఒక్కొక్కరి వద్ద రూ.20 వసూలు చేశారని ఆరోపణలు వినిపించాయి. దీంతో ఇద్దరు, ముగ్గులు పిల్లలు ఉన్న తల్లులు రూ.40, 60లు చెల్లించలేక వెనుదిరిగినట్టు స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉచితంగా వ్యాక్సిన్ అందేలా ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్ఏడీ జంక్షన్‌లో..

ఎన్ఏడీ జంక్షన్: స్థానిక సరస్వతి విద్యావిహార్ పాఠశాలలో బుధవారం తట్టు, రూబెల్లా వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పార్థసారథి పర్యవేక్షణలో సిబ్బంది విద్యార్థులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు టీకాలు వేయడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

సింధియా: జీవీఎంసీ 45వ వార్డు పరిధి కాకరలోవ సమీప డాల్ఫిన్‌హిల్ రహదారి మలుపు విస్తరణ పనులకు వార్డు టీడీపీ అధ్యక్షుడు పిల్లా అచ్చారావు శంకుస్థాపన చేశారు. కొండ రహదారి రెండు మలుపుల్లో సుమారు రూ.తొమ్మిది లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నట్టు వివరించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కు టౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948


మట్టి విగ్రహాలతో విద్యార్థుల ర్యాలీ


మట్టి విగ్రహాలు తయారుచేస్తున్న విద్యార్థులు


మట్టి విగ్రహాల పంపిణీ

మట్టి గణపతినే పూజించండి

వాడవాడలా విగ్రహాల పంపిణీ
విద్యార్థులకు అవగాహన సదస్సులు

గాజువాక టౌన్: పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలనే పూజించే విధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులు బుధవారం అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించారు. రాఘవేంద్ర స్కూల్‌లో మట్టి విగ్రహాల పంపిణీ, అనంతరం పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యా సంస్థల అధినేతలు బండి శ్రీనివాసరావు, కృష్ణకుమార్ ప్రారంభించారు.

టౌన్‌షిప్‌లో..

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ చైతన్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు టౌన్‌షిప్‌లో పర్యావరణ ర్యాలీ నిర్వహించారు. వినాయక ఉత్సవాలకు మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని, శబ్ద కాలుష్యం చేయకూడదని, విద్యుత్‌ను ఆదా చేయాలని సూచించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందరి, రాధిక కుమారి, పద్మ, మీనజ్‌బేగం, మల్లికార్జున, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

పెదగంట్యాడలో..

పెదగంట్యాడ: నడుపూరులో స్థానిక తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాటికొండ కాశీవిశ్వేస్వరరావు, వరహాల రావు, సుదర్శనరావు, శ్రీను, పెంటయ్య, శంకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడుపూరులో మట్టి విగ్రహాలను వార్డు అధ్యక్షుడు ఉమంత్రి శంకరనారాయణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంత్రి మూర్తి, పీవీ నగేష్, బొడ్డు కృష్ణారావు, సుబ్బారావు, ప్రసాద్, అప్పరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: అనూరాధ పెట్రోల్ బంక్‌లో గ్లో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్లో చైర్మన్ యార్లగడ్డ వెంకన్నచౌదరి, బి.పి.సి.ఎల్ అధికారులు, బంక్ సిబ్బంది పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో టీడీపీ నేత శిగటాపు లక్ష్మి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

ఆరాధన

లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆటోనగర్: ఎర్రగెడ్డకాలనీలోని లక్ష్మీగణపతిస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ నిర్వహించారు. అష్టోత్తర శతనామ పూజలు, అర్చనలు చేశారు. ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కమిటీ సభ్యులు బొడ్డేడ రమణ, రాపేటి గోవింద, రాపేటి నాగేశ్వరరావు, అలంక కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. చట్టివానిపాలెం వైకుంఠనారాయణ అవతార క్షేత్రం లోని లక్ష్మీగణపతి ఆలయంలో అర్చకులు నాగార్జునాచార్యులు, కమిటీ సభ్యులు కొణతాల గోపిల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

అగనంపూడి: ఫార్మాసిటీ పునరావాసకాలనీలో శ్రీకృష్ణ యువజన సంఘం కృష్ణాష్టమి వేడుకులు బుధవారం అత్యంత వైభవంగా ముగిశాయి. చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వాహులు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారిని కాలనీల్లో గల వీధుల్లో డప్పు వాయిద్యాలు, కోలాటాలు, నేల వేషాలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, దాసరి ఆదిత్య, ఇల్లపు ప్రసాద్, ఏదూరి గౌరినాయుడు, బోర సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుద్రాక్షలు, వెదురుతో
వినాయకుడు



గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమో చదువుతున్న ప్రవీణ్ పది వేల రుద్రాక్షలు, వెదురు కర్రతో పది అడుగుల వినాయక విగ్రహాన్ని రూపొందించాడు. ఐదేళ్లుగా వివిధ రకాల వస్తువులతో కాలుష్య రహిత విగ్రహాలను తయారు చేస్తున్నానని చెప్పాడు. రుద్రాక్షలు, వెదురు కర్రతో వినాయక విగ్రహం రూపొందించేందుకు రూ.పదిహేను వేలు ఖర్చు అయిందని వివరించాడు.

-పెదగంట్యాడ

ఎన్టీఆర్ పార్కుకు మోక్షం.. నేడు ప్రారంభం

కూర్మన్నపాలెం: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టీ రామారావు పార్కును గురువారం ప్రారంభించేందుకు టీడీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. 1983లో వడ్లపూడిలోని నిర్వాసిత కాలనీలో పర్యటించిన సందర్భంగా ఈ పార్కుకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు. మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన జరిగిన ఈ పార్కును ఇటీవల రూ.11 లక్షల నిధులతో జీవీఎంసీ అభివృద్ధి చేసంది. పార్కులో సామాజిక భవనంతోపాటు స్థానిక టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహం కూడా రూపుదిద్దుదకుంది. ఈ పార్కుతోపాటు విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో ఏర్పాట్లను బుధవారం మాజీ కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు, ప్రసాదుల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు బొండా జగన్, మాటూరి లక్ష్మణరావు, రాజన్‌రాజు, వర్రే రాంబాబు, రంజిత్ పరిశీలించారు.


ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న టీడీపీ నేతలు

ముంచెత్తిన వాన..


వాననీటిలో వాహనం

ఆటోనగర్: ఎడతెరిపి లేకుండా బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పారిశ్రామిక ప్రాంతంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆటోనగర్ ఐలా భవనం వద్ద రహదారి జలమయం అయి సెలయేటిని తలపించింది. డ్రైనేజీలోని నీరు రోడ్డుపైకి చేరుకోవడంతో పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ఎండ తీవ్రతకు ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు మధ్యాహ్నం గంటసేపు కుండపోతగా వర్షం కురవడంతో ఊరట చెందారు.

భెల్ కార్మికులకు ప్లాంట్ పెర్ఫార్మెన్స్ పేమెంట్

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీ కార్మికులకు ప్లాంట్ పెర్ఫార్మెన్స్ పేమెంట్ (పీపీపీ) చెల్లించేందుకు యాజమాన్యం బుధవారం అంగీకరించిందని గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు అలమండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో బుధవారం భెల్ యాజమాన్యంతో ఇంటక్ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి నాయకత్వంలో పీపీపీపై చర్చించడం జరిగిందన్నారు. ఈమేరకు రూ.20 వేలను ఈ నెల వేతనంతో చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. యాజమాన్యం తీసుకున్న నిర్ణయంపై యూనియన్ నాయకులు పీవీఎన్ రాజు, ఎ.వెంకటరావు, తోట ప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు.


సంజీవరెడ్డితో యూనియన్ నాయకులు

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

అగనంపూడి: ఫార్మాసిటీ నిర్వాసిత సమస్యలు పరిష్కరించాలంటూ వార్డు తెలుగు యువత అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసిత సమస్యలు పరిష్కరిస్తాననన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బలిరెడ్డి సత్యనారాయణ, నెల్లి శ్రీనివాసరావు, మాడిశ వెంకటరావు, వెంకటరావు, శ్రీను, అప్పారావు, తదితరులు వున్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

పెదగంట్యాడ: పెదకోరాడలో తడి, పొడి చెత్తపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్జీ సోమన్నారాయణ మాట్లాడుతూ చెత్త వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పెదకోరాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెత్తబుట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ హేమంత్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ జయరామ్, నరసింగరావు, అప్పారావు, కనకరాజు, ప్రకాశ్, రాముడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న జడ్జీ